ఊరువనదిరా !

(పాటలు)

రచన

గూడ అంజయ్య

హేమ సాహితీ ప్రచురణలు

హైదరాబాదు - 48.

ఊరుమనదిరా !

(పాటలు)

రచన :
గూడ అంజయ్య

మొదటి ప్రచురణ : 1999

కాపీలు : 2000

కవర్ డిజైన్ : ఏలే లక్ష్మణ్

బ్యాక్ కవర్ ఫోటో : సుధాకర్

వెల : 25 రూపాయలు

చిరునామ :
ఇ. నెం. 1-9-129/17/3/ ఎ
వీధి నెం. 20, రామ్‌నగర్,
హైదరాబాద్ - 500 048.
ఫోన్ : 040-7620869.

శాశ్వత చిరునామా :
గూడ అంజయ్య
ఇ.నెం. 4-45, బోయవాడ,
ఊట్నూరు - 504 311.
ఆదిలాబాద్ జిల్లా, ఏ.పి.

కాపీలు దొరుకు స్థలము :
సుపర్ణ పబ్లికేషన్స్
దుర్గం రవిందర్
ఇ.నెం. 1-9-678/4,
మసీదు ఎదురుగా, విద్యానగర్.

నవయుగ బుక్ హౌస్,
ఆర్యసమాజ్ ఎదురుగా,
హైదరాబాద్.

విశాలాంధ్ర అన్ని బ్రాంచీలు
దిశ పుస్తక కేంద్రం

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి ఆర్థిక సహాయంతో ప్రచురణ

అంకితం

ఆడి పాడే పదేళ్ళ ప్రాయంలోనే అమ్మా - నాన్నలను,
అక్క - చెల్లెలను బంధు మిత్రులందర్ని వదిలి కానరాని
లోకాల కెళ్లి పోయిన చిన్నారి మూడవ కూతురు

''నవిత'' కు

మరియు నా అన్నయ్య

నా రాజకీయ గురువు కీ॥ శే॥ డా॥ చంద్రయ్య

మరియు నా కన్నతండ్రి

కీ॥ శే॥ గూడ లసుమయ్యలకు

పుట్టెడు దుఃఖంతో . . . . .

గూడ అంజయ్య

విషయ సూచిక

వరుస	పేరు	పే.వం.
1.	ఊరుమనదిరా	1
2.	ఊరిడిసినేబోదునా	2
3.	అసలేటి వావల్లో	4
4.	దళితులనగా ఏవరురా	6
5.	మహమహుడు అంబేద్కర్	7
6.	మల్లచ్చిండే లీడరోడు	8
7.	ఏన్నాళ్ళురో	9
8.	ఏక్కడున్నాడో కొడుకు	10
9.	ఏలేయాల హెలెస్సా	11
10.	గర్జించుడి ! గర్జించుడి	13
11.	వల్లగొండ ! వల్లగొండ	14
12.	ఏమి జెప్పుడోకామ్రేడా	16
13.	వల్లగొండ జిల్లా	19
14.	విద్యార్థులే	20
15.	తుపాను	21
16.	యిగ ఏగబడుతామురో	22
17.	నిరుపేదలు	23
18.	మాకండలు పిండందే	25
19.	అమ్మా ! వనుక్షమించు	26
20.	వా తెలంగాణ	28
21.	జో... లాలీ	29
22.	కొండల్లో కోవల్లో	31
23.	ఉత్తరా తెలంగాణ	32
24.	సుత్తి కొడువలి	34
25.	అమ్మా ! ఓ.. అమ్మా	35
26.	శావుకారి	36
27.	ఓ... పటేలు కొడుకా	37
28.	కారెవుక కారు	39
29.	నీ పాటకు పల్లవి	40
30.	అవ్వ ! వెవేగలేవే	42
31.	ఓ ప్రధావమంత్రయ్య	43
32.	డబ్బులున్నవెమ్మో	44
33.	పోరుబాట	46
34.	హిందు... హిందు	47
35.	జాలరవ్న	50
36.	కూలివాలి పేదజవం	52

37.కూసుంటే కుదరదే 53
38.ఈరీగాడు ? పీరిగాడు 55
39.జనంపాట 56
40.రాలిన మందారమా 58
41.మారింది మారిందని 60
42.లీడరోడా 61
43.ఏత్తండర్రో 63
44.ప్రజాకళలు వర్ధిల్లిని 64
45.అందుకొర మేడందుకో 65
46.స్వాగతం సుస్వాగతం 67
47.ఏటికేవుసంబెట్టి 68
48.అరణ్యం 70
49.పేదలు విరుపేదలు 71
50.జోలాలీ.. జోలాలీ 73
51.కాలు జారివ 74
52.ఓ అడవితల్లో 75
53.సంపూర్ణ నిషేదం 76
54.శివసాగరుడా 77
55.ఊరుమనదిరా 79
56.యిగ పీగబడుదామురో 80
57.లచ్చులో లచ్చన్న 82
58.బాంచేమకాల్మొకుతావే 84
59.భద్రంకొడుకో 86
60.తిరుగబడ్డ తెలంగాణము 88
61.ఓదొరో... ఓ మాదొరో 91
62.దున్నెటోవిదే భూమిరా ! 62
63.పల్లెకే మాపల్లె కొచ్చిన 94
64.దొంగలు దొంగలు 96
65.బీరకాయ బెండకాయ 98
66.రాజన్న రాజిగో రాజన్న రాజిగా 101
67.ఏం.. దునియ 103
68.నవమాసాలుమోసి 105
69.ఓర్నియవ్వ ! ఓర్నియక్క 107
70.రెక్కడొక్కనోయ్యకుండ 108
71.ఓ కొండల్లారా ! 109
72.కొయ్యాలమ్మా 112
73.సింగన్న 114
74.వా లేకుమ్ సలామలేకుమ్ 116
75.మూడొద్దుల ముసురు 118
76.మానేడు బియ్యం 120
77.కొడుకా... కోటిలింగేశ 122

స్పందన

''ఊరుమనదిరా పాట సైరన్ మోత''

- శ్రీశ్రీ

''ఊరుమనదని పోరుశంఖముదింది పాట''

- గద్దర్

ఊరుమనదిరా...తెలుగు సామాజిక, రాజకీయ, సాహిత్య సాంస్కృతిక రంగాల్లో నిజంగా ఒక భూకంపాన్ని సృష్టించింది. శ్రీశ్రీ ''భూమార్గం పట్టిస్తాను భూకంపం సృష్టిస్తామ''అని రాసి తెలుగు సాహిత్యాన్ని భూమి మీదకు తెచ్చాడు. అయితే భూమి మీద ఊరు మీద అధికారం విదించి '' ఊరుమనదిరా'' అని ప్రకటించి ఆ వాక్యాన్ని నిజం చేసింది'' ఊరుమనదిరా''పాట -

- వి.వి. హైద్రాబాద్ 29-12-95

ఈ వూరు మనదిరా - ఈ వాడ మనదిరా పాట జనం పాటయి యినాటికి విప్లవోద్యమ సాంస్కృతిక కార్యకర్తల అడుగులమీద నాట్యమాడుతూనే ఉంది.

- నిర్మలానంద, విశాఖ 30.12.95.

ఊరుమనదిరా! గేయం పల్లెపల్లెలో గల్లు గల్లున గజ్జెల సవ్వడితో వినిపించి, యాంధ్రదేశావం తరించి పల్లెపడుచుల్లో పల్లెటూరి యువకుల్లో రైతన్నలో రగులుకున్నభావాల గేయం వీడలేని మరువలేని-మరుపురాని ప్రజలగేయం. బ్రతుకు బాటలో గూడుకట్టిన బ్రతుకుపాట. వూట - వూటలో ప్రతిధ్వనించే పల్లెపాట-వినిపించెను ప్రతివూట పల్లెపల్లెలో కలిసి పాడే జీవితపాట. ఈ....మా

ఊరుమనదిరా.....
ప్రజాగేయంపాట
యుగ యుగాల
మరచిపోలేని పాట
వినిపిస్తుంది ప్రతినోట

- ఇనుపుగంటి సూర్యారావు

''ఊరుమనదిరా'' పాట ఎన్నిసార్లు విన్నా మళ్ళీ మళ్ళీ వినాలనిపిస్తుంది''.

- జాన్‌శాస్త్రీ

అట్టడుగు వర్గాల ప్రజలు, అణగారిన వాళ్ళే ఈనాడు గ్రామాలను నడిపించేది గ్రామాలు లేచిన దగ్గర్నుంచి విశ్రాంతి తీసుకునే వరకు అవిశ్రాంతంగా శ్రమించే శ్రమజీవులు ఏట్టికింద మట్టిలో బ్రతుకుతున్నారు. వారే జీవనవిధానాన్ని యథాతథంగా వర్ణించిన పాట. ఆంధ్రదేశంలో గొప్ప ప్రాచుర్యాన్ని పొందిన పాట. అంజయ్య వ్రాసిన ఊరుమనదిరా''అన్నపాట.

ఊరుమనదిరా ! ఈవాడమనదిరా !
పల్లెమనదిరా ! ప్రతీపనికిమనంరా !
సుత్తిమనది ! కత్తిమనది !
పలుగుమనది ! పారమనది !
బండి మనదిరా ! బండెడ్లుమనయిరా !
దొర ఏందుకురో? దొరతనమెందుకురో - నడుమ
దొర ఏందుకురో? దొరతనమెందుకురో.

ప్రతిమానవుడు, ఆలోచించే వాగరిక సమాజం వేసుకోవాల్సిన ప్రశ్న. గ్రామాల్లో దొరతనాలు వారు సాగించే పెత్తందారీ తనాలు కళ్లుండి చూసే ప్రతీవారికి కనిపిస్తాయి. ఎవరి చెమట చుక్కలతో భూమిని తడిపి పంట పండిస్తున్నారో ఎవరు పండించిన పంటకు నోచుకోకుండా పోతున్నారో ఏ అమాయక శ్రమజీవుల మీద దొరతనాలు చెలాయిస్తున్నారో అక్కడి అట్టడుగు వర్గాలు ప్రశ్నిస్తున్నాయి నడుమ దొర ఏమిటని, దొరతనమేమిటని నిలదీస్తున్నారు.

-జూలూరి గౌరీశంకర్, 16-8-1991

గరీబోళ్ళ గుడెశెల్లో కూలోని కడుపులో పుట్టిన అంజయ్య '' ఊరుమనదిర - వాడమనదిరా'' అని ఎలిగెత్తి నినదించి ''భద్రంకొడుకో-కొమురన్న''అని రిక్షానడిపే రామన్నకు హుషారు నేర్పాడు. అంజయ్య రాతగాడే కాదు పాటగాడు కూడా''. కాని అంజయ్య రాసిన చాల పాటలు గద్దర్ గొంతు నుంచి ప్రజలలోనికి వెళ్ళాయి. అట్టడుగున పుట్టిన అంజయ్య అణగారిన ప్రజల సాంస్కృతికకోద్యమం అంటే ఏమిటో వివరిస్తున్నాడు.

- సుప్రభాతం 5మే.1992.

''ఊరుమనదిరా ! ఈవాడమనదిరా ! దొర ఎందిరో! దొరతనమేందిరో!''

అన్నపాట తెలుగునాట నానుతున్న ప్రజాగీతం యిలా ఉత్తేజాన్ని కలిగించే ఎన్నో పాటలు వ్రాసిన కవీ, ఎవరా? అన్న ప్రశ్న అందరిలో కలుగుతుంది. వృత్తిరీత్యా ఫార్మసిస్టు అయి దాదాపు ఇరవై సంవత్సరాలుగా ప్రజా ఉద్యమానికి సంబంధించిన పాటలు వాస్తు కవీగా, అజ్ఞాతంగా ఉండిపోయిన కనిపించకనే వినిపించే ప్రజాకవి గూడ అంజయ్య-

7-11.91. మంటలు వారపత్రిక, జగిత్యాల, కరీంనగర్ జిల్లా.

వుభావంగా ఉండే అంజయ్యలో డైనమెట్లు దాగి ఉన్నాయి. అవి పాటల రూపంలో దోపిడి దుర్మార్గాలని బద్దలు కొడతాయి. గుంపులు గుంపులుగా తిరగబడే జనం పాట ఈటెల్ని, పీడితుల కోటల మీదికి గురిపెడుతారు.... ''అసలేటివానల్లో....''అనే ఒక్క పాట చాలు తెలంగాణా రైతుబతుకు కళ్ళారా చూడ్డానికి'' ఊరుమనదిరా ఒక్కపాట చాలు భూస్వాముల గుండెల్లో రైళ్ళు పరుగెత్తడానికి.... ఇప్పటికే అంజయ్య పాటలు, అడవులు, పంటపొలాలు కార్ఖానాలమీదుగా గాలిలో గాలిగా కలగలిసి పోయాయి.

- మంజూషపత్రిక 15.9.91. సంపాదకీయం, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లా.

శ్రామిక జవజీవం లోని బాధల గాథలే అతని పాటకు పల్లవిని చరణాలను కూర్చాయి. జానపద బాణీల్లో కూర్చిన ఆపాటలు గద్దర్ తదితర ప్రజా కళాకారుల గొంతుల్లో ప్రాణం పోసుకొని ప్రజల గుండెల్ని తాకాయి. ఉర్రూతలూగించి ఉత్తేజాన్నిచ్చాయి. కర్తవ్యాన్ని బోధించి కదిలించాయి. అతడు వ్రాసిన '' ఊరుమనదిరా-ఈవాడమనదిరా'' అనే పాట పలుభారతీయ భాషల్లోకి అనువాదమై దేశంలోని పలు ప్రాంతాల గ్రామీణ జవాన్ని తట్టిలేపింది. '' ఈ పాటేగాక అతడు వ్రాసిన ''భద్రంకొడుకో-జరపైలము కొడుకో'', ఊరిడిసివేబోదునా''అసలేటి వానల్లో'' తదితర పాటలెన్నో బహుళ ప్రజాదరణకు నోచుకొని జనం గుండెల్లో మ్రోగుతున్నాయి.)

- 8.2.92. ఉదయం దినపత్రిక

'' ఊరుమనదిరా ఈవాడమనదిరా''

సాహితీ వనంలో నవకవితా కుసుమాలను పూయిస్తూ, వాటి సుగంధ పరిమళాలు సమాజానికి అందించాలని ఉవ్విల్లూరే విజ్ఞానవంతుడు. ప్రపంచ సిరి సంపదకు మూలమైన శ్రామిక వర్గం తమ పాటగా పాడుకొంటున్న '' ఊరుమనదిరా'' పాట భారతదేశ భాషలన్నింటిలో అనువదింపబడి, ఆఫ్రికాలోని ప్రజలు కూడ తమ పాటగా పాడుకోవడం మనదేశానికే గర్వకారణం. అలాంటి ప్రజాసాహిత్యాన్ని అందించిన ''శ్రీ అంజయ్య''గారు ధన్యజీవి.

తేది 21-8-1994.

యువస్పందన కళానికేతన్, సాహితీ సాంస్కృతిక సంస్థ, బెల్లంపల్లి.

''దొర ఏందిరో దొరతనమేందిరో''అంటూ దొర తనంమీద విరుచుకుపడి దొరల ఇనుప పాదాల క్రింద నలిగి పోతున్న ఎంతో మంది ఒక్కచిక్కిన బ్రతుకులకు వేలుకొలుపు. '' ఊరుమనదిరా''పాట

- స్వరమాధురి కళానిలయం, శ్రీరాంపూర్.

25 సంవత్సరాలుగా '' ఊరుమనదిరా! ఈవాడమనదిరా''అనే పాట వింటున్న ప్రజలు. ఈపాట మనదిరా! అని పాడుకుంటున్నారు. అదివిన గలిగిన వాడికే వినిపిస్తుంది. గూడ అంజయ్య గొప్పదళితకవి.

శివసాగర్, 29-11.97.

ఉద్యమాలకు ఊపిరులవందించిన పాట ఊరు మనదిరా అనే పాటను గూడ అంజన్న రాసినా, ఆది అన్న పాటే అయినా దాన్ని తెలుగులోనే రాసిన.. అదిక్రమంగా తెలుగు నేలను దాటి తమిళ, కన్నడ, మరాఠి, మళయాల రాష్ట్రాలకు ప్రాకింది. క్రమంగా దేశవ్యాప్తంగా ప్రచారం పొందింది. అలా అలా అదింత ప్రచారం పొందిందంటే ... ? ఆఫ్రికా విముక్తి ఉద్యమంలో ఉద్యమ కారులందరు ఈ పాటను ఒక నినాదంగా, స్ఫూర్తిగా పాడుకొనేంతగా ప్రచారం పొందింది. బహుశ ప్రపంచ ఉద్యమాల చరిత్రల్లో ఏపాట ఇంత ప్రచారం పొందిలేదేమో అన్పిస్తుంది. 'వందేమాతరం' లాంటి ఒకటి రెండు ఉద్యమ గీతాలువ్నా అవి పుట్టి ప్రచారంలోకి వచ్చిన తీరు వేరు. పైగా వాటిలో దేశభక్తిమిళితమై ఉందికదా..! కానీ ఈ పాటలో ఊరు, ఊరు బతుకులు మాత్రమే ఉన్నాయి. మీరు రైల్లో మద్రాసుకో, ఊరు మనదిరా పాటను తెలుగులో ఒక చరణం పాడి వదిలేస్తే ఆడబ్బాలో ఏదో ఒ మూలనుండి ఆ పాట రెండో చరణాన్ని ఎవరో ఒకరు తమిళంలో అందుకుంటారు. బొంబాయికి వెళ్ళే రైల్ అయితే ఇంకొకరు మరాఠిలో అందుకోవచ్చు. ఇలా ఇంతలా ప్రచారం పొందివ పాట అది. ఆ పాటను రాసివ అంజన్నకు అభినందనలు.

- దుర్గం రవిందర్, జర్నలిసు

1968 ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి మొదటిసారిగా పాటలు రాయడం మొదలుపెట్టిన గూడ అంజయ్య పలువిప్లవ గీతాలతో పాటు సామాజిక మార్పుకోరే పాటలు కూడా రాశారు. దళిత సాహిత్యంపై మంచి పట్టున్న వాడు గూడ అంజయ్య-

వార్తా, 9-6-1996.

''ఊరుమనదిరా''అనే పాట సహజంగా, స్వేచ్ఛగా బతికే గ్రామీణుల గళం లోంచి అంజయ్య అప్పుడప్పుడే కవి హృదయ కెరటాలను తాకి సృజనాత్మకతను చవి చూసి తన కలంలోంచి 25 సం॥రాలుగా కాలానుగుణంగా మార్పు జరిగినా, కవి కలంలోంచి పాట అంజయ్య గళంలోంచి విశ్వకాంతివి వెయ్యిరేకులుగా ఉప్పుడిప్పుడే విరబూసివ పరిమళంలా ఖ్యాతి గాంచుచున్నది. ఆంధ్ర దేశమునే కాకుండా తెలుగు నుండి భారత భాషల్లో అనువదింపబడి ఎన్నో భాషల్లో సామాజిక సాహిత్యంలో తలమానికమై విరాజిల్లుతుంది. ఈ పాట ఈ దేశంలోవే ఊర్లలో, ఊరిలో నివసించే ప్రతివ్యక్తిలో ఆరవ ప్రాణమై ఏ అన్యాయం జరిగినా అక్రమాలు ఎక్కడ వున్నా వెయ్యి పడగల పెట్టుబడి దారి వ్యవస్థకి లక్షపిడుగుల ధ్వనుల రాగాలతో '' ఊరుమనదిరా''అనే పాట ఎదుర్కొంటుంది. ఏనాడు ఆసరలేని గ్రామీణ జీవితాలకు '' ఊరుమనదిరా''అనే పాట ఆయుధమైంది.

- రవిప్రసాద్, లెక్చరర్ సోష్యాలోజి, కాకతీయ కళాశాల, వరంగల్.

బుద్ధవందనములు

మీరు రాసిన '' ఊరుమనదిరా- ఈవాడమనదిరా''పాట తెలుగుగడ్డను ఒక ఊపు ఊపింది. మార్క్సియన్ కంటెంటుతో, స్పష్టమైన భావజాలంతో మీరు ఈ పాటను వ్రాసిన సంగతి విదితమే. అయితే మీరు ''దళిత''జీవితాన్ని అనుభవిస్తూ, దళితుల జీవన విధానాన్ని చూసి రాసిన పాటమూలంగా అది దళితుల (దళిత, బహు జనుల)పునాదుల్ని అత్యద్భుతంగా స్పృశించివది. ఏ నోట విన్నా, ఏ రైతులో విన్నా పాట హృదయాలను కదిలిస్తుంది. నేను స్వయంగా చూసిన సంగతేమిటంటే మీపాట మారాజోలు తాలూకా మనికిపురంలో కొందరు స్త్రీపురుష కళాకారులు పాడుతుంటే అక్కడ గుమిగూడిన దళితులందరూ అందుకొని వంతపాడి ఒక రకమైన అనుభూతిని పొందారు. మీపాట విజయవంతమైందంటే యింతకంటే ఏమి సాక్ష్యం కావాలి ? అంజయ్య సాబ్‌మీరు ఈ పాట రాసి ''పాటల'' వరవడిలో ఒక శకాన్ని ప్రారంభించారు. మీ జీవితం ధన్యం.

- కడలి సత్యనారాయణమూర్తి, కాకినాడ.

గూడ అంజయ్య గురించి అందరికి తెలియకపోయినా కొందరికి తెలుసు. ''ఊరుమనదిరా - ఈవాడమనదిరా''అనే పాట తెలియని వారు ఎవ్వరూ వుండరు. ఆయన వ్రాసిన పాట తెలియనివారు పాడని గొంతు వుండదు. పాట అన్ని వర్ణాల సైతం పాటను ఆకర్షించింది. ఈవాటికి పాట పాడుతున్నారు. ఈ పాట ప్రజాదరణ పొందినట్లుగా గూడ అంజయ్య పొందలేక పోయారు. కారణం పాట రచయిత దళితుడు కాబట్టి ఆదే పాటను అగ్రవర్ణాలవారు వ్రాసియుంటే అంజయ్య గురించి కథలు కథలుగా చెప్పుకొనేవారు. విప్లవపోరాటాల్లో పనిచేసిన వారిలో కూడ కుల అసమానతలు పోలేదు. బ్రాహ్మణీయ వాసనలు గుమాలిస్తూనే వున్నాయి. బ్రాహ్మణీయ మనువాదులు సిద్ధాంతాలు వల్లించే వరకనే ఆచరణ శూన్యం బ్రాహ్మణీయ విష సంస్కృతి అసమానతల వ్యవస్థను ప్రతియొక్క ప్రజాస్వామిక వాది ఖండించాలి. కులాల కంపును కొనసాగుతున్న కులవ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి. అసమానతలులేని సమాజ నిర్మాణం కోసం పాటుపడాలి. విప్లవ సాహిత్యరంగంతో అంజయ్యతో పాటు ఉద్యమకారులను శ్రామికవర్గాన్ని ఆకర్షించి ఇచ్చిన ప్రేరణ అద్వితీయమైనది. శ్రమవిభజన సమా. సమస్య సంపదను నిర్మాణం గురించి తెలుపుచూ సమాజ నిర్మాతలు తరతరాలుగా శ్రమ జీవులైన దళితులే అని పాటలో వివరించారు. భూస్వామ్య పెత్తందారి దొరతనాన్ని దొర ఏందిరో- దొర ఎందుకురో అని పెత్తనాన్ని ప్రశ్నించాడు. 25 ఏళ్ళుగా దళిత మదిలో మెదలుతున్న ఒక మెరుపు దళిత హృదయాల్లో గూడ అంజయ్య ఒక తారగా మిగిలిపోతారు. ఊరు-వాడ వున్నంతవరకు పాట ప్రజల గొంతుల్లో ప్రతిధ్వనిస్తూ వుంటుంది. నవసమాజ నిర్మాణం సాహితీరంగంలో అగ్రగామి గూడ అంజయ్య.

- గుంపుల వెంకటేశ్వర్లు, బీరవోలు-518412, కర్నూలు జిల్లా.

ప్రజల మనిషి

పల్లె ప్రజల జీవనాడుల గమనించి, అవసరమైన సాహిత్యాన్ని, కష్టాలని, కలబోసి, కలంపట్టిన గూడ అంజయ్య, నిజంచెప్పాలంటే, గూడెం అంజన్నగా మారాడనడంలో ఏలాంటి సందేహంలేదు. ఆయన ప్రజల మనిషి. ప్రజలకోసమే పాటలు రాస్తాడు. సాహిత్య రిత్యా చూస్తే ఆయన మెరడులో డైనామెట్లు దాగి ఉంటాయి. అవి పాటల రూపంలో దోపిడి దుర్మార్గులపై దళారుల అవివీతిని బద్దలు కొడుతాయి. గుంపులు గుంపులుగా తిరగబడి జనం పాటల ఈటల్ని దోపిడి మీదికి గురి పెడుతారు.

ఇవుప మేలుక

- ప్రజాపోరాటం, హైదరాబాద్, 21.8-1998

ఈ శతాబ్దపు ఉద్యమాల ఏకైక నినాదం ' ఊరు మనదిరా'

''ఊరు మనదిరా! ఈ వాడమనదిరా !
పల్లె మనదిరా! ప్రతి పనికి మనం రా!
సుత్తి మనది! కత్తి మనది
పలుగు మనది! పార మనది
బండి మనదిరా! బండెడ్లు మనయిరా
దొర ఎందుకురో రొరతవమెందెకురో నడుమ
దొర ఎందుకురోరొరజులుయెందుకరో''

దాదాపు 30 ఏళ్లుగా పీడిత ప్రజల ముక్త కంఠ నినాదంగా ప్రతిధ్వనిస్తూ విశేష ప్రచారాన్ని పొందిన పాట గూడ అంజన్న రాసి పాడి ఆడిన ఊరుమనదిరా ఈ పాట విశేషణ కు ముందు అసలు ఊరంటే ఏమిటో తెలుసుకోవాల్సివుంది. ఊరంటే కేలలం భౌగోళిక సరిహద్దులతో ఏర్పడి మనకు దృగ్గోచరమయ్యే ఒకానొక చిన్న ప్రదేవం ప్రాంతమే కాదు. ఊరంటే సబ్బండ వర్ణాల జన సమ్మేళనం. ఊరంటే చెమట గుక్కల భిన్న సంప్కృతుల పీడిత జనావాసం. ఊరంటే భూమి. ఊరంటే దేవం. ఇంకాచెప్పాలంటే ఊరు ఉన్నోళ్ళ ''రాజ్యం'' ఊరు ఉన్నత కులస్తుల భోగ సామ్రాజ్యం. పల్లె, పాళెం, పేట, పాడు, వాడలు ఊరుకి పార్యాయ పదాలు ఊళ్ళోరెడ్డి వెలమ, కమ్మ, కాపుల్లో ఏరో ఒక కులీన వర్గం పెత్తనం చెలా-యిస్తుంటుంది. ఉన్నంతలో ఊళ్లన్ని మేలిరవం భూములన్ని ఈ కులీన వర్గానికే చెందినవుతాయి. మొదట్లో ''మాన్యం'' రూపంలో పురోహిత వర్గపు ఆధీనంలో ఉన్న భూమీ కాలక్రమేణా కులీన వర్గం చేతుల్లోకి మారింది. కాలానుగుణంగా పురోహిత వర్గం ఆర్థికంగా చితికి పోయినప్పటికీ ''సనాతన'' బావజాలాన్ని పరిరక్షించడంలోనూ, ప్రచారం చేయడంలోనూ సంరక్షక పాత్రని పోషిస్తూనే వుంది. కులవ్యవస్థ పునిదిగా నిర్మితమైన '' ''ఊరు'' కులీన వర్గపు అను వంశిక విలువల్ని కాపాడుతుంది. నిర్మితమైన ధర్మ బ్రాహ్మణిజం ఈ మను వ్యవస్థని మరింత పటిష్టపరచి కులీన వర్గపు ఆస్తుల్నీ అధికారాల్నీ సంరక్షించే ''వర్ణధర్మాన్ని'8 ఈ దేశం వాలుగ చెరగులా ప్రబోధిస్తుంది.

వాడల్లో కులాల వారీతగా జమగూడి జీవించే పేదజనం ఊరవతలి వాడలోని సంఘ విదళిత జనం వెరసి రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద జనమంతా ఊళ్ళని కులీన వర్గపు తీరొక్క అవసరాలను తీర్చే సేవకులు. ''ఊరు'' రాజ్యం యొక్క సూక్ష్మరూపం. ఆర్థిక, సాంఘిక, రాజకీయాంశాల యూనిటగా పనిచేసే కులవ్యవస్థ ప్రధాన రూపం. ఊరి న్యాయ యంత్రాంగానికి ప్రతిరూపం. ఊరి న్యాయ యంత్రాంగాని ప్రతిరూపం ఊళ్ళని ''రచ్చబండ''. పంచులు తెంచే 'రచ్చబండ' తీర్పులకు తిరుగుండదు. ఊరి పెద్ద లేదా పెద రెడ్డి లేదా పెద కాపు లేదా దొర రచ్చబండ ముఖ్యన్యాయాధికారి మాత్రమే గాక ఊరి పరిపాలకుడు కూడా అవుతాడు. ఆదిలో కుల పెద్దగా ప్రారంభమయిన ఈ ''దొర'' స్థానం క్రమ క్రమంగా ఊరంతటికీ ''పెద్ద'8 గా రూపం మార్చుకున్నది. దొర యిష్టాయిష్టాలే ఊరి ప్రజల యిష్టాయిష్టాలవుతాయి. దొర

చేస్తుంది. సాహిత్యం యొక్క ప్రయోజనాన్ని గుర్తెరిగే ప్రజలపక్షాన నిలిచే రచయితలు ఏ ప్రలోభాలకూ లొంగకుండా ప్రజాసాహిత్యం సృష్టిస్తున్నారు. అలాంటి వాళ్ళలో గూడ అంజయ్య గారొకరు. గూడ అంజయ్య రాసిన ఊరుమనదిరా పాట గత పాతికేళ్ళుగా ప్రజల నాలుకలపై జీవిస్తూనే ఉంది. తన పనిని తాను కానిస్తూనే ఉంది. శ్రమ జీవులు తమను తాము చూసుకునేలా చేస్తూనే ఉంది. తామేంటో తమ బలమేంటో గుర్తు చేసుకునేట్టు తన పాత్రను నిర్వహిస్తూనే ఉంది. శ్రమజీవులనుత్తేజితులను చేస్తూ మేల్కొనేట్టు చేస్తూనే ఉంది. సమాజంలో సాహిత్యాన్ని కున్న బలం గణ నీయమైందే. ఉద్యమాల సమయంలో దానికుండే బలం మరీ ఎక్కువ. వచన ప్రక్రియలైన కథ, నవలలు ప్రజల నాలోచింపజేస్తే పాట, గేయం ప్రజల నుత్తేజితులను చేస్తూ మేల్కొనేట్టు చేస్తాయి. వందేమాతర గేయం స్వాతంత్ర్య పోరాటకాలంలో కల్గించిన ప్రభావం తక్కువేంకాదు. మా కొద్దీ తెల్లదొరతనం పాటు తెల్లదొరలనే వణికించింది. గద్దర్, వంగపండు ప్రసాదరావు పాటలు ఇటీవలి ఉద్యమకాలంలో ఎంతో పాత్రను నిర్వహించాయి. అలాగే గూడ అంజయ్య ఊరుమనదిరా పాట లక్షలాది మంది నోళ్ళలో తిరుగుతూ సామాజిక ప్రయోజనమనే తన కర్తవ్యాన్ని నిర్వహిస్తూనే ఉంది. గద్దర్, వంగపండు పాటలకే విధంగానూ తీసిపోదా పాట. పైగా ఈ పాట ఎన్నో ప్రజాపాటలకు మార్గదర్శి అయ్యింది. ప్రతి బహిరంగ సభ లోనూ మార్మ్రోగుతూనే ఉంది. బస్సుల్లో, లారీల్లో క్యాసెట్ల రూపంలో ప్రతిధ్వనిస్తూనే ఉంది. ఊరు, వాడా, పోర, పలుగూ.... అన్నీ కష్టించే వాడివేనని ఎలుగెత్తి చాటుతూనే ఉంది. ఏ రచనకైనా ఇంత కంటె గొప్ప ప్రయోజనమేముంటుంది?

ప్రజాకవులు, రచయితలు తమ రచన ప్రజల్లోకి చేరడానికి ఆ రచన యొక్క కర్తృత్వాన్నే వదులుకోవడం కొత్తేంకావు. ఇందు కుదాహరణ కర్తెవరో తెలియకుండా ప్రజలనోళ్ళలో నానుతున్న ఎన్నోపాటలు....ప్రజా కథలు.. నేను మొదట్లో ఈ పాట విన్నప్పుడు అది గద్దర్ పాటే అనుకున్నాను. చాలా కాలం తరువాత ఆ పాట రచయిత గూడ అంజయ్యని తెలిసింది. అతడుండేది పక్కజిల్లా అయిన ఆదిలాబాద్ లోనే అని మరికొంత కాలం తర్వాత కాని తెలియలేదు. ఈ పాట సాహిత్యం విషయంలోనూ, ప్రయోజనం విషయంలోనూ గద్దర్ పాటల కంటె తక్కువ కానే కాదు. అవును.. భూమి దున్నేది మనమే.. అంటే శ్రమజీవులే...పంట పండించేది శ్రమ జీవులే. దొరలే గాదెలు నింపేది మనమే. పోరా, పలుగూ, మోట, నాగలి సహ(సవృత్తుల సమస్త చిహ్నాలను ఉపయోగించేది. మనమే.అయితే వాటి ఫలితాల ననుభవించేది మాత్రం దొరలు. పనితో ఏ మాత్రం సంబంధం లేకుండా సర్వసుఖాలను అనుభవిస్తున్న దొరలను దొరతనాన్ని నిలదీసి ప్రశ్నిస్తుందీ పాట. ఊరూ, వాడా, పోరా, పలుగూ అన్నీ మనవేనని ఘంటాపథంగా చెబుతుంది. తెలంగాణాలో గత ఇరవై ఏళ్ళకు పైగా ఉవ్వెత్తున లేస్తున్న ఉద్యమాల వల్ల, దొరలను దొరతనాలను ప్రశ్నిస్తున్న ఇలాంటి పాటల వల్ల వచ్చిన మార్పులు గణ నీయం. ఫ్యూడల్ సంస్కృతికి ముద్దుబిడ్డయైన దొరపదం తిట్టుపద మనేంత వ్యతిరేక భావం కల్గింది. కొన్ని గ్రామాల్లో ఈ పాట శ్రమజీవుల్లో ఎంతో నైతిక స్థైర్యాన్ని కల్గించింది. తమవి కాకుండా పోతున్న తమవైన ఊరు, వాడా అన్నీ శ్రమ జీవులవేనని ఈ పాట

నొక్కి మరీ చెప్పింది. ఈపాట ఊరూరా తిరుగుతూనే ఉంది. ప్రతి వాడా మనదే నంటూ చాటుతూనే ఉంది. గత పాతికేళ్ళుగా తన పనిని కానిస్తూనే ఉంది. ఈ పాటకున్న బలం వల్ల, ప్రజా స్వభావం వల్ల గత పాతికేళ్ళుగా ప్రజల నోళ్ళో నానుతూనే ఉంది. ఇంకెన్నేళ్ళైనా బతికుంటుంది. ఇలాంటి పాటలకు మరణ మనేదే ఉండదు. ప్రతి పనికీ తామే అయిన సృష్టికర్తలైన ప్రజలకు ఏమీ ఒరగడం లేదీ వ్యవస్థలో అలాంటి సృష్టికర్తల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందీ పాట - ఈ పాట ప్రభావాన్ననుభవిస్తున్న శ్రమజీవులకే పాట రాసిన గూడ అంజయ్య తెలియక పోవచ్చు. కాని పాట తెలుసు. ఆ పాట తవులో కర్గించిన సంచలనమూ తెలుసు. కన్యాశుల్కం పేరు చెబితే గురజాడ, మాలపల్లి పేరు చెబితే ఉన్నవ పేర్లు జ్ఞాపకం వచ్చినట్టు, ఊరు మనదిరా పాట వింటే అంజయ్య పేరు టక్కున స్ఫురిస్తుంటుంది. అంజయ్య ఊరుమనదిరా అంజయ్యగా పిలువబడుతున్నాడు- అంతకంటే ఆరచనకు రావాల్సిన గొప్ప తనమేముంటుంది? అంజయ్య ఆ పేరుతోనే నిలువబడటమే ఆ పాట గొప్పతనాన్ని తెలుపుతుంది. ఊరువాడ..అన్నీ శ్రమజీవులవేనని అంజయ్య పాతికేళ్ళ క్రితమే తన పాటద్వారా చెప్పాడు. ఊరు సర్వసంపదలకు సృష్టి కర్తలైన శ్రమజీవులదే. ఈ విషయం ఇప్పుడు తెలంగాణా పల్లెలను చూస్తుంటే అర్థమవుతుంది. ఊరుతో, వాడతో, శ్రమైక జీవన సౌందర్యంతో సంబంధం లేనివాళ్ళంతా ఊరొదిలివెళ్ళి పోయారు. వెళ్ళిపోతున్నారు. కారణ లేవైనా ఊళ్ళిప్పుడు భూమితో, పనితో సంబంధం, మేకం ఉన్న వాళ్ళనే వన్న దిశ దిక్కు పయనిస్తున్నాయి. పాతికేళ్ళ క్రితం అంజయ్య కన్న కల ఇప్పుడు నిజమవుతుంది. ఊరంటే సృష్టికర్తల చిరునామా అన్న విషయం రుజువవుతుంది. ఇలాగ భవిష్యత్తును గూర్చి చెప్పిన ఊరు మనది పాట సాధించిన ప్రయోజనం అద్వితీయమైనదనే చెప్పవచ్చు. దేశభక్తి గీతం ఒక్కటి చాలు గురజాడను ప్రపంచకవుల సరసన కూచోబెట్టడానికంటాడు శ్రీశ్రీ. ఊరు మనదిరా పాట ఒక్కటి చాలు అంజయ్యను ప్రజాకవుల పక్కన పెద్ద పీట వేసి కూర్చోబెట్టడానికి....

- డా॥ కాలువ మల్లయ్య

జనం గుండెల్లో గూడు కట్టిన గూడ పాట

గుండె గదుల్లో గూడు కట్టుకునే సజీవ పాటల రాస్తున్న ప్రజా కవుల్లో గూడ అంజయ్య ఒకరు. కలాన్ని గళంగా, గళాన్ని కలంగా మార్చి జన జీవన వేతల్ని పాటలుగా మలస్తూ గమనం చేస్తున్న ప్రజా కవి. గాయకుడు గూడ అంజయ్య. గత ఇరవై ఐదు సంవత్సరాల క్రితం పురుడుపోసుకున్న పాట '' ఊరు మనదిరా'' .. ఈ జన చైతన్య పాట గురించి యవతరం స్పందనలు - కావాలని గూడ అంజయ్య కోరినప్పుడు ఏలా చెప్పాలి అనిపించింది. జీవితంలో భాగమైనా ఒక అనుభవం గురించి వ్యక్తికరించటానికి సాహితి పరంగా ఎన్నో రూపాలున్నవి. అది ఒకరి అనుభవం అయితే పర్వాలేదు కాని అందరి అనుభవ అనుభవాల్ని సంక్షిప్తంగా చెప్పండి అంటే కష్టసాధ్యమే !

తెలంగాణాలోని నా అన్నలు, అక్కలు, తమ్ముళ్ళు, చెల్లెళ్ళు, తల్లులు, తండ్రులు, ఆత్మీయులు తమదిగా చేసుకొన్న పాట గురించి రాయటం - ఆ పాటపై ఏదో చెప్పాలని పూనుకోవటం తేలికైన పనికాదు. పాట పట్ల నాకు వున్న అభిమానంతో రాస్తున్నాను. ఊరు మనదిరా పాట గురించి రాయలంటే పెద్ద గ్రంథమే రాయవచ్చు.

జాతీయోద్యమ కాలంలో గిరమెళ్ల గీతం 'మా కొద్ది తెల్లదొరతనం' ఆంధ్ర దేశంలో సంచలనం సృష్టించింది. తెలంగాణా సాయుధ పోరాట కాలంలో ప్రజానాట్య మండలి జన చైతన్య గీతాలతో తెలుగు దేశం పులకరించింది. నా వెనుకటి తరం వాళ్ల జ్ఞాపకాలు, పోరాటాలు, ఉద్యమాలు, అనుభవాలు చరిత్ర గర్భంలో మరచిపోని దృశ్యాలు. తదనంతరం సామాజిక జీవన పోరాటంలో 'నక్సల్‌బరి ఉద్యమం' మొదలైంది. నా పుట్టుక అప్పుడే వెలుగు చూసింది.

తెలంగాణాగ్రామీణ ప్రాంతాల్లోని దొరతనం, దొరల పైశాచిక అటవిక చర్యలు, అమానుష్య సంబంధాలు ప్రజలు మరచిపోలేనివి. బానిసత్వంలో, వెట్టిలో మగ్గుతున్న దళిత జీతాల గురించి భూమికోసం, భక్తి కోసం విముక్తికోసం సాగిన ఉద్యమాలతో మమేకం అయిన గూడ అంజయ్య 'ప్రజల నుంచి ప్రజలకు' అనే దాన్ని అలవర్చుకొని కళాకారుడిగా ఉద్యమ చైతన్యాన్ని పెంపొందించుకొని తెలంగాణా దొరల గుండెల్లో గబులు పుట్టించిన పాట ' ఊరుమనదిరా'... రాశారు.

'మనదిరా' అనుకోవటంలో ఒక ఆత్మీయతబంధం వుంది. ప్రతి పనిలో మనం వున్నప్పుడు ప్రతి వస్తువు మనం సృష్టిస్తున్నప్పుడు అవిమనకు కాకుండా ఎట్లా పోతున్నాయి అనే రాజకీయ, ఆర్థిక అవగాహణ తో శ్రామిక జనాన్ని ఐక్యం చేస్తున్న పాట ఇది. ఈ పాటలోని పత్రికలు అన్ని సమస్త కులాల నిత్యవ్యవహారంలో ఉపయోగించుకూనేవి. సుత్తె, కత్తి, పలుగు, పార, బండి, ఎడ్లు, అరక, సెలక, కంచె, మంచె, పాడి, పమలు, దొడ్డి, గడ్డామ్ము, మట్టి, ఎట్టి, నాటు, మోట, కోత, వరిమేత, బందుకు, బరువులు, పాకిరేవు, సారెలు, సావు, సన్నాయి లాంటి చిన్న చిన్న మాటలతో వస్తువులకు సూచించే పనులలో శ్రామిక జనుల ఐక్యత వుంది. ఇవన్ని దళితులు చేస్తూంటే, అగ్ర వర్ణ దొరోడు మన మీద దొరతనం పీడన ఎందుకు వుండాలి ? అని 'కూలివాలి పెదోళ్ల ము కలిసిమెలిసి యుండాలి' అని చివరికి కవి సందేశం అందిస్తాడు.

కార్మిక, శ్రామిక జనం చైతన్యానికి ఊతం ఇచ్చినపాట. గొప్ప ఉపన్యాసం చేయలేని పని ఒక పాట చేసింది. అఫ్రికన్ నిగ్రోకవి పాడుకునే పాట - తెలంగాణా గ్రామీణుడు పాడుకునే పాట సారవంశంలో ఒక్కటే ! **The song is a powerful weapon than a AK-47** అని విరూపించిన పాట ''ఊరుమనదిరా'' సార్వజనిక సమకాలిక సత్యంలో సామూహిక చైతన్యానికి ప్రతీకగా నిలబడ్డ పాట ''ఊరు మనదిరా'' 'సంఘపోళ్ల జండ కింద'' దళితుల్ని ఒకటి చేసిన పాట. 'జననాట్యమండలి' తో ఊరుగా ప్రవహించిన పాట '' ఊరుమనదిరా'' !

యువతరం గుండెల్లో కదలికలను రేపిన పాట. దొరతనం - పట్ల ఆగ్రహం నేర్పిన పాట. బానిసత్వ సంకెళ్ళను చేధించటానికి ప్రేరణ కల్గించిన పాట. పాలకుల అణిచివేత ఉక్కుపాదాల్ని పెకిలించటానికి - అండగా నిలిచిన పాట. ప్రజల్ని కదిల్చిన ' ఊరు మనదిరా ' పాట.

'ఊరు మనదిరా' పాట ప్రజల నుండి విడదీయరాని అవయవంగా మారిన గొప్ప పాటగా అయింది. ''కనిపించక వినిపించే'' కవిగా పేరు పొందిన గూడ అంజయ్య. నిజంగానే సాహిత్య చరిత్రలో కూడా కనిపించకుండానే పోతుంది. ఈ కవిని గురించిన సమాచారం చాలా మంది సాహితి శోధకులకు తెలియదంటే ఆశ్చర్యం పడాల్సినదే. ఎన్నో కవితా, పాటల సంకలనాల్లో పొందుపర్చిన '' ఊరు మనదిరా'' పాటను అదే పాట పేరుతో గూడ అంజయ్య పాటల పుస్తకం ఇప్పటికైనా తెలుగు చూస్తుండటంతో ఆధునికానంతర తెలుగుసాహిత్యం ఆలోచనకు ఋణ పడి వుంటుంది. ప్రవహించే పాటలో భాగమైన గూడ అంజయ్య ఆత్మీయ అభినందనలు.

ఊట్నూరు
23-09-98

గోపగాని రవిందర్

నాదోమాట

యిదంతా నా పదహారవ ఏటనుండి నా చుట్టు తిరుగుతున్న సాహిత్య అలల చప్పుడు. యి చప్పుళ్లను ఎప్పుడూ రికార్డు చేస్తూనే పోతున్నాను. కాలం కదలికల నడుమ నాకు అప్పుడే నాలుగు పదులు దాటి పోయాయి. యీ మధ్యకాలంలో ఎన్నో ఒడుదుడుకులు అవాంతరాలు. అవరోధాలు ఎన్ని అడ్డువచ్చినా వాలోని సాహిత్యవాంచ రోజు రోజుకు పెరిగిందే తప్ప తరుగలేదు. అది 1970వ సంవత్సరం. మొట్టమొదట ''ఊరిడిసి వేచోదువ అనే పాట వ్రాయడం జరిగింది. ఆనాటికి నేను మాక్సింగోర్కి ''అమ్మ'' తెలంగాణా సాయుధ పోరాటం వాస్తవ గాథలు, గంగు, ''ప్రజలమనిషి'', మృత్యుంజయులు'', మాలపల్లి'' చిల్లర దేవులు, శ్రీశ్రీ మహాప్రస్థానం, చలంగారి సాహిత్యం చదివాను. అవన్ని నన్నెంతో ప్రభావితం చేశాయి. ఈ సమాజాన్ని కొంత అర్థం చేసుకోడాన్కి ఉపకరించాయి. ఆలోచనల్ని మలుపు తిప్పాయి. ముఖ్యంగా సాహిత్యగోష్ఠులు ఎక్కువగా హాజరయ్యేటివాడిని. సాహిత్యం కూడ ఆనాటికే చాందస్ప పృంకనాలను చేదించుకొని ప్రజల దగ్గరకు చేరువవుతున్నదని నేను మొదట్లోనే గ్రహించాను. వామపక్షభావనలు కలిగిన సాహిత్య మిత్రులతో తత్సంబంధాలు ఉండడము చేత కాబోలు. మరీముఖ్యంగా నేను నిరుపేద కుటుంబము నుండి రావడము చేతవైతేమీ నా దృష్టి శ్రామికవర్గం వైపే మళ్లింది. పీడితులను తాడితులనే కథా వస్తువుగా స్వీకరిస్తూ పాటలు వ్రాసాను. తెలంగాణా మాండలికలోనే యీ పాటలన్నీ దాదాపుగా ఉన్నాయి. కారణం నేను తెలంగాణా వాన్ని కావడం నేను వ్రాసిన పాటలల్లో అధికభాగం ప్రజల్లో ఎప్పుడో చోటు చేసుకున్నాయి. ఉదాహరణకు '' ఊరు మనదిరా - ఈ వాడమనదిరా'' యిగ ఎగ బడుదామురో ఏములడరాజున'' ఊరుడిసినేనోదు నాలాంటి పాటలు ఇప్పటికీ తెలంగాణా ప్రాంత ప్రజలు పాడుకోవడం, ప్రజాగాయకుడు గద్దర్ గారు పాడిన పాట అటు ఉత్తర భారతదేశంలోను, ఇటు దక్షిణ భారతదేశంలోను పేరు తెచ్చుకున్న వాయొక్క పాట '' ఊరు మనదిరా'' ఈ పాట తెలుగు సాహిత్యంలో అభిరుచి ఉన్న చాలమందికి తెలుసు. యిలాంటివే మరెన్నో పాటలు మీ ముందుంచుతున్నాను. 1975వ సంవత్సరం భారతదేశంలో ఏమర్జెన్సీ విధించిన తదుపరి నన్ను నిర్బంధించి ముషీరాబాద్ జైళ్లో ఉంచారు. ఎమర్జెన్సీ ఎత్తివేసిన పిదప జైలునుండి బయటకు వచ్చిన తదుపరి మిత్రుల సహకారంతో '' ఉద్యమం'' పాటలు పేరుతో ఒకచిన్న పాటలపుస్తకాన్ని తెచ్చాను. వృత్తిరచయితకు లక్ష యిరవై వేల మాటల నవల రాయడం కంటే సొంత కృషివల్ల రచయిత అయినవాడికి ఒక కథానికని రాయడం చెప్పలేనంత కష్టం. శ్రామికవర్గం తన నిరంతర పోరాటాల్లో నుంచే త్యాగాలనుండే తనపొంత సాహిత్యాన్ని సృష్టించుకుంటుంది. రాయాలన్న సామర్థ్యాన్ని కొంత వ్యక్తం చేసి, సాహిత్యకృషికి తప్పనిసరిగా అవసరమైన జ్ఞానాన్ని సంపాదించుకోవాలనే ప్రయత్నం చేస్తున్న రచయిత లకి వీలైనన్ని పద్ధతుల ద్వారా శ్రామికవర్గం సహాయం చేయాలి. రచయితకి ప్రపంచం తెలిసి వుండాలి. కనీసం వీలైనంత తెలుసుకొని ఉండాలి. అనుభూతుల సందోహంలో నుంచి, ఉద్రేకాల కీకారణ్యంలో నుండి ముందు రచయిత బయటపడి తనచుట్టు ఉన్న సమాజాన్ని బయటకు తీయాలి. సంకుచిత, వైయుక్తిక,

స్వీయాత్మక, అశాశ్వత విషయాలకి అతను వర్జించ కలిగివుండాలి. అప్పుడే తన రచన సాంఘిక ప్రయోజనం గలదిగా వుంటుంది. ఉద్దేశ పూర్వకంగాను, అనుద్దేశపూర్వకంగాను సర్వకళలకు వుండే ఉద్దేశ్యం ఏమిటంటే మానవునిలోని కొన్ని అనుభూతులను జాగృతం చేయడం. ''కళకళాకోసమే'' అని పిలిచే అనుయాయులు కూడ యిదేతమలక్ష్యం అంటారు. రచయితకి పాఠకుడికి మధ్యన సంపూర్తి విశ్వాసం యేర్పడ్డప్పుడే నిజమైన కళ ఉద్భూతమవుతుంది. మనుషుల హృదయం అని పిలిచే అనుభూతి చషకంలో నిండిన దాన్నంతటిని ప్రపంచంలో గుమ్మరించడమే రచయిత పని. జనం జీవిత సుఖ దుఃఖాల్ని గురించి మంచి చెడ్డల గురించి రచయిత మాట్లాడేటప్పుడు అతడు తన ప్రాణ మిత్రుడితో మాట్లాడుతున్నట్లు గుండెలోతుల్లోంచి మాట్లాడితే ఆ రచయితను ప్రజలు అర్థం చేసుకుంటారు. శ్రామికవర్గ రచయితకి వుండే జీవన పరిస్థితుల దృష్ట్యా ఆ రచయితకి అవ్వంయించలేదనే సాకుతోటి ఏకీభవించరాదు. నేను నాగురించి చెప్పడం కంటే చేతిలో వున్న యీ చిన్నపుస్తకము నా గురించి తెలుపుతుంది. యీ పాటలన్నీ పాడి మీ యొక్క అభిప్రాయలు తెలిపితే వాటిని శిరసావహించి ముందు ముందు మార్పులు చేర్పులు చేసుకోగలను. నేను రాసిన ప్రతిపాట వెనక ఒక కథ వుంది. నేను జీవితాన్ని చూసి చలించి పాట రాశాను. పాట పుట్టింది పనిలో. అందుకే పనికి, పాటకు తల్లికొడుకుల లాంటి సంబంధం ఉంది. శ్రమజీవుల చెమట బిందువుల్లోనుంచి పాట పుట్టింది. శ్రమ జీవుల శ్రమనుండి పుట్టిన పాటకు శ్రమజీవుల బ్రతుకే భావం వారి చేతి పని ముట్లే పాటకు, లయ, తాళం. పాట ఏ వర్గం నుండి పుట్టిందో ఆ వర్గం వారే దానిని బ్రతికించుకోవాలి. నా ఉద్దేశ్యంలో ప్రజల గురించి పాటలు వ్రాయడానికి వారి జీవితాలను చదువడమే ముఖ్యం. అట్టడుగు వర్గాల్లో పుట్టిన అట్టడుగు వర్గాలదే కాని ఉన్నత వర్గాలది ఎన్నటికి కాదు. కాకూడదు. పాట ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని ఫ్యాక్టరీ పొగగొట్టాల మీదుగ, గాలిలో గాలై పొలాల నాగటి సాలల్లో నుండి సమస్తశ్రమజీవుల పూరిగుడిసె సూరు నీడను చేరుతుంది పాట.

''అందుకే పాటకు జేజేలు - ప్రజా కళలకు జేజేలు''

వర్గ పోరాటంలో నుండి పుట్టిన నా పాట, నేడు దళితుల గుండే చప్పుళ్లను రికార్డు చేస్తుంది. ఈ పుస్తకాలను మీ చేతులోకి రావడానికి ఆర్థికంగా సహకరించిన సాహిత్యాభిమానులకు నా యొక్క వందనాలు.

- ముఖ చిత్రం వేసిన ఏలే లక్ష్మణ్ గారికి
- అట్ట చివరి ఫోటో తీసిన సుధాకర్ గారికి
- అచ్చు చేయించిన దుర్గం రవిందర్ గారికి
- వికాస్ ప్రింటర్స్ విద్యానగర్ గారికి

అడగడంతోటే అభిప్రాయాలను పంపిన సాహితీ మిత్రులకు నాకు అన్ని వేళలో సహకరించిన పత్రికలవారికి, నన్ను ప్రోత్సహిస్తూ ఎన్నో పాటలు రాయడానికి సహకరించిన నా శ్రీమతి గారైన హేమనళినికి, ఏందరో ... మరెందరో .... మహానుభావులందరికి పేరు పేరున ధన్యవాదాలు . . .

- గూడ అంజయ్య

13-3-99
హైదరాబాదు

గూడ అంజయ్య రాబోయే ప్రచురణలు

1. పాలిమేర (నవల)
2. పాద్దుపొడుపు (నవల)
3. దళిత పాటలు
4. దళిత కథలు
5. మేలుకో మహిళ (నాటిక)
6. గూడ అంజయ్య ఆడియో క్యాసెట్స్
7. గూడ అంజయ్య కవితలు
8. నా జీవన పయనం

1. ఊరు మనదిరా ! (1972)

చరణం-1 ఊరుమనదిరా! ఈ వాడమనదిరా!
పల్లె మనదిరా! ప్రతి పనికి మనంరా!
సుత్తి మనది! కత్తి మనది
పలుగుమనది! పార మనది
బండి మనదిరా! బండెడ్లు మనయిరా!
దొర యెందుకురో! దొరతనమెందుకురో- నడుము
దొర యెందుకురో! దొరతనమెందుకురో.... ॥ఊరు॥

చరణం-2 ఆరుక బట్టె మనం! అసెలుక దున్నె మనం
ఈ కంచె కాడ మనం! ఆ మంచె కాడ మనం
ఈ పాడి కాడ మనం! ఆ పశుల కాడ మనం- హోయ్
దొడ్డి కాడమనమే! గడ్డాము కాడ మనమే
దోపిడేందిరో? దొర పోకడేందిరో? నడుము
దోపిడేందిరో! దొర పోకడేందిరో? ॥ఊరు॥

చరణం-3 మట్టికాడ మనం! ఆయెట్టికాడ మనం
ఇనాటు కాడ మనం! ఆమోట కాడ మనం- హోయ్
కోత కాడ మనమే! మరిమోత కాడ మనమే
దొర ఎందుకురో? దొర జులుమెందుకురో? నడుము
దొర ఎందుకురో! దొర జులుమెందుకురో... ॥ఊరు॥

చరణం-4 బందుకు బట్టేది మనం! బరువులు మోసేది మనం
సాకిరేవు కాడ మనం! సారెలు దింపేది మనం-హోయ్
సావుకాడ మనమే! సొవ్వాయి కాడ మనమే
దొర ఎందుకురో! పెత్తనమెందుకురో-నడుము
దొర ఎందుకురో! పెత్తనమెందుకురో.... ॥ఊరు॥

చరణం-5 గట్టుమీద దొరోడు! చెట్టులెక్క నిలుసుండి
ఆలి నుండి తల్లి దాక! వాయి వరుస లేకుండ
తిట్టుడేందిరో! దొర కొట్టుడేందిరో-నడుమ
దోపిడేందిరో- దొరపీక్కుడేందిర్రో... ॥ఊరు॥

చరణం-6 కూలి నాలి పేదోళ్ళం! కలిసిమెలిసి వుండాలే
సంఘపోల్ల జెండ కింద! సంఘమొకటి బెట్టాలే
మనల దోచే - ఈ దొరల మక్కెలిరుగదన్నాలే ॥ఊరు॥

2. ఊరిడిసినేబోదునా (1971)

పల్లవి : ఊరిడిసినేబోదునా.... ఆయ్యో
వురి బోసుకొని సత్తునా... ॥ఊరిడి॥

చరణం-1 ఎప్పుడోగప్పుడు ఆరేండ్ల కిందట
బిడ్డ పెండ్లికి నేను మూడు నూర్ల పైకం
అప్పుదెచ్చుకుంటి . . .
అప్పుదెచ్చిన మాట నిజమే
అది వడ్డీకి దెచ్చింది నిజమే..కాని ?
ఆరేండ్లు పని జేసినా.. ఇంక
అసలు తీరలే దంటుండు
ఆపైన వడ్డేదంటుండు...
ఇది యేమి నాయమని
ఎలిగెత్తి అడుగుతే..
బడితె తీసుకొని బాది సంపిండు... ॥ఊరిడి॥

చరణం-2 లంజకొడుకన్నాడు దొంగ కొడుకన్నాడు
బాడుకావన్నాడు బాకిగట్టాన్నాడు

బూతు మాటలెన్నో కూసాడు చేసాడు
కండ్ల ముందుండకు కనవడకన్నాడు ॥ఊరిడి॥

చరణం-3 పేదోన్ని లెనొన్ని పిల్లలున్నోన్ని
కాలమే లేదాయె కరువెమో మెండాయె
కట్టలేను అని కాళ్ళ వేళ్ళ బడితే
కాదని అంటున్నాడు అదొర
కట్టి తీరంటున్నాడు... ॥ఊరిడి॥

చరణం-4 పెండ్లాము పుస్తెను అమ్మినా గాని
తలె ముంత తాకట్టు బెట్టినాగాని
రేయనక పగలనక
చిన్ననక పెద్దనక
యెట్టి సాకిరెంత జేసినా గాని
బాకితీరలేదు దొరది అయ్యో
బాద దప్పాలేదు నాది ॥ఊరిడి॥

చరణం-5 వడ్డీకిచ్చేటోని కద్దుపద్దు లేదు
నాగులిచ్చె దొరకునాయమసలే లేదు
దొరతనము ఎన్నాళ్ళు - దోపిడంకెన్నేండ్లు
పేదసాదల బాధ దీరేది ఏనాడు
మనగోడు వినువాడు యెవడు-అయ్యో
మనలాదుకొనువాడు ఎవడన్న?
యెన్నాళ్ళు ఈబ్రతుకు
యెదిరించి పోరాలి
సాగిరారండంటు
సంఘపోల్లే జెప్పా
నాలాంటి పేదోళ్ళ

నందర్ని జమ చేసి
నా బ్రతుకుమీ బ్రతుకు
ఒక్కటేననిజెప్పి
రైతు కూలీ సంఘ
మీరోజే దెరిపిస్తా
ఊరుడిసి నేబోనులే దొరతోని
పోరాడిసాధిస్తాలే . . . . . ॥ఊరు॥

3. అసలేటి వాన్నల్లో ! (1972)

చరణం-1 అసలేటి వాన్నల్లో
ముసలేడ్లకట్టుకొని
మోకాటి బురుదలో
మడికట్టుదున్నుతే
గరిసెలెవరివి నిండెరో-గంగన్న
గువ్వులెవరివి నిండెరో-గొపన్న ॥అసలేటి॥

చరణం-2 చింపులంగిదొడిగి
చేత కర్రమువట్టి
గుట్ట గట్లు దిరిగి
ఆవులను మేపితే
దొడ్లెవడిది నిండెరో-ఎల్లన్న
కడుపు నీదే కాలెరో మల్లన్న ॥అసలేటి॥

చరణం-3 యెత్తువంపులు దీసి
గుట్టలను చీల్చేసి
గుండ్లన్నొపగిసి
రోడ్లన్నొ మనమేస్తే

కారెక్కె దొర ఎవడురో- కనకన్న
కాలినడుకే మనదిరో- శాంతన్న ॥అసలేటి॥

చరణం-4 మన తాత తండ్రులు
తంగేళ్ళు కొట్టిండ్రు
తుప్పుల్ని నరికిండ్రు
బంజెర్లు దున్నండ్రు
పట్ట దొర పాలయెనా-పాపన్న
యెట్టి నీ పాలయెనా-అంజన్న ॥అసలేటి॥

చరణం-5 మూడ వెంట్రుకలాయ
మట్టి తట్టలు మోసి
చెరువు కట్టలు వొస్తే
చెరువెనుక శెంటు లేదు-శంద్రన్న
గుడిశెల్లో గుడిసెలేదు-సూరన్న ॥అసలేటి॥

చరణం-6 ఎద్దొలే మెద్దొలే
మండుటెండల్లోన
ముద్దకూటి కొరకు
పొద్దంతపని జేస్తే
పేయిమీదికింగిలేదు-బాలన్న
పోయిమీదకుండేక్కదో-పోషన్న ॥అసలేటి॥

చరణం-7 తాడేసి తనుగేసి
పైస పైసెనుకేసి
పట్నాని కంపించి
కొడుకును సదువేత్తే
కొలువె కరువైపాయెనా-కొమురన్న
కొడుకే బరువైపాయెనా-కోటన్న ॥అసలేటి॥

చరణం-8 చెప్పేటివన్నెవో
శ్రీరంగ నీతులు
చేసేటివన్నెవో
నీచమైన పనులు
పాలనీ తీరున్నదో - బుచ్చన్న
దేశమెటువోతున్నదో - పెంటన్న ॥అసలేటి॥

4. దళితులనగా ఎవరురా..? (1992)

పల్లవి : దళితులనగా ఎవరురా?
ధరణిలోని దరిద్రులందరు
దళితులేనురా సోదరా ॥దళిత॥

చరణం-1 పట్టెడన్నము దొరుకనోళ్ళు
పుట్టెడప్పులున్న వాళ్లు
బతుకు గడువని బడుగుజీవులు
దళితులేనురా సోదరా ॥దళిత॥

చరణం-2 కళ్ళ కపడమెరుగనోళ్ళు
కాయ కష్టంచేసేటోళ్ళు
సకల శ్రామిక జీవులెల్లరు
దళితులేనురా సోదరా ॥దళిత॥

చరణం-3 కులం పేరిట మతంపేరిట
మనువు వేరు చేసెరా
వృత్తి పనుల తీరు బట్టి
కులము లంటగట్టెరా ॥దళిత॥

చరణం-4 మొలను కట్టిరి ముల్లికంప
మూతెకేమో ముంత కట్టిరి
నీడవారితే తానమాడిరి
పంచముడివని దూరముంచిరి ॥దళిత॥

చరణం-5 నిన్ను కోసిన పాలు రావు
నన్ను కోసిన నీళ్లు రావు
నిన్ను నన్ను కోసి చూసిన
ఎరుపు రక్తమే సోదరా ॥దళిత॥

5. మహామహుడు అంబేద్కర్ (1992)

పల్లవి : మహామహుడు
మహోన్నతుడు
బాబా అంబేద్కరుడు...
దళిత జాతి జనులకెల్ల
దీనబందువతడు ॥మహా॥

చరణం-1 అంటరాని కులంలోన పుట్టి
పేదరికం ఓడిలోన పెరిగి
అడుగడుగున అవమానాలెదురుకొని
అవనిలోని గొప్ప గొప్ప చదువులన్ని చదివి
దళిత జాతులుద్ధరించ అవతరించినట్టి ఘనుడు ॥మహా॥

చరణం-2 కులవాదుల కుతంత్రాలు ఛేదించి
మతోన్మాదుల పుసాదులను పెకిలించి
అజ్ఞానం అంధకారములుముకున్న దళితులకు
బానిస సంకెళ్ళు తెంపి బతుకు బాట చూపగ
తట్ట సబలో గళమెత్తిగర్జించిన ఘనుగతడు ॥మహా॥

చరణం-3 సకల దేశ శాస్త్రాలను శోధించి
మనిషిలోని మానవతను పెంచి
ప్రతి మనిషికి బ్రతికే హక్కును సాధించి
ఆత్మ గౌరవం కోసం అనునిత్యం పోరాడిన
రాజ్యాంగ నిర్మాత భారత జాతి ధృవతార ॥మహా॥

చరణం-4 మేకలనే ఛలిస్తారు, పులులనెవ్వడివ్వడని
చూపుడు వేలితో దోపిడీ దుర్మార్గులచూపి
సమీకరించి, బోధించు పోరాడుమన్నాడు
నిదురించిన దళితులను
కదిలించిన మహా ఘనుడతడు ॥మహా॥

6. మల్లొచ్చిండే లీడరోడు (1973)

పల్లవి : మల్లొచ్చిండే- ఓట్ల కొరకులీడరోడు
కర్ధరు బట్టలేసుకొని - గాంధీటోపీ పెట్టుకొని
ఓట్ల కాలమొచ్చిందని - నోట్లన్ని పంచుకుంట ॥మల్ల॥

చరణం-1 పట్నం పోలీసోడు - పైరా నిలుసున్నాడు
గుండగాడు ఎల్లడు - దొరకండగ నిలుసున్నాడు
పటేలోడు కర్ణపోడు - వాని పంచజేరిండ్రు ॥మల్ల॥

చరణం-2 మురికి పేటలాకొచ్చి - ముక్కిరుసుకున్నాడు
పడిపోయిన ఇండ్లజూసి అయ్యో పాపమన్నాడు
కంపు వాసనకు దొర- కసరుకొంటుండు ॥మల్ల॥

చరణం-3 బాయిదవ్వుతనన్నోడు- బాటలేత్తనన్నోడు
బ్యాంకు నుండి అప్పులిచ్చి ఆదుకుంటనన్నోడు
బంజేరు భూములిత్తావని- బాసజేసి పోయినోడు ॥మల్ల॥

చరణం-4 సదుపు లేక పిల్లలంత- చెడిపోతుండ్రన్నడు
బడిగట్టిత్తానని- బండోటి వాతిండు
బడిపంతులును పంపుతనని - పత్తా లేకపోయినోడు ॥మల్లి॥

చరణం-5 మందు మాకు లేక జనం- బొందల పాలైతుండ్రని
రోగాలతో నొప్పులతో- రోజురోజు సత్తుండ్రని
దావఖనా గడుతానని- దోఖబాజిజేసినోడు ॥మల్లి॥

చరణం-6 బతుకుదెరువు లేనోళ్లు- సంఘమొకటి పెట్టుకుంటే
కూలి నాలి బెంచమని- కూలోల్లు సమ్మె జేస్తే
పోలీసుల పంపివాడు - జైళ్ళ పాలు జేసినోడు ॥మల్లి॥

చరణం-7 ఓట్లకచ్చినోన్ని బట్టి - కాళ్ళు జేతులు గట్టి
కీళ్ళు వేళ్ళు ఇరుగదన్ని - నడ్డిమీద వాత లెట్టి
ఓట్లని మల్లత్తేవాన్ని పల్లె దాటగొట్టాలె ॥మల్లి॥

7. ఎన్నాళ్లురో ! (1973)

పల్లవి : ఎన్నాళ్లురో ఈ ఓపికలు ఓదార్పులు
ఇంకెన్నెండ్లురో ఈ బానిస బతుకులు
పూటగడవునీ బతుకులు-పోట్టగంజి మనబతుకులు ॥ఎన్నాళ్లు॥

చరణం-1 నీ తాత జీతగాడు - నీ తండ్రి జీతగాడు
యెట్టీలు జేసినారు - దొర ఇల్లు నింపినారు
సావంగ జీవి గంజిలేక - వొర్రుకుంట సచ్చిండ్రు ॥ఎన్నాళ్లు॥

చరణం-2 రాజులకాలం బోయె - రాజులేమో మారిపోయె
చూడ చూడ మానవుడు - చంద్రలోకమెగిరిపాయె
ఏది ఏమైనా గాని- మన బతుకులు మారపాయె ॥ఎన్నాళ్లు॥

చరణం-3 టాటా కిర్లోస్కర్ల - ఆస్తులకు అంతేది
వడ్డీ వ్యాపారస్తుల - దోపిడీకి లోతేది
పల్లెల్లో భూస్వాముల పెత్తనాల కడ్డేది ॥ఎన్నాళ్ళు॥

చరణం-4 పూట తిండి లేనోళ్లు - పుట్టెడప్పులున్నోళ్ళు
బాకీలు వడ్డవాళ్ళు - బతుకుదెరువు లేనోళ్ళు
తిడితె తిరుగబడాలి- కొడితె కొట్టి తీరాలి ॥ఎన్నాళ్ళు॥

చరణం-5 మాలోల్ల మల్లన్న -మాదిగోళ్ళ మైసన్న
కూలోల్లు నాలోళ్లు కూలి నాలి పేదోళ్లు
మాల్లమెుకటి గట్టాలే- దోపిడీ నెదిరియ్యాలే ॥ఎన్నాళ్ళు॥

8. ఎక్కడున్నాడో కొడుకు ? (1972)

పల్లవి : ఎక్కడున్నాడో ఏమో కొడుకు
ఏవూరు తిరుగుతుండేమో
ఏ తల్లి బుక్కెడు గంజి బోసెనో లేదో
ఏ అయ్య పంచన జాగిచ్చెనో లేదో ॥ఎక్కడ॥

చరణం-1 కొడుక రాజన్న సిన్నోడివన్న
ఈ పని మన కర్థం కొరతోని పోరద్దు
పేదోల్లము మనము బీదోల్లము మనం
గొప్ప గొప్పోలతో గెలువలేము మనము
అనిచిలుకపలుకులు నేనిన్ని జెప్పినా
నా మాట వినలేదు వాడు
నా దాగి కడ్డం రాకన్నాడు ॥ఎక్కడ॥

చరణం-2 వూరు వేరయిన వాడవేరయిన
పేదలొకటన్నాడు బాధలొకటన్నాడు

గొప్పోల దోపిడీకి అంతులేదన్నాడు
వూరూరా పేదోళ్ళ - పోరాటమ్ము కొరకు
వుసిగొలుపుతుండట- అది
పసిగట్టి పోలీసోల్లు వెంటాడుతుండ్రట ॥ఎక్కడు॥

చరణం-3 నిన్నమొన్న మొలుగు అడవుల్లో దిరిగెనట
ఆమొన్న గుంటూరు గుట్టల్లో కలిసెనట
పాల్వంచ అడవుల్లో పాకి పోయిండట
శ్రీకాకుళ అడవుల్లో వాడు
తిరుగని చోటంటు లేదంట సూడు ॥ఎక్కడు॥

చరణం-4 హరిజనుల గిరిజనుల అన్న అటవాడు
పేదోల్ల పాలిటి పెన్నిదంట వాడు
ఉన్నోని గుండెల్లో గునపమంటవాడు
దోపిడీ దొరలకు మిండెడంటవాడు
సమత రాజ్యం కొరకు సాగిపోతుండట ॥ఎక్కడు॥

9. ఏలేయాల హైలెస్సా(1973)

పల్లవి : ఏలేయాల- ఏలేయాల హైలెస్సా
అయ్యాయ్యో అన్నల్లార తమ్ముల్లార
దళిత సోదరులార..
కూటికి దూరం, పేటకు దూరం
బతుకె గోరంరా! మన బతుకె గోరంరా ॥ఏలే॥

చరణం-1 నిన్న మొన్న నిజామాబాదులో
మానబంగమటరా
చెంబురులోని చెల్లెలబట్టి

చెరిచినాడు గవరా
కంచికచెర్లలో కోటీసును
కట్టేసి కాల్చి
స్వాతంత్ర భారతదేశం బంటు
రాసుక తిరిగేరు ॥ఎలే॥

చరణం-2 హత్యలు జరుగని రోజేలేదు
వినరా హరిజనుడా!
ని చెల్లెల చెరుచని
క్షణమెలేదు
కనరా సోదరుడా ॥ఏలే॥

చరణం-3 కాలే కడుపులు
కూలే గుడిసెలు
ఎట్టి సాకిరి, చెప్పుదెబ్బలు
బాంచెను బతుకులురా
వెలివేసిన దళితుల బతుకులురా ॥ఏలే॥

చరణం-4 గుడిసెల పుట్టి
గుడిసెల పెరిగి
గుడిసెను మరిశేరు
అంతో ఇంతో చదువునేర్చి
గొప్పవనుకోకు
దీపం చుట్టూపురుగుల్లాగ
బతుకును ఈడ్చేరు ॥ఏలే॥త

10. గర్జించుడి! గర్జించుడి (1973)

పల్లవి : గర్జించుడి! గర్జించుడి
దళిత జాతి చిరుతలార
పంజవిప్పి కండ్లలోన
చండ్ర నిప్పులను చెరుగుడి ॥గర్జిం॥

చరణం-1 కుల మతాల కూలదోసి
వర్గాలను రూపుమాపి
సమ సమాజ స్థాపనకై
నడుంకట్టి నడువండి ॥గర్జిం॥

చరణం-2 దళితులార దీనులార
దగా పడిన తమ్ములార
రక్తార్పణ చేయండి
హక్కులను పొందండి ॥గర్జిం॥

చరణం-3 తరతరాల దోపిడీలో
దగాపడిన దీనులార
ఎదురుబడి నిలువండి
కడ విజయం మనదండి ॥గర్జిం॥

చరణం-4 వడ్డిమీద వడ్డిలాగి
మిద్దె మేడ గట్టి కొన్ని
దోపిడీ దుర్మార్గలను
తరిమి తరిమికొట్టండి ॥గర్జిం॥
బందనాలు తెంచుకొను
బందూకుల వందుకొని

సమర శంఖమూదిండు
ఉద్యమ నేల బాలుడు ॥గర్జిం॥

చరణం-5 అదిగో అటు చూడు
నక్సల్ బరి సూరిడు
ఇదిగో ఇటు చూడు
శ్రీకాకుల గిరిజనుడు
భూమి భుక్తి ముక్తి కొరకు
విప్లవించినాడుచూడు ॥గర్జిం॥

చరణం-6 మేకలవలె బ్రతుకవద్దు
మేదుగుతనమొద్దు
మేకలనే బలిస్తారు
పులులనెవ్వడివ్వడు ॥గర్జిం॥

11. నల్లగొండ! నల్లగొండ! నల్లగొండ (1973)

పల్లవి : నల్లగొండ! నల్లగొండ! నల్లగొండ!
అబ్బా దీనిపేరింటే సర్కారుకే గుండె దడ ॥నల్ల॥

చరణం-1 బురుజులన్ని పగులగొట్టి
భూస్వాముల గోరికట్టి
సుత్తె కొడువలి జెండా
పైకెత్తివదీ కొండ ॥నల్ల॥

చరణం-2 ఇంటింట ప్రతి ఇంట
ఒక్కొక్కడు వీరుడంట

రజాకార్ల నాజీలన్ను
తరిమి తరిమికొట్టిరట ॥నల్ల॥
బాంచెనంటు బ్రతుకమని
బానిసలుగా వుండమని
తండలు తండాలుగా కలిసి
దండులోన జేరిరంట ॥నల్ల॥

చరణం-3 ఆరువేల మంది స్త్రీలు
అవమానం పాలైతే
శీలమే చెరచబడి
శిలలుగామారిపోతే
అశీలలే ఆయుధమై దోపిడీ తల నరికేరంట ॥నల్ల॥

చరణం-4 సోలిపేట కొండమీద
ఎర్రజెండ ఎగిరిందట
దురశపల్లి గుట్టల్లో
శత్రు నెదురుకున్నారట
సూర్యాపేట చుట్టుముట్టి
ఎర్ర సేన బారులంట
గొలుకొండ నవాబును గద్దెదించినారంట ॥నల్ల॥

చరణం-5 ఆరనిదీ పోరాటము
ఆగనిదీ ఆరాటము
తెలంగాణ పల్లెల్లో
ప్రజ్వరిల్లుతుంది
ఈ దోపిడీని కూల్చి
సమతను సాధిస్తుంది ॥నల్ల॥

12. ఏమి జెప్పుమో కామ్రేడా ! (1975)

పల్లవి : ఏమి జెప్పుమో కామ్రేడా!
ఎంతని జెప్పిము మా బాద ॥ఏమి॥

చరణం-1 కాకి బట్టలోల్లు
ఉక్కుటోపిలోల్లు
ఒక్కుమ్మడిగ వచ్చి
గూడెము మీద వడి
చుట్టుముట్టినారు చుట్టేసినారు
చెడబడా తాగిండ్రు
తూలుతున్నారయ్య
మాట దేశలేదు
మనిషి మనిషిగ లేరు ॥ఏమి॥

చరణం-2 గలుమ తడుకలు దన్ని
గుడిశెల్లి జొరబడిరి
బొకే బొంతలన్ని
తన్ని పారేసిండ్రు
పోయిదాక వచ్చిండ్రు
పొంచి చూసిండ్రు
కాగు కడువలన్ని
పగుల దన్నిండ్రయ్య
మోచేతులు ఇరుగ
మోకాళ్ళు బలుగ
గుబ్బలచ్చెతల్లు
గుద్దినారయ్య
కామిరేడ్ల జాడ చెప్పమని కొట్టిండ్రు ॥ఏమి॥

చరణం-3 పడుసు పిల్లివట్టి
చెంపలాయగొట్టి
కామదాహం దీర
కౌగిలించుకొని
చేతికిందినోళ్ల
చెరిచి పారేసిండ్రు ॥ఏమి॥

చరణం-4 కోడిపుంజెదని
కన్నెర్ర జేసిండ్రు
ఇప్ప పూల సార
దెవ్మని తిట్టిండ్రు
పట్టు పాలు రోజు తాగినారయ్య
తెనెతుట్టెల్నికాజేసిపోయిండ్రు ॥ఏమి॥

చరణం-5 పూటపూటకు మీకు
తిండిబెడుతున్నామని
ఆపదకు సాపదకు
ఆదుకుంటున్నమని
కమ్యూనిస్టులి మీరు
కాపాడుతున్నరని
ఉడుకుడుకు దుబ్బల్లా
దొర్లించి కొట్టిండ్రు
సిగరెటు ముక్కలతో
పెయ్యంత కాల్చిండ్రు
గుండుసూదులు వట్టి
గొల్లల్లో గుచ్చిండ్రు
చిత్రహింసలి పాలు జేసినారయ్య ॥ఏమి॥

చరణం-6 సావయిన బతుకైన
ఎదురొడ్డి నిలువాలి
మన పాలిటన్నల్లి
కాపాడుకొవాలి
తల్లి కడుపులోకి
మల్లి బోలేమని
గూడెమంతేకమయి నిలిసిండ్రు కామ్రేడా
మీ రాకకై చూస్తుండ్రు మా వాడ ॥ఏమి॥

చరణం-7 మా బతుకు మారేటి
మార్గమేదో జెప్పు
ఏమి తెలియని మాకు
మాకళ్ళనే విప్పు
నీవు జూపిన దారి కామ్రేడా
మేమంత నడిసేము మావాడా
కత్తులే ఎత్తేము
కడదాకాపోరేము
బెబ్బులొచ్చినగాని
జబ్బనే జరిచేము
ఎలుగుబంటునైన
ఎదిరించి కొట్టెము
సమతా రాజ్యం కొరకు
పాణమైనిచ్చెము
భయమంటె మాకేమో కామ్రేడా
తెలియనే తెలియదు మావాడా ॥ఏమి॥

13. నల్లగొండ జిల్లా! (1973)

పల్లవి : నల్లగొండ జిల్లా
విప్లవాల కిల్లా
ఎర్రెర్రని జెండా
ఏగురాలి మళ్లి మళ్లా ॥నల్లగొండ॥

చరణం-1 భూర్జువాలు బెదురా
భూస్వాములంత అదుర
రివిజినిస్టులంతా
నీట మునిగిపోగా
కొండలన్ని ఎరుపు
ఎక్కాలి మళ్లి మళ్లా ॥నల్లగొండ॥

కాంగిరేసు అదుర
పోలీసు గుండె చెదుర
ఢిల్లి కోటంత గల్లంతైపోగ
కదులాలి ఎర్రదండు
మళ్లొక్క సారి ముందు ॥నల్లగొండ॥

చరణం-2 బందూకు బట్టుకోని
బరిశేల నందుకొని
నైజాము గద్దె దింపి
ఆంగ్రేసును దరిమేసిన
అన్నల్లార మీరు
నడువాలి మళ్లి నేడు ॥నల్లగొండ॥

చరణం-3 మార్క్సిజం వుంది
లెనినిజం వుంది
మావో మాటుంది
ఒక మంచి బాటుంది
ఆ బాటలోన బోతె
విమోచన మనకుంది ॥నల్లగొండ॥

14. విద్యార్థులే (1974)

పల్లవి : విద్యార్థులే! విద్యార్థులే
నవయుగ నిర్మాతలు
విద్యార్థులే! విద్యార్థులే
సమతా సమద్వేయులు ॥విద్యార్థు॥

చరణం-1 చిరునవ్వుతో కష్టాలను
ఎదురుకొని నిలిచేటోళ్లు
ఆశయాల సాధనకై
అశువులొడ్డి నడిచెటోళ్లు ॥విద్యార్థు॥

చరణం-2 అధికపీజు డునేషన్లు
అధికధరలకు అవినీతికి
నిరసనగా నిలిసేటోళ్లు
పోరాటం పలిపేటోళ్ళు ॥విద్యార్థు॥

చరణం-3 ఇన్నాళ్ళుగ ఇన్నేండ్లుగా
సాగినట్టి దోపిడీలు
చెల్లివింక చెల్లవని
చేతులెత్తి సాటెటోళ్లు ॥విద్యార్థు॥

చరణం-4 బానిసత్వపు చదువులు
వద్దు మాకు వద్దని
దేశాన్ని ఉద్ధరించే
చదువు మాకు కావాలని
బిగిపిడికిలి ఎత్తినోళ్ళు ॥విద్యార్థి॥

చరణం-5 తూటాలు లాటీలు
ఉద్యమాల నాపలేవు
చెరసాలలు ఉరికొయ్యలు
పోరాటాము నాపలేవు ॥విద్యార్థి॥

15. తుపాను (1977)

పల్లవి : ఉప్పెనతుపాను దీనుల్లార
ఉరుమండి మీరు మెరువండి
ఉత్తర్వులతో సంప్రదింపులతో
ప్రభుత్వము దిగిరాదండి ॥ఉప్పెన॥

చరణం-1 భుజం భుజం కలుపండి
కదం కదం తొక్కండి
దిక్కులన్ని దద్దరిల్లగ
నినాదాలను చేయండి ॥ఉప్పెన॥

చరణం-2 ఇల్లు పిల్లి పాడి పశువు
వరదల పాలై పోయె
ఊర్లకు ఊర్లు ఉప్పెన పాలై
వల్లకాడులా మారే ॥ఉప్పెన॥

చరణం-3 మహిళలు పిల్లలు
పెద్దలు యువకులు
ముసలి ముతుకా
ప్రజాశక్తినే చాటండి ॥ఉప్పెన॥

చరణం-4 పోరాటము మన మార్గం
అదే మనకు తుది విజయం
అంతిమ విజయం పొందే వరకు
పోరాడండి, పోరాడండి ॥ఉప్పెన॥

(కృష్ణా జిల్లా దివి తాలూకాలో వచ్చిన ఉప్పెన తుపాను బాధితులకు సహాయపడేందుకు వెళ్ళినప్పుడు వ్రాసిన పాట)

16. ఇగ ఎగబడుదామురో (1978)

పల్లవి : యిగ ఎగబడుదామురో- ఎములిడ రాజన్న
యిగ కలెబడుదామురో- ఏములిడ రాజన్న ॥ఇగ॥

చరణం-1 శేనువాయె శెలుకవాయె- ఇల్లువాయె మల్లువాయె
తన్నుడాయె గుద్దుడాయె- ముట్టుడాని కొట్టుడాయె
ఒకటై పోదామురో- ఏములిడ రాజన్న ॥ఇగ॥

చరణం-2 అంకమ్మకట్ట కింది- కమ్మంత కోసుకొచ్చి
నార జీరి నాన వెట్టి- తాల్లా తనుగులు నెత్తే
తాలు తప్పలు గొలిసి- తిప్పల వెటిండ్రు దొరలు ॥ఇగ॥

చరణం-3 దుక్కిదున్నిమోట గొట్టి- సాలు సాలు నీళ్ళు గడితే
విగవిగ మనిమక్క పేరడి - నిలివడెత్తుపెరిగిపాయె
ముత్యాల సాల్లువోసి - మూరడేసికంకి వెట్టే
ఆకలయి మక్కకంకి - యిరుసుకొని కాల్చుకుంటె
మక్క కంకిపోయెనని - అవ్వ నక్క దిట్టె దొర ॥ఇగ॥

చరణం-4 పట్నపు దొరలొత్తరంటె - పట్ట భూములిత్తరంటె
పనిజేడి ఆ పాద్దంత- పదామడ నడిసిపోయి
కోతి కోతి దండాలు - చేతులెత్తి మొక్కంగ
పట్టమని పట్టాభూమి- కాయితాలు సేతికిచ్చె
పట్ట భూమి పాడుగాను- పశుల గడ్డి మెలువదండ్లె ॥ఇగ॥

చరణం-5 పెండ్లికెదిగినా బిడ్డ - ఇంటి మీద వున్నదంటె
ముప్పుతిప్పులు వెట్టి- మూడుమార్లు అప్పిచ్చి
ఏకురం మక్కలుపెరడుకు దస్తవేజు రాసుకొని
ఏలిముద్ర వేసుకొని- ఇల్లు ముంచినారు దొరలు ॥ఇగ॥

చరణం-6 పుడితొక్కటి - సత్తె రెండు - పోతెవోనిపాణాలు
కంట్లె వడ్డ బంజెర్లను- మంట్లెవోయిన విడువద్దు
పల్లెల్లో భూస్వాములె -దొరతనాలు సాగొద్దు
కులం లేని మతం లేని కూలి రాజ్య మచ్చెవరకు
నిలిసి పోరుదామురో- ఎములడ రాజన్న ॥ఇగ॥

చరణం-7 సంఘపోల్లె జెండుంది- అన్నగాల్లె అండుంది
కలిసి నిలసి పోరాడితే రైతు కూలీ రాజ్యముంది
యిగ కలె బడుదామురో ఏములడ రాజన్న
యిగ పగ బడుదామరో ఏములడ రాజన్న ॥ఇగ॥

17. నిరుపేదలు (1979)

పల్లవి : పేదలు నిరుపేదలు
రేయిపగలు శెముడొడిపె శ్రమజీవులు
ఆ శ్రమ ఫలితం నోచుకోని మూగజీవులు ॥పేదలు॥

చరణం-1 ఎండ్లల్లో వాన్నల్లో
వరుదల్లో బురదల్లో
మురికి నీటి వాడల్లో
పడిపోయిన గోడలు
నిరుపేదల వాడలు ॥పేదలు॥

చరణం-2 కులమతాల అడ్డుగోడ జైల్లల్లో
ఆచారపు వలలో
మూడ నమ్మకాల అడవిలో
అక్షరాలు మొకమెరుగని
అజ్ఞానపు బ్రతుకులు ॥పేదలు॥

చరణం-3 రాతియుగపురాళ్లల్లో
రాచరికపు కోరల్లో
పురాణాల గాదాల్లో
ఫ్యాక్టరీలో పాలాల్లో
ఎటు చూసినా చమటోడిపె శ్రమజీవులు ॥పేదలు॥

చరణం-4 ఆకలితో అలమటించి
అల్లాడే జీవులు
చీకటి వెలుగుల సయ్యాటల్లో
చితికిన శ్రమజీవులు
ఏ చరితకు అందని మూగజీవులు ॥పేదలు॥

చరణం-5 అజంత ఎల్లోర శిల్పాలను చెక్కి
తాజమహల్ నిర్మాణపు పునాది రాళ్లెత్త
భారత జాతి సంస్కృతిని చాటిన శ్రమజవులు
ఏ కవుల కావ్యాలకు అందని అబాగ్యులు ॥పేదలు॥

18. మా కండలు పిండందే (1982)

పల్లవి : మా కండలు పిండదే
మా గానం పండిందా?
మా చెమటలు చిందందె
పుడమి తల్లి తడిసిందా? ॥మా కం॥

చరణం-1 ఏడి జిలి పెట్రోలుతో
ఎడ్ల బండి నడిసింది?
ఏడి జిలి పెట్రోలుతో
రాటు మోట దిరిగింది?
అడి జిలి ఆ పెట్రోలు
మారక్తమే కాదా? ॥మా కం॥

చరణం-2 ఎండవాన కొర్వందే
పలుగు పార బట్టందే
మట్టితట్టమోయందె
ఆనకట్టలైనవా? ॥మా కం॥

చరణం-3 యంత్రాలను తిప్పందే
ఉత్పత్తులు పెరిగినవా
మా కాళ్ళు చేతులిరుగందే
ఖార్కానాలు నడిచినవా? ॥మా కం॥

చరణం-4 ప్రాణాలను పనం పెట్టి
బొగ్గనిలో దిగనం
యంత్రాల కోరలతో
హోరహోరీ పోరాడినం

ఉత్పత్తులు పెంచినం
దేశానికి పంచినం ॥మా కం॥

చరణం-5 యుగయుగాల దోపిడీలో
పడి నలిగిన కార్మికుల
ఆసియా ఆఫ్రికా బొలివియా బ్రెజిల్,చీలి
ప్రపంచ పీడితులం
చరిత తిరిగి రాస్తున్నాం ॥మా కం॥

19. అమ్మా.. నన్ను క్షమించు (1983)

పల్లవి : అమ్మా... నన్ను క్షమించు
నే తలవంచి నిలుచున్నా
ఓ.... తల్లి నన్ను మన్నించు
నా తప్పు తెలుసుకున్నాను ॥అమ్మా॥

చరణం-1 పలుక బలుపమిచ్చి నన్ను
ప్రజల బడికి పంపినప్పుడు
'ఆ' అంటే ఆకలని
అర్థమూడ తెలుసుకున్న ॥అమ్మా॥

చరణం-2 పాలం గట్టు చెట్టుమీది
పాలపిట్ట పాటలిని
పాల కొరకు పరుగులెత్తె
లేగదూడ పరుగు చూసి
తల్లిలేక తల్లడిల్లే
పసి పాపల ఏడ్పులిని
అక్షరాల అనుమతిలో
జనం పాట రాసుకున్న ॥అమ్మా॥

చరణం-3 దిక్కులేని కుక్క పిల్ల
దీనగాధ చూసినప్పుడు
రాలి పడిన మెతుకాకు
ఆత్మకథలు రాసుకున్న
వురి తాడుకు నేలాడిన
వీరుని చిరునామడిగి
బురదపూలు ఏరుకొని
పూల మాలలల్లుకున్న ॥అమ్మా॥

చరణం-4 పూరిగుడిసె సూరు మీది
వూర పిచుక లొల్లిజూసి
రోటికాడి రోకండ్ల
లయబద్ధల శబ్దమిని
జానపదుల రాగాల
పాటలకు పల్లవి అల్లి
పని నుండి పాట వరకు
పరమార్థం రాసుకున్న ॥అమ్మా॥

చరణం-5 అక్షరమాలపై
అకాంక్షలువిధించి
కుట్ర కేసు బనాయించి
కులుకుతున్న దుండగులు
పెట్టుబడి జైల్లో
నా అక్షరాల బంధించి
ముక్కు చెవులు కోసి
వాటి గొంతు నులుమి చంపుతుండ్రు ॥అమ్మా॥

చరణం-6 సాగేయి సమరంలో
మొదటి వాన్ని కాదు నేను

మొదటి వాన్నికాదు నేను
చివరి వాన్ని కానే కాదు
కొండంత అండ బలం
అమ్మా! నువ్వున్నావని
మొక్కవోని సాహసంతో
ఏటికి ఏదురీదుతున్న ॥అమ్మా॥

20. నా తెలంగాణా (1978)

పల్లవి : నా తెలంగాణా.. నా తెలంగాణా
అనాదిగా అరుణ అరుణ వీరులకిది ఖజానా
నాతెలంగాణా నా వీర తెలంగాణ
నిలువెళ్ళ గాయాల వీణా ॥నా తెలం॥

చరణం-1 దోపిడీతో రాజీపడక
తొడగొట్టిన తెలంగాణా
దొరకొడుకుల పెత్తనాల
మెడలంచిన తెలంగాణా ॥నా తెలం॥

చరణం-2 తట్టిచూడు తెలంగాణా పల్లె పల్లెను
చూపుడు వేలుతో నేటికి
చూపుతుంది దోపిడీ దుర్గాలను
మా గానం మట్టి సాక్షి మండుతుంది తెలంగాణా ॥నా తెలం॥

చరణం-3 కెలికిచూడు అమరజీవి తల్లిగుండెను
చెబుతుంది ఈ దోపిడీ ఆత్మకథలను
అడిగి చూడు అడవి తల్లి ఆవేదనను
తగిలిన తూటాలకు తల్లడిల్లి పోతుంది ॥నా తెలం॥

చరణం-4 కో.. అంటే ఓ... అన్నవి
నల్లగొండ కొండలు
పద పదపద పమ్మన్నవి
ఓరుగల్లు పల్లెలు
ఉన్నాలే రమ్మన్నవి అమ్మ వంటి
అదిలాబాదడవులు ॥నా తెలం॥

చరణం-5 తొలి వీరుడు కొమురయ్యకు
మలి పలుకులు పలుకుతుంది
అమర వీరులాశయంతో
మునుముందుకు ఉరుకుతుంది ॥నా తెలం॥

చరణం-6 తరతరాల ఈ దోపిడీ
సంకెళ్ళను తెంపుకొని
ఉరుకుతుంది ఉరుకుతుంది రైతాంగం
భల్లున తెల్లర నుంది తెలంగాణా తల్లి ॥నా తెలం॥

21. జో.. లాలి....జో.. లాలీ (1994)

పల్లవి : జో... లాలీ..జో... లాలీ
ఓ...హోయి ఓ... హోయి
ఏ జోల పాడాలి నాన్న
నీకు ఏలాలీ పాడాలి కన్నా ॥జోలాలీ॥

చరణం-1రెక్కాడితే డొక్కాడని
కడుపేదను నేను
నిలువ నీడలేని
నిరుపేదను నేను

అమ్మను తేలేను
నాన్నను చూపలేను ॥జోలాలీ

చరణం-2 అమ్మా అని ఏడ్చినా అమ్మా రాదమ్మ
నాన్న అని ఏడ్చినా నాన్న రాడమ్మ
ఏడేడు లోకాల్లో అమ్మా ఏడుందో
కానరాని లోకాల్లో నాన్న ఏడుండో
ఏనాటిదో మన బంధం చిట్టి నాన్న
నీకు అమ్మను నాన్నను నేనేరా చిన్నా జోలాలీ

చరణం-3 అమ్మను తేలేను నాన్నను చూపలేను
లాలపోయన - నీకు జోల పాడన
అమ్మ ముద్ద పెట్టన - నాన్న ముద్ద పెట్టన
బూచోడిని చూపి గోరుముద్దలెట్టన
నువు మారాలు జేత్తే నిన్ను సంకనెత్తుకొన
నా కంటికి కనురెప్పల - నిను కాపాడుకోన ॥జోలాలీ॥

చరణం-4 హోరుగాలి వచ్చింది జడివాన కురిసింది
గుడిశెలోని గుడ్డి దీప మెపుడో ఆరిపోయింది
ఏమున్నది లోకాన నీకు నాకు చిన్నా
మిగిలినవి కన్నీళ్ళు కష్టాలు
ఇవే మనకు మిగిలిన ఆభరణాలు ॥జోలాలీ॥

చరణం 5 నేనసలే అవిటివాన్నే
ఏపాట పాడలేనే
కన్నీటికి కరువు లేని వాన్ని
చీకటి వెలుగుల చదరంగములో
బతుకు పాట పాడనా ॥జోలాలీ॥

22. కొండల్లో కోనల్లో (1984)

పల్లవి : కొండల్లో కోనల్లో
వరుదల్లో బురదల్లో
తరతరాల దోపిడీలో
యుగయుగాల పీడనలో
పడి నలిగిన దీనులు
ఈ గిరిజన వాసులు ॥కొండల్లో॥

చరణం-1 అక్షరాల మొకమెరుగని
మూగజీవులు
అడవినే నమ్ముకున్న
ఆదివాసులు
కల్లకపడమెరుగని
కష్టజీవులు ॥కొండల్లో॥

చరణం-2 చెట్టుగొట్టి పుట్టదవ్వి
పోడేగుసంచేసి
కొమ్మలెక్కి తేనె పట్టి
అడ్డాకుల కోసుకొచ్చి
బట్టపొట్టకెల్లక
బతుకుతున్న జీవులు ॥కొండల్లో॥

చరణం-3 పోడు భూమి గుంజుకొని
పొట్టమీద మట్టి గొట్టి
బతుకు బుగ్గి చేసిండ్రు
అప్పుల వురి తాడును
గిరిజనుడి మెడకేసిరి
నిట్ట నిలువు ముంచిరి ॥కొండల్లో॥

చరణం-4 దండకారణ్యపు గుండెల్లో
మేగుతుంది నగారా
గంగనుండి ఓల్గా వరకు
సాగిన మహాప్రస్థానం
ఆదివాసిలందరు
సాగించే సమరం
ఇదే ఇదేనోయ్
రక్తక్షరాల చరిత ॥కొండల్లో॥

23. ఉత్తర తెలంగాణ (1996)

పల్లవి : ఉత్తర తెలంగాణా
ఎన్నియల్లో కోరస్
ఉరు ఊరు వోరాడుతుంది ,, ,,
ఈయ్యమెందు తార
అడకయ్య మాడుతుండ్రు ॥ఉత్తర తె॥

చరణం-1 పల్లెవోరాడుతుంది ,, ,,
ఈడ తల్లి వోరాడుతుంది ,, ,,
తల్లి వోరాడుతుంది
ఈడ పిల్ల వోరాడుతుంది ॥ఉత్తర తె॥

చరణం-2 బాంచెనవ్వాలంత
యిడ బరిగిసి నిలిసిండ్రు
కాల్మొక్కుతన్నొళ్లు
యిడకత్తులునురుతుండ్రు ॥ఉత్తర తె॥

చరణం-3 గడ్డి పోసలన్ని
యిడ గడ్డపారలైనయి
వూరవిసికెలని
పోరు జెండలెత్తినాయి ॥ఉత్తర తె॥

చరణం-4 అల్లి విట్టెలన్ని
యిడ లొల్లి జేత్తున్నాయి
తోండ పిల్లజాడు
యిడ తుడంగొడుతుంది ॥ఉత్తర తె॥

చరణం-5 బల్లి పిల్ల కూడ
యిడ బాణాల నెత్తుంది
శెవుల పిల్లి కూడ
యిడ శంకమూదుతుంది ॥ఉత్తర తె॥

చరణం-6 నల్లరేగలల్లా
నాగటి సాలల్లా
ఎగిరే పోరుజెండా
ఎలిసిపోని జెండా ॥ఉత్తర తె॥

చరణం-7 జెండాకే దండమని
యిడ జంగుచేత్తున్నారు
రక్తములుకు సల్లి
యిడ రణము జెత్తున్నారు
పోరాడే అన్నలకు
కున వ్వూరుదండలమ్మ
కొట్లాడే లక్కలకు
పాద పాదాన దండాలు ॥ఉత్తర తె॥

24. సుత్తి కొడవలి (1978)

పల్లవి : సుత్తి కొడవలి
పికాసెపార కటింగు ప్లేరు
అన్నీ శ్రమ జీవులవే
ప్రపంచ పీడిత పేదలవే ॥సుత్తి॥

చరణం-1 నడిచే యంత్రం
తిరిగే చక్రం
ఫ్యాక్టరీలలో పొగ గొట్టాలు
అన్నీ శ్రమ జీవులవే
ప్రపంచ పీడిత పేదలవే ॥సుత్తి॥

చరణం-2 మగ్గం, పగ్గం, పలుగు, రంపం
శ్రామిక శక్తిని చాటి చెప్పేటి
సమస్త శ్రామిక పనిముట్లన్ని
ప్రపంచ పీడితపేదలవే
అన్నీ శ్రమ జీవులవే ॥సుత్తి॥

చరణం-3 సముద్రాలలో తూలుతు తేలుతు
సుడి గుండాలను చేదిస్తు
జల మార్గంలో నడిచే ఓడలు
ఆకాశంలో విహరించే
రకరకాల విమానాలు
మానవశక్తికి ప్రతీకలు
అన్ని శ్రమజీవులవే
ప్రపంచ పీడిత పేదలవే ॥సుత్తి॥

చరణం-4 గాలి వెలుతురు సోకని చీకటి
సొరంగాలలో చొరబడిపోయి
చెమటలు రాల్చి గుట్టలు చీల్చి
సిరిసంపదను రాసులు బోసి
ప్రపంచ కార్మిక పేదలే
సమస్త శ్రామిక జీవులే ॥సుత్తి॥

25. అమ్మా... ఓ అమ్మా (1976)

పల్లవి : అమ్మా... ఓ అమ్మా
నీ కన్న కొడుకు లేడని
కన్నీరు బెట్టకమ్మా ॥అమ్మా॥

చరణం-1 పోరులోన నీలాంటి
అమ్మలున్నరమ్మ
కంటికి కనురెప్పలా
కాపాడు తున్నరమ్మా ॥అమ్మా॥

చరణం-2 గాయపడిన గాయాలకు
పసరుపోసి కట్టుగట్టి
సల్ల గటుక సద్దితెచ్చి
ముద్దకూడు తినిపించి
యుద్ధానికి పంపినట్టి తల్లీ ॥అమ్మా॥

చరణం-3 రెక్కలు తెగిన పక్షులు
భిక్షువులై పడి వున్నవి
రాబందుల గోళ్ళలో
రామ చిలుక చిక్కింది
రాబందుల తలను నరికి
చిలకలరక్షించాలి ॥అమ్మా॥

చరణం-4 శత్రువు నా పసికట్టి
గుడిసె సుట్టు ముట్టినపుడు
వుచ్చుల వురి బిగించి
మాటుగాపి పొంచినప్పుడు
కొంగు సాటు నీడన నను
కాపాడెను పల్లె తల్లి ॥అమ్మా॥

చరణం-5 నీటిలోని చేపలా
జనంలోనే వున్నాను
నా మాతృభూమి రుణం తీర్చ
యుద్ధ భూమిలోనున్న
రేపటి వెలుగుల కోసం
నా బ్రతుకు ధారపోస్తున్నా ॥అమ్మా॥
(ముషీరాబాద్ జైల్లో సిమ్టైస్టీ రోజుల్లో రాజకీయ ఖైదిగా వున్నపుడు రాసిన పాట)

26. శావు కారి... శావుకారి (1992)

పల్లవి : శావుకారి... శావుకారి... శావుకారి
నీ దోపిడంత తెలిసినాది శావుకారి ॥శావుకారి॥
ఉప్పుతోటి తొమ్మిదమ్మి ,,
మా వూరు కూరు దోసినావు ,,
ఉల్లిగడ్డ పాట్టునమ్మి ,,
మా పల్లె నెల్ల దోసినావు ,,
దండెగొట్టి దండెగొట్టి ,,
శాన దండోడివైనావు ,,
సోలెడన్ని నువ్వులిత్తె ,,
నువ్వు సారెడుప్పు పెడితెవయ్య ,,
బండెడుకట్టెలు గొడితె ,,

నువ్వు ఆకు బీడిత్తివయ్య ,,
శేత బాయి దవ్వితే ,,
నువ్వు శేరు నూకలిత్తివయ్య ,,
అద్దపల్ల అడ్లు పెడితే ,,
ఓ.. అంగిపేగిత్తెవయ్య ,,
దోతుల జూడిచ్చి నువ్వు ,,
సూడి ఆవు దూడ కాజేత్తివి ,,
బంక బెల్లమమ్మి నువ్వు ,,
బంగ్లా మీద బంగ్లా గడితివి ,,
ముడ్డికి మేలు దారంతో ,,
మూవుల్లె అడుగు వెడితివయ్య ,,
నూటికి పది వడ్డికిచ్చి ,,
నువ్వు కోటికి పడగెత్తినావు ,,
నాగులని పెచ్చులని ,,
మా నడ్డి విరుగగొడితివయ్య ,,
వూరు దోసి పల్లెదోసి ,,
దొడ్డికి దొరవైపోతివి ,,
జనం తెలుసుకున్నరయ్య ,,
నీ నడ్డి ఇరుగదంతరయ్య ,,
నీ దోపిడీ బుద్ధిమాని ,,
మా జనం తోటి కలిసిరావా ! ,,

27. ఓ పటేలు కొడుక (9.4.96)

పల్లవి ఓ..పటేలయ్యకొడుక
నీ పప్పులుడకవింక
ప్రాణాలు వోతే మానే
పోరాడి తీరుతామ ॥ఓ పటేల॥

చరణం-1 పటేలోని కాళ్ళ కింద - చెప్పులోలే నలిగినోడ
దొరోని గడిలోన ఎట్టిజేసి బతికినోడ
అయ్యా జేసినప్పు కింద చెప్పుదెబ్బలు దిన్నోడా
అరె... బాసజేసిబల్లెమెత్తి - దొరకొడుకుల దరిమికొట్టు ॥ఓ పటేల॥

చరణం-2 భూములన్ని దొసుకొని- బినామిల లెక్కరాసి
కుక్క పేరు మీదింత- నక్క పేరు మీదింత
కడుపులున్నాని పేర కాటికెళ్ళినోని పేర
భూములన్ని కబ్జాచేసి బడాచోర్లు బలిసిండ్రు ॥ఓ పటేల॥

చరణం-3 చేను సుట్టు కంచె పెట్టి మంచె మీద కావలుండి
కంటికి రెప్పెయ్యకుంట పంట శేను వెంచుకుంటె
నాగులని పెచ్చులని పంట రాశి దోసుకొని
నోటికాడ బుక్కదీసి నోట్లె మన్నుగొట్టినారు ॥ఓ పటేల॥

చరణం-4 పత్తి సేను పంటదీసి ఏకు ఏకు వడికినాము
పట్టుబట్టనేసి పెడితే - కట్టుకొని కులికితివి
సినిగినసింపులో మాసెల్ల మానాలు జూస్తే
శివమెత్తిన ఆశెల్లెలు శివతాండవమాడుతుండ్రు ॥ఓ పటేల॥

చరణం-5 శెమట సుక్కలు దోసుకున్నావు- నెత్తురోటు గుద్దుకున్నవ్
పల్లెమీద నీ పట్టు- అసెంబ్లీనీవోని పట్టు
ఢిల్లి కోటలో మీ వోడే మీ మొగడు అమెరికోడె
మీ వల్గురు గుది బండయ్య - రైతుగుండెను పిండుతుండు
చట్టసభలో జెప్పుతున - మీ సట్టమంత ఒక్కటేర ॥ఓ పటేల॥

చరణం-6 గండు చీమల దండు గుడుతం- కండ కండ కొరికి తింటం
ఆవుల మందై వస్తాది- కుమ్మి కుమ్మి సంపుతాము

కోడిపుంజులై వస్తం - కత్తుల కోలాటమాడుతాము
మా పల్లె మేమే ఏలుకుంటమురో పటేలు కొడుక
మా తండమెమే ఏలుకుంటమురో ॥ఓ పటేల॥

28. కారెనుక కారు(1972)

పల్లవి : కారెనుక కారు
పదహారు కార్లు కొడుకో
ఏ కార్ల వోతవుకొడుకో
నా కొడుక సర్కారోడ
నాజీల మించినారో
నా కొడుక సర్కారోడా ॥కారెను॥

చరణం-1 సుట్టువుట్టు పోలీసోల్లు
నట్టనడుమ వైరు లేసు
అంపాల కారుమీద
జంపాల లూగు కుంట
బయిలెల్లి నావు కొడుకో
నా కొడుక సర్కారోడా ॥కారెను॥

చరణం-2 భూమంత దోసుకుని
నీ కబ్జరాసుకోని
గుండగాళ్ళ నెగవెట్టి
గూడాలు కాల్చి కూల్చి
మా బతుకు బుగ్గి చేసి
ఊరేగుతావా కొడుకా ॥కారెను॥

చరణం-3 రైతాంగ వీరులాను
కట్టేసి కాల్చినోడ
గెరిల్లా వనితలను
నిలవెట్టి సంపినోడ
ఒట్టేసి చెపుతున్నం
గిరేసి సంపుతంరా! ॥కొరెను॥

చరణం-4 కారపు నీళ్ళు తెచ్చి
కండ్లల్ల జల్లితేను
ఎండిన మిరపకాయ
గడ్డాములల్లవెట్టి
పొగ బాంబు పెడితె కొడకా
నీ సేన వారి పాయె ॥కొరెనుక॥

చరణం-5 సుట్టుముట్టు తెలంగాణా
నట్టనడుమ హైదరాబాద్
నువ్వుండే బంజరాయిలు
బంజరీయిలు గుట్టలల్లో
పండేసి తొక్కుతాంరా ॥కొరెనుక॥

29. నీ పాటకు పల్లవి పాడుతాం (1993)

పల్లవి : నీ కన్నీరు నా కన్నీరు
కలిగినోనికి పన్నీరంటివి
నువ్వు కన్న కలలు ఏమైపోయె-సాహన్న
వీకునిండు మారేళ్ళపుడేనిండెన - వెంకన్నా ॥నీ కన్న॥

చరణం-1 జమ్మికుంట కాలేజీలో
దోపిడీ దొంగల దరిమినవంట
కష్టజీవుల రాజ్యం కోసం సాహన్న
నీవు చేయని సాహసమెమున్నదిర వెంకన్న ॥నీ కన్నీ॥

చరణం-2 కన్నీళ్ళకు కర్తవ్యం నేర్పి
పోరులోన దూకినవన్నా
ఏటికే ఏదురీదవన్నా-సాహన్న
నీ జీవితమన్నిగాయలన్న వెంకన్న ॥నీ కన్నీ॥

చరణం-3 ఆదిలాబాదు ఆదివాసుల
ఆకలి కేకలు ఆలకించావు
కలమెత్తి గళమెత్తావన్న సాహన్న
నీకు దండకారణ్యపు దండాలన్న వెంకన్న ॥నీ కన్నీ॥

చరణం-4 బందికానలోన బందివై
జైలుకే చిరునవ్వును నేర్పి
సాహసంతో సాగిపోరాడిన -సాహన్న
నీ సాహసానికి జోహార్లన్న వెంకన్న ॥నీ కన్నీ॥

చరణం-5 నిన్నగాక మొన్ననే గద
ఓరుగల్లు దరకమేసభలో
కలిసి తిరిగిన తీరే మాయె -సాహన్న
నన్నొంటిగాన్ని జేసినావన్నా వెంకన్న ॥నీ కన్నీ॥

చరణం-6 నీవుజూపిన బాటలోనే
దళిత సాహితి జెండా నెత్తాము
నీ బాటలోనే సాగుతమన్న సాహన్న
నీ పాటకు పల్లవి పాడుతమన్న వెంకన్న ॥నీ కన్నీ॥

30. అవ్వా! నేనేగలేనే(1993)

పల్లవి : అవ్వా! నేనేగలేనే
ఈ సంసారం! పాడుగాను
అయ్యో! నేనీదలేనే
ఈ సంసారం కాలిపోను ॥అవ్వా॥

చరణం-1 తాల్లిల్లి తాగుతడు
తంగేళ్ల పార్సతడు
ఏద్దో లేదింటాడు
మెద్దో లేవంటాడు
ఏడుల్ల పాద్వుకే
ఏడున్న వంటాడు ॥అవ్వా॥

చరణం-2 ఈసమనక పాయె
గాసమనక పాయె
ఇటు వున్న కట్టెపుల్లి
అటు వెట్టపాయె
రాగికొత్త నన్న
రాబడి లేపాయె ॥అవ్వా॥

చరణం-3 ఆకులాడుడాయె
పోకలు దినుడాయె
గడియ గడియకొక్క సుట్ట బీడీ దాగి
గుట్కాలు మింగుడాయె
హోటల్లి దింటాడు
చావిట్ల వంటాటడు ॥అవ్వా॥

31. ఓ ప్రధాన మంత్రయ్య (1996)

పల్లవి : ఓ ప్రధాన మంత్రియ్యా ఇక సాలువెల్లవయ్య
నీ పప్పులుడుకవయ్య
మా పరువుదీయకయ్య
కుండపోతే వాయోగాని కుక్కబుద్ధి తెలిసెనయ్య ॥ఓ ప్రధాన॥

చరణం-1 సందుల్లో సడేమియ్య - హర్షదుమెహతేంది
మిత్రగాడో తంత్రగాడో- చంద్రసామి సంగతేంది
జైను డైరీ కేసుల్లో జేబు దొంగలెందరు
బోఫోర్స్ కేసులన్ని బోగసేనంటవా
హవాలా కేసుల్లో- దివాలా తీసినోడ
దమ్ముంటే రొమ్ము జరిపి జనం ముందు రుజువు జెయ్యి ॥ఓ ప్రధాన॥

చరణం-2 టెలికాం కేసుల్లో తేలెవ్వని కుట్టింది
చక్కర కుంభకోణంలో లక్షలెవడు మింగిండు
శేరు మార్కెటులోన నిలువు దోపిడెవడు జేసె
బొంబాయి కేసుల్లో భాగసాములెందరు?
స్కాం ఏనుక స్కాంవచ్చి హం పట్టు జెయ్యలేద
కొంగలు దొక్కిన మడోలె- భారతభూమిలో దొంగలేంది ॥ఓ ప్రధాన॥

చరణం-3 రాష్ట్రంలో గ్రైనేటు - రంగురాళ్ళ దొంగలెవరు
ప్రయివేటు కాలేజీల పర్మిట్లెవడు ఇచ్చిండు
మెడికల్ కాలేజీలో- సీటు కెంతారేటు?
జమ ఎంత ఖర్చెంత? - నీకు మిగ్గింది ఎంత?
అందరూ శాఖహారులే- రొయ్యలమ్ములెడవోయ్
నవాలిడిసి అడుగుతున్న జవాబుంటే చెప్పండ్రీ ॥ఓ ప్రధాన॥

చరణం-4 వరుద మీద వరుదలచ్చి - కుంటలు చెర్లు తెగితే
ఇల్లు ఇడువాటుపోయి తెలుగు రైతు గొల్లు మంటె
మరమ్మతుల కోసమని- రాష్ట్రం నిధులడిగితే
ఢిల్లి సుట్టు దింపుకొని సిల్లిగవ్వ లేదంటివి
ముండగాసమిచ్చి - మొండిచెయ్యి జూపెడితివి ॥ఓ ప్రధాన॥

చరణం-5 ఉల్లిగడ్డ కూరగాయ - ధరలెందుకు పెరిగినయి ?
అణుబాంబుల - ప్రయోగాని అయిన ఖర్చెంత ?
రామాలయము గుడికి - పూజకెపుడు రమ్మంటవు ?
తమిళక్క కారకిళ్ళి - సున్నమెక్కువయిందా ? ॥ఓ ప్రధాన॥

32. డబ్బులున్నవెల్లా ! (1979)

పల్లవి : మేడలున్నవెల్లా
ఓ మిద్దెలున్నవెల్లా
సోకులున్నవెల్లా
సామ్మలున్నవెల్లా
మీ కల్లబొల్లి మాటలింక సెల్లవోయమ్మ
సిల్లిగవ్వ కీడ సరిపడవు వెళళ్ళు వెళ్లమ్మ ॥డబ్బు॥

చరణం-1 కాలుకు ముల్లానకు కంట
కార్లల్లో తిరుగుతావు
ఏసి రూములో పెరిగి
ఎర్రబుర్రగున్నావు
ఆకలి కేగుల కేకలు
అమ్మో.. నాకేమెరుక ॥డబ్బు॥

చరణం-2 ర్యాగింగు పేరుతోటి
విద్యార్థుల సంపుతారు

ఎనుగబడ్డ జాతోల్లను
ఎగతాళి సేస్తుంటరు
కాలేజిలో కాలుమోపి
కల్లోలం సృష్టిస్తరు ॥డబ్బు॥

చరణం-3 పొట్టజీరి జూసిన
అక్షరము ముక్క రాదు
డొనేషన్లు గట్టి
దొడ్డిదారి వత్తారు
ఏకై వచ్చినోళ్ళు
మేకై కూసుంటారు ॥డబ్బు॥

చరణం-4 కన్నతల్లి పుస్తెలమ్మి
కాలేజీ ఫీజు గట్టి
రేయి పగలు బాగాచదివి
గోల్డుమెడలు దెచ్చుకుంటె
మీ పునాదులు కదిలినట్టు
లబోదిబోమంటారు ॥డబ్బు॥

చరణం-5 నూటి కొకడు, కోటి కోకడు
ఎస్సి, ఎస్టి, బిసిలు
ఐఎఎస్ పాసైతే
ఓర్వ లేని గుణం మీది
దళితులందరేకమయ్యి
దండోరాలెత్తున్నరు ॥డబ్బు॥

33. పోరు బాట (1992)

పల్లవి : పోరు బాటల జెండలెత్తండోయ్ మాయన్నలార
పోరు దప్ప దారి లేదండోయ్ - నా తమ్ముళ్లార ॥పోరు॥

చరణం-1 జాగీరు జమిందార్ల కాళ్ళ కింద నలిగినోడ
బాంచెను కాల్మొత్తాని బతుకులెల్ల దీసినోడ
అయ్యా జోసినప్పు కింద చెప్పుదెబ్బలు తిన్నవోడ
పండ్లు పటపట కొరికి లేవండోయ్ దళితుల్లార
బల్లెమెత్తిబాప చేయండ్రో- నా దళితుల్లార ॥పోరు॥

చరణం-2 ఏలుగోసుకున్నరు - ఏలి ముద్ర వేసుకున్నరు
పుట్లకొద్ది పంటరాసులు కొట్టి గుంజుకున్నరు
గొడ్డు గోదను గుంజుకున్నరు - పండు పలము దోసుకున్నరు
బీద సాదల పాట్టగొట్టి మిద్దె మేడలు గట్టుకున్నరు
గద్దెమీదే ఏలుకొండర్రో నా దళితులార
కలిసి కట్టుగ కదిలిరండర్రో నా దళితులార ॥పోరు॥

చరణం-3 రావులు రెడ్డీలు బ్రహలు రాజ్యమేలుతున్నరీడ
వూళ్ళ కూళ్ళను తగులబెట్టి మంటలల్లమనలదోసి
వూరికవుతల పాకలేసి పీకకోసి సంపుతున్నారు
ఈ రెడ్డి రాజుల రాజ్యమద్దండోయ్- నా దళితుల్లారా
దళిత రాజ్యం తెచ్చుకొండయ్యో నా తమ్ముళ్లార ॥పోరు॥

చరణం-4 విన్న జూడు నీరుకొండ- మొన్న జూడు పదిరికుప్పం
నేడు జూడు చుండూరు- అదిగో జూడు దరణికోట
కాళ్ళు గజ్జె గట్టమన్నది దళిత దండోరెగుతున్నది
ఆరె దండులోన జెండాలెత్తండ్రో నా దళితులార
దళం కట్టి రణం జేయండ్రో ... నా తమ్ముళ్లారా ॥పోరు॥

చరణం-5 రోజు రోజుకు సావు కన్న పోరులోన సావు మిన్న
పోతేపో నీ వుంటే వుండని పోత లింగని పాణము
తల్లి కడుపులోకి మళ్ళీ బోయి పుట్టలేమురా
పుడితె ఒక్కటి సత్తె రెండుర్రో నా దళితులారా
సావు కెనుకకు దీయబోకుర్రో - నా తమ్ములారా ॥పోర॥

34. హిందు.. హిందు బందువంటవు

పల్లవి : హిందు హిందు బందువంటవు
బిందు బిందు హిందువంటవు
క్రైస్తవా, ఇస్లాము, బౌద్ధ మూలావాసులెందు బోయిరి ?
హిందు ఏతరులెందు బోయిండ్రోయ్ - ఓ హిందు సోదర
ఇందుమూలంగిన్న విత్తావా ? ఓ బందు సోదర ॥హిందు॥

చరణం-1 సకల శాస్త్రం చదివినాని
ప్రతిభ నాదని పలుకుతున్నవ్
వేద వేదాంగాలు చదివిన
పండితుడినని బొంకుతున్నవ్
బురుక పిట్టల దొరుకవడుతావా ? ఓ పంతులయ్య
నేతగాని నేత నెత్తావా ? ఓ పంతులయ్య
కంసలన్న సేతజేత్తావా ? ఓ పంతులయ్య
మెట్ట పాలముల దుక్కి దున్నేవా ? ఓ పంతులయ్య
జాల పాలముల - జంబు గొడుతావా ? ఓ పంతులయ్య
సకల సంపద సృష్టికర్తలు
జాల సంపద సృష్టికర్తలు
యిగ దళితులంటే ఓప్పుకుంటావా ? ఓ పంతులయ్య ॥హిందు॥

చరణం-2 అంటు ముట్టు మాకు లేదని
పొంకనాలు బొంకుతున్నవ్

అందలున్న నీళ్ళుదెచ్చి
చర్మమంత శుద్ధి జేసి
పాదూక పట్టాభిషేకం
పాదరక్షలు గుట్టినొన్ని
మురికి కాలువ దీసినొన్ని
మల మూత్రాలెత్తినోన్ని
ముట్టుబట్టులుతికినోన్ని
మూతి మీసం దీసివోన్ని
పండరీపుర పాండు రంగని
పెద్ద పూజారి గుండ నితాత్తవా ? ఓ... హిందు సోదర
కుండ బద్దలు కొట్టానంటివా ? ఓ... బందు సోదరు ॥హిందు॥

చరణం-3 శంభుకుని తల నరికినొనివే
చెవుల సీసం బోసినోనివే
బొటిమనేలు కోసి నోనివే
మాటుగాసి బాణమేసి సంపినోనివే
వనిత వలువలు వొలిసినోనివే
స్త్రీలను చెరవట్టివోనివే
సిల్లులు వడ వొడిసి నోనివే
నాలుకలు తెగగోసి నోనివే
సంచుల్లో గుచ్చినోనివే
తుంగభద్ర దొక్కినోనివే
నువ్వు బంధువంటే నమ్ముమంటావా ? ఓ... హిందు సోదర
నన్ను హిందువంటే ఏందుకోయ్ ? ఓ... బందు సోదర ॥హిందు॥

చరణం-4 రామ రామ రామ రామని
రామ జన్మభూమి మాదని
రంకలేసి బొంకుతున్నవు
రథయాత్రలు జేత్తిరి
రక్తపాతం కళ్ళజూత్తిరి
గుళ్ళగోపురమంటిరి
మా వోళ్ళ నుగ్గు జేత్తిరి
నమ్మినాన వొత్తెరో
అవి పుచ్చి బుర్రలాయెనా
ఓట్ల ఓడలో ఒడ్డుకెక్కి
ఓడనెక్కడ తగులవెడితిరి
సాట్ల తొడు వోసినారయ్యో ... ఓ హిందు సోదర
కుక్కల కొట్లాట వెట్టిండ్రు... ఓ బందు సోదర ॥హిందు॥

చరణం-5 నిన్ను గోసిన పాలు రావు
నన్ను గోసిన నీళ్ళు రావు
నిన్ను నన్ను కోసి సూసిన
ఎరుపు రక్తమే తీసి సూడు
పాడుబడ్డ గోపురాళ్ళో
కీచురాళ్ళు ఓరుతున్నాయి
కులం లేని మతం లేని
కూడు గుడ్డ కరువులేని
ఆత్మగౌరవమున్నకాడ
మనిషి మనిషిగ బ్రతికెకాడ
కలిసికట్టుగ ముందుకెళ్ళుదాము ఓ... హిందు సోదర
జాతిగొప్పను చాటిచ్చుదాము... ఓ... బందు సోదర ॥హిందు॥

35. జాలరన్న (1995)

పల్లవి : అన్నా నీకు దండమే
జాలరన్నా నీకు దండమే... ॥అన్నా॥

చరణం-1 కడలితో చెలగాటమాయె
రోజు చస్తూ పుట్టుడమె
బ్రతుకు పోరుతో సమరమాయె
ఎన్నటికి ఎడ తెగనిదాయె ॥అన్నా॥

చరణం-2 సుక్క పొద్దు రాత్రి లేసి
సలిదోబులిదో కడుపు నింపి
ఆలిని సెలవడుగుతావు
కాళ్ళు చేతులు వణికి తడబడ
కడలిలోకి ప్రయాణమైతవ్ ॥అన్నా॥

చరణం-3 రారో పోలిగో... పాలిగ రారాని
ఇరుగు పొరుగును పిలుసుకుంటవు
లంగరు వీగిరేసి కట్టి
పల్లెకింక సెలవు అంటవు
కడలికాళ్ళకు వంగిమొక్కి
హైసో... హైలెస్సా అంటు
కడలిక కడుపులు కెళ్ళి పోతవు ॥అన్నా॥

చరణం-4 హోరుగాలికి ఓడ ఒరిగి
చావు డోలలు ఊగుతుంటే
కళ్ళముందే కన్న బిడ్డలు
పిలిచినట్టి నిపిస్తువుంటే

గుండె చెదురక గూడు చేరగ
ఏటికి ఎదురీదుతావు ॥నీకు॥

చరణం-5 సంధ్యకాలపు సందెవేళ
ఇసుక తిన్నెల మేడలైన
కంటి చూపున్నంతవరకు
ఆలి కడలికి ఎదిరి చూస్తూ
కంట నిన్నుచూడగానే
తాలిబొట్టు మిగిలినాదని
ఆలి ముసి ముసి నవ్వు కుంటది ॥అన్నా॥

చరణం-6 తిమింగలాలను తరిమికొడతవు
కొర చేపల నెదురుకుంటవు
కారు మబ్బుల కమ్ముకొని
సుడిగుండాలెన్నో ఈదుతు
చావుతోనే చెలిమి చేసి
ఏటి గట్టుకు చేరుకుంటవు ॥అన్నా॥

చరణం-7 రెక్కలలుపు సలుపు తెలియక
అలల మీద వలలు విసిరితె
వేటకాని వేట సాగితె
జిమ్మలతో నీ పడవ నిండుతె
నాల్గు కాలముల రాలేనంటు
నవ్వుకుంటు ఒడ్డుకస్తవు ॥అన్నా॥

చరణం-8 నీ కష్ట ఫలితం దోచుకొను
దోపిడీ దళారీగాళ్ళు
కాసుకొని కూసుకొన్నారదిగో

దోపిడోళ్ళను తరిమికొట్టు
యిసుకలోన పాతిపెట్టు
బతుకు జెండానెత్తి పట్టు ॥అన్నా॥

36. కూలి నాలి పేద జనం (1973)

పల్లవి: కూలి నాలి పేద జనం కూడుండాలే
భూమి భుక్తి ముక్తి కొరకు పోరాడాలే ॥కూలి॥

చరణం-1 ఏడబడితె ఆడ మనం ఎదురుబడాలే
దొర కొడుకుల పెత్తనాల తరిమెయ్యలే
ఎట్టి పనులు జెయ్యమని ఎదురుబడాలె ॥కూలి॥

చరణం-2 ఈరన్నొ, సూరన్నొ ముందుంటాడు
ఈరన్నకు సూరన్నకు తోడుండాలె
కంటికి కనురెప్ప తీరు కాపాడాలే ॥కూలి॥

చరణం-3 గడిలున్న గరిసెలన్ని నింపున్న గుమ్మలన్ని
మన రెక్కల కష్టమని తెలుసుకోవాలే
గుమ్మలల్లి గింజలన్ని గుంజుకోవాలే ॥కూలి॥

చరణం-4 కూలినాలి పేదోల్లను కూడగట్టాలే
సంఘపాల్లి జెండ కింద సాగిపోవాలే
బంచరాయి, పారం పోగు దున్నుకోవాలె ॥కూలి॥

చరణం-5 దొరగొడితె దొరదిడితె తిరుగవడాలే
సిన్న పెద్దలొక్కటయి ఎదురుబడాలే
ఉసిల్లపుట్ట తీరు లేసి రావాలె ॥కూలి॥

చరణం-6 మిడుతల దండొలె లేసి బడితె అందుకోవాలె
దోపిడీ దొరగాల్లను సల్లె దాట గొట్టలే
కూలినాలి రాజ్యాన్ని సాధించాలే ॥కూ లి॥

చరణం-7 బంజర్లను దున్నుకుంటె సంఘాలను వెట్టుకుంటె
ప్యారా మిలిటరోల్లు పట్నము పోలీసోలిస్తె
సిన్న పెద్దా లొక్కటయి తిరుగవడాలే
దొర కొడుకుల పెత్తనాల తరిమెయ్యాలె ॥కూ లి॥

37. కూసుంటె కుదరదే . . .

పల్లవి: కూసుంటె కుదరదే తల్లో
కొంగు నడుమ్ముకు సుట్టు చెల్లో
చుండూరు సుట్టూరతల్లో
దండోర లేయమ్మ చెల్లో ॥కూసుంటె॥

చరణం-1 పొంగొచ్చె దుఃఖాన్ని - తల్లో
దిగమింగుకోవాలి - చెల్లో
కారేటి కన్నీరు - తల్లో
కొంగుతో తుడుసుకో చెల్లో ॥కూసుంటె॥

చరణం-2 మంగళసూత్రాలు - తల్లో
మట్టిలోన కలిపిరె - చెల్లో
నొసట కుంకుమ శెదిరె తల్లో
చేతిగాజులు చిట్టె చెల్లో ॥కూసుంటె॥

చరణం-3 ఆలి పిల్లల బాసి తల్లో
నీ ఇంటోడు బోయిండె చెల్లో

సంఘమున్నది మనకు తల్లో
గుండె చెదురబోకు చెల్లో ॥కూసుంటె॥

చరణం-4 దేశమంతజూడు - తల్లో
మూల పల్లెల్లో ఏటుజూడు చెల్లో
గూడాలనే కాల్చి తల్లో
మానభంగాలు జోసిండ్రు చెల్లో ॥కూసుంటె॥

చరణం-5 చుండూరు దుండగులు తల్లో
అగ్రవర్ణపు దొరలు చెల్లో
వేట కత్తుల తోటి తల్లో
వెంటాడి సింపిరే చెల్లో ॥కూసుంటె॥

చరణం-6 ప్రాణాలతో వట్టి తల్లో
గోనెసంచుల్లో గుచ్చిరే చెల్లో
కామాంధులు కలిసి తల్లో
కాముడాడినారే చెల్లో ॥కూసుంటె॥

చరణం-7 పల్లె పల్లె నీకు తల్లో
నిండు అడవి అండగుండె చెల్లో
సంఘ బలముందే తల్లో
కలిసికట్టుగ నడువు చెల్లో కూసుంటె॥

చరణం-8 ఆకు రాయి కొడలి తల్లో
మెత్తంగ నూరుకో చెల్లో
నీ బతుకులో మొలిసిన తల్లో
బ్రహ్మజముడును తెగనరుకే చెల్లో ॥కూసుంటె॥

చరణం-9 కలకత్త కాళివై తల్లో
బెజవాడ కనక దుర్గమ్మవై చెల్లో

చుండూరు దుగడుల తల్లో
పట్టి దండించవమ్మా చెల్లో ॥కూసుంటె॥

38. ఈరిగాడు, పీరిగాడు (1993)

పల్లవి : ఈరిగాడు పీరిగాడు
ఎడ్లగొడ్ల గాసెటోడు
ఎడ్ల గొడ్ల గాసెటోడు
దొడ్లె పెండ తీసేటోడు
ఆ దొడ్డి మాదంటున్నడు
ఆ గొడ్లు మాయంటున్నాడు ॥ఈరిగాడు॥

చరణం-1 చెప్పుతోడు కలుగుట్టినోడు
తోలు తొండము బెట్టినోడు
అంగిపేగులేనోడు ఎట్టి సాకిరి జేసినోడు
అంగి దండం బెట్టినోడు
చేతులెత్తి - మొక్కినోడు
చెప్పుతోడులు కుట్టనన్నడు
చేతులెత్తిమొక్కనన్నాడు ॥ఈరిగాడు॥

చరణం-2 నులుక మంచం వేసినోడు
పలుక బలుపం బట్టినాడు
రాత్రి బడికి బోయినాడు
రాత పూత నేర్చినాడు
ఈ ఊరు మాదంటున్నడు
ఈ వాడ మాదంటున్నాడు ॥ఈరిగాడు॥

చరణం-3 మట్టి తట్టలు మోసినోడు చెత్తకుప్పలనెత్తినోడు
కూలి నాలి చేసినోడు
మురికి కాలువ దీసినోడు
ముట్టు బట్టలుతికినోడు
సకల శ్రామిక జీవులెల్లరు
రాజీరుక మేలు తమనురు
ఈ రాజ్యమే మాదన్నారు ॥ఈరిగాడు॥

39. జనంపాట (1997)

పల్లవి : గుమ్మడోళ్ళ గుడిశెలోన ఓ లచ్చగుమ్మడి
పాట వుట్టిపెరిగిందమ్మో ,,
లచ్చమమ్మకడుపుపండి ,,
జనం పాట వుట్టిందమ్మో ,,
మాలోల్లి వాడలోన ,,
దళిత పాట వుట్టిందమ్మో ,,
మాది గోల్లడీప్పుమీద ,,
పాటదర్వు నేర్పిందమ్మో ,,
కూలన్నకాళ్ళగజ్జెలు ,,
చిటికలేసి ఎగిరిందమ్మో ,,
ఓడ్డరోల్లి సుత్తెమీద ,,
సుతి గలిపి పాడిందమ్మో ,,
సాకలోల్లి సాకీరేవు ,,
సాకి వాడి కదిలిందమ్మో ,,
మంగలోల్లి సేతికత్తి ,,
పాటకు పల్లవి నాడిందమ్మో ,,
కమ్మారోళ్ళకొలిమి నుండి ,,
పాటకు తాళం పాడిందమ్మో ,,

గొల్లకుర్మా గొంగడి బొంత ,,
పాటకు వంత పాడిందమ్మో ,,
పంట పాలాలు దాటి ,,
ప్యాక్టరీల గేటు దాటి ,,
గాలిలో గాలై పోయి ,,
పాట నింగి దాటిందమ్మో ,,
పాటలిన్నదోపిడోళ్ళ ,,
గుండోలల్లో గుబులు వుట్టే ,,
పాటలన్నీ ఈటేలయ్యి ,,
దోపిడోళ్ళకోటకూలే ,,
పాటగొంతు విసుకాలాని ,,
పన్నీనారు పన్నాగాలు ,,
సందెకాలం దాటలేదు ,,
సుక్కాలన్నవొడువలేదు ,,
దుండగూలు మీదపడి ,,
తూటమీద తూట పేల్చిరి ,,
పాలకూల తూటా తగిలి ,,
పాటకుప్పకూలిందమ్మో ,,
హంతకుల తూటా తగిలి ,,
పాట సావ్మసిల్లిందమ్మో ,,
తూటమీద తూటా వేలి ,,
తూట కొవ్మునేలగూలే ,,
గుండెమీద తూట వేలి ,,
డీప్పుసప్పుడాగిందమ్మో ,,
పాత్తకడుపులో తూటా తగిలి ,,
పాటనెత్తురుసిమ్మిందమ్మో ,,
రగుతం మడులో కుప్పకూలి ,,
పాట నిండుతానమాడే ,,

భూమాతా నీళ్ళాడి ,,
పాటను మళ్లిం గన్నాదమ్మో ,,
పెద్దపాణం బోతున్న ,,
ఉన్నపాణం వట్టుకోని ,,
పాటలేసి నిలుసుందమ్మో ,,
అడులేసిన నడిసిందమ్మో ,,
ఊపిరాగిపోతున్న ,,
ఉన్న ఊపిరితోని లేసి ,,
రక్తంకొట్లు గుంటలకెల్లి ,,
పాద్ద పాడుపై పాటపాడిసే ,,
పాటమల్లా వుట్టిందాని ,,
ఎన్నెలమ్మ నవ్విందమ్మో ,,
దళిత జాతుల గుండె నిండి ,,
పల్లె పల్లె నవ్విందమ్మో ,,
లారీలు, తూటాలు ,,
జనం పాట నాపలేవు ,,
బాంయినేట్లు బుల్లెట్లు ,,
పాట పల్లె నాపలేవు ,,
పూటకొక్క పాటవుట్టి ,,
దోపిడోళ్ళ గోరిగడుతై ,,
గుడిశెకొక్క పాటవుట్టి ,,
కోటలన్నీ కూల గొడుతై ,,

40. రాలిన మందరమా

పల్లవి : రాలిన మందరమా నీకు - పాదాభివందనం
ఓరిగిన నెలవంక నీకు - విప్లవాభివందనం ॥రాలిన॥

చరణం-1 శత్రువు నిను చెరబట్టి
చిత్ర హింస లెట్టినా

గుట్టు రట్టు చెయ్యకుండా
గుండెల దిగమింగినావు
చిందిన నీ రక్తాన్ని
చిమ్మెన గొట్టాల నింపి
కాళ్ళ నరికి వీళ్ళ నరికి
కావుడాడుకున్నారు
నీ చావు చూసి వెన్నెలమ్మ
సొమ్మసిల్లి పోయింది
గలగల పారేటి యేరు
వలవల వల యేడ్చింది
అందుకో మాలాల్ సలామ్ - అడివన్నల లాల్ సలామ్
గంజి గటుక లాల్‌సలామ్ - గరీబోళ్ళ లాల్‌సలామ్...॥రాలిన॥

చరణం-2 ఆకలిపేగులు మెలిబడి
అమ్మా అని అరిచినపుడు
నడిరాతిరి వరకీచక
రాక్షసరతిలో నలిగి
రెక్కలు తెగి మైలపడి
మైలురాయివైతివమ్మా
త్యాగానికి జనమనిచ్చి
లోకమిడిచి పోతివమ్మా
రగతం మడుగుల తడిసిన
రహదారి రమణమ్మా
ఏ పూజాకు పనికిరాని
ఎంగిలి నైవేద్యమా
అందుకో మాలాల్ సలామ్-బందూకుల లాల్‌సలామ్
బాయినెట్ల లాల్ సలామ్-పిడిబాకుల లాల్‌సలామ్.... ॥రాలిన॥

చరణం-3 తలల పూలు తురుముకుని
పెళ్ళి చీర కట్టుకుని
తలంబ్రాలు చల్లుకుని
చిటిక నేలు పట్టుకుని
ఏడడుగులు నడవాలని
ఎన్నికలలు కన్నావో
మూడు ముళ్ళు పడకమునుపే
ఏడుకట్లు కట్టుకుని
పాడే పల్లకి నీకు పేద పెళ్ళి కూతురా
కట్టెల చితి పానుపుపై కాలుతున్న వెలుతురా ॥రాలేన॥
(అందుకోమా వందనాలు బందూకుల వందనాలు బాయినేట్ల సెల్యూట్లు)

41. మారింది మారిందని

పల్లవి : మారింది మారిందని - మంతకాని కొడుతున్నవు
ఏ ఊరు మారిందిరో - ఏ పల్లె మారిందిరా
ఏ తండ్రి మారిండురో - ఏ తల్లి మారిందిరా ॥మారింది॥

చరణం-1 ఓ.... అంటేనా... రాని - కోట్ల మంది జనంజూడు
కూడు లేని గూడులేని - అలగజవం బతుకుజూడు
చదువుకున్న కొలువులేని - లక్షలాది జనం జూడు
జనంపేరు జెప్పుకొని - ఖజీనంతకోలి జోసి
లక్షలెవడు మింగిండో - లెక్కలిప్పుడు జెప్పండ్రి ॥మారింది॥

చరణం-2 కులాల కొట్లాటలల్లో - కొట్టుకోని సత్తుంటే
మతం మంటలల్లో మేము - మసిబొగ్గైపోతుంటే
ముసుకక్షలల్లో జూడు - మాతలలు తెగిపడుతే
ఇల్లు యిడువాటువోయి - నిండమునిగి మేముంటే
మాకాడుకాలుతుంటే - సలిమంటలు కాగుతుండ్రు ॥మారింది॥

చరణం-3 మూవూరి లీడరోడు - ఉసరెల్లిరంగులోడు
కాలినడుకనడిసెటోడు - కార్లమీదదిరుగవట్టే
బంజరాహిల్స్‌లో - పాలరాతి మేడ గట్టే
చిట్‌పండులునడిపినోడు - కొట్లకుపడిగెత్తవట్టె
స్విసు, బ్యాంకుల్లో దాసి - అల్లాకే తెలుసునంటివి ॥మూరింది॥

చరణం-4 కడివెడన్ని నీళ్ళకొరకు - కోసెడు దూరం నడుసుడు
సారేడు నూకల కోసం - సాకిల వడి మొక్కుడు
దారిలేని డొంకలేని - పల్లెల్లోబతుకుడు
చెప్పుకుంటేబయిరంగం - చెప్పుకుంటే ఈతరంగం
స్వర్ణభారతమ్మకు - తాకట్టువెట్టుకుంటిరి ॥మూరింది॥

చరణం-5 రాజ్యాంగము మాదేనని - రంకుబొంకు నేర్చినారు
రాజ్యహింసపెంచినారు - రజాకార్లమించినారు
కల్లబొల్లికథలుజెప్పి - కాలమెల్లదీసినారు
జనం కళ్ళు తెరచినారు - నిజం తెలిసినడిసినారు
గుట్టేసి సేప్పుతున్న - సుట్టేసి తంతమురా. ॥మూరింది॥

42. లీడరోడా ! (1998)

పల్లవి : మాకుయేడ.....మాకు యేడ
మాకుయోడ - దొరికినావురో - లీడరోడ
మాకొంపలు - ముంచినావురో - దోపిడోడ ॥మాకు॥

చరణం-1 కానీ...కాననుకుంటే - లీడరోడో
మాపాణానికే ముప్పయితెవి - లీడరోడ.
పోనీ...పాననుకుంటే - లీడరోడో
అసలుకెసరు వెడితివిరో - లీడరోడ

వీరంగూభయిరంగమాయె - లీడరోడో
నీదగుల్‌బాజి తెలిసిపాయె - లీడరోడ ॥మాకు॥

చరణం-2 ఊరికిచ్చిన నిదులు - లీడరోడో
నువ్వుదిగమింగికూసుకుంటువి - లీడరోడ
సర్కారు ఖజీనంత - లీడరోడో
నువ్వు కాజేసికూసుంటివి - లీడోరోడ
గుళ్ళోగోపురాలు దోసి - లీడోరడో
నిండు ముసుగు వేడి తెలివిరా - లీడరోడ ॥మాకు॥

చరణం-3 దొంగనోట్లు చపాయించి - లీడరోడో
కోటి పడిగెత్తినావట - లీడరోడ
స్కామ్‌ములల్లో దోసుకోని - లీడోరోడో
నువ్వు స్వాములల్ల కలిసినవట - లీడరోడ
లంచారవతామొత్తి - లీడరోడో
రాజీరుకపేలుతున్నవుర - లీడరోడా ॥మాకు॥

చరణం-4 దుక్కిదున్నెరైతన్నకు - లీడరోడో
పేతికి పంకెళ్ళేత్తివి - లీడరోడ
బాడరు పోలీసు దింపి - లీడరోడో
మా ఇంట్ల దేపమార్పితివి - లీడరోడ
తల్లి భారతమ్మను - లీడరోడో
తాకట్టువెడితివిరో - లీడరోడ ॥మాకు॥

చరణం-5 పురుగులమందే రైతుకు - లీడరోడో
పరమాన్నమైయిపోయె - లీడరోడ
గిట్టు బాటు దరలులేక - లీడరోడో
పత్తిరైతు సావవట్టె - లీడరోడ

కొనవోతే కొరివాయె - లీడరోడో
అమ్మవోతే అడివాయెర - లీడరోడ ॥మాకు॥

చరణం-6 మీ అబయేండ్ల జమానలో - లీడరోడో
మాకు అంగి ఉంటే లాగు లేదు - లీడరోడా
మాగరేబోళ్ళ దోసుకొని - లీడరోడో
మీ రమీరు గాల్లయిపోతిరి - లీడరోడ
మా జనం కండ్లు తెరిసిండ్రు - లీడరోడో
మిమ్ములని వెట్టి అడుగుతుండ్రు - లీడోరోడా. ॥మాకు॥

43. ఏత్రండర్రొ... ఏత్రండర్రొ

పల్లవి : ఏత్రండర్రొ... ఏత్రండర్రొ.... నాగలెత్రండోర్రొ
దున్నడర్ర....దున్నండర్ర.....దుక్కులు దున్నండో
నాగలెత్తి..... దుక్కులు దున్ని.....విత్తులుసల్లండో ॥ఏత్రండర్ర॥

చరణం-1 వరుణదేవుడు కరుణజూపని
వాగులువంకలు పొంగిపార్లని
కుంటలు చెరువులు తెప్పరిల్లని
ఈ బంజేరు భూములు నీటితో తడువని ॥ఏత్రండర్ర॥

చరణం-2 నల్లరేగడి పొలము మడికట్టుదున్ను
జాలపొలములోన జంబుగొట్టన్న
అద్దమోలే మడిని శుద్ధిజేయన్న
కార్తెల్లిపోతుంది నాట్లేసుకోమన్న
బురుదనీళ్ళ జల్లి హోళాడుకోమన్నా ॥ ఏత్రండర్ర॥

చరణం-3 అమ్మాల్లార ఓ అక్కల్లారా
ప్రొద్దెక్కి పోతంది పాలములోకి రండి
కొంగునడుమునకు జుట్టి - మునుమువట్టండి
మునుమేల్లేదాకనడు మెత్తకండక్క ॥ఏత్తండర్ర।

చరణం-4 కల్లకపటంలేని పల్లెవాసులమన్న
కండలను కరిగించే రైతుబిడ్డలమన్న
మట్టిలో వుట్టినం మట్టిలో పెరిగినం
ఆమట్టినే నమ్మిన మట్టిమనుషులమన్న ॥ఏత్తండర్ర॥

చరణం-5 కొత్తకుండలోన పులుగమండుదాము
పసుపుకుంకుమ జల్లుకుందాము
హోళి పండుగలాడుకుందాము
పంట లింటెకొచ్చె పండుగే జేద్దాము ॥ ఏత్తండర్ర॥

44. ప్రజా కళలు వర్ధిల్లని !

పల్లవి : వర్ధిల్లని! వర్ధిల్లని! ప్రజాకళలు వర్ధిల్లని
కళకోసం, కళకాదని, కళ ప్రజల కోసమని
సాగుతున్న ప్రజాకళలు కలకాలం వర్ధిల్లని. ॥వర్ధిల్లని॥

చరణం-1 తుకతుకమని రక్తముడికి
పలపల మని కాగితే....!
వరాలు చిట్లిపోయి
గుండెపెగలు కక్కుతే....!
జలపాతం హోరుల్లా
పల్లవి పరుగెడు తుంటే....!
పాటెందుకు పుట్టది - కవి నుండి
కవితెందుకు పొంగది - ఈరవి నుండి ॥వర్ధిల్లని॥

చరణం-2 కష్టజీవి కడలి బతుకు
గుండెచప్పుళ్లను వినగలిగి
బ్రతుకు పాఠశాలలోని
అధ్యాయాలను చదివి.....
పాడిపాడి తడి పదాలతో
పల్లెపాటరాయగలిగినందుకే.....
అందుకే తరుగని గని
ప్రజా కవుల పాటలు ॥వర్ధిల్లని॥

చరణం-3 జానపదుల ఏంకిపాట
జాలాదుల ఆలాపన
గిరిజనుల రేలపాట
గంగిరెద్దులాట
దూలాట, కోలాటం
గొల్లకుర్మసుద్దులు
డప్పుల దర్వులు, తప్పెటగూళ్ళు
వీధినాటకాలు మనతోలు బొమ్మలాటలు ॥వర్ధిల్లని॥

45. అందుకోర మేడందుకో (1996)

పల్లవి : అందుకోర కాడందుకో ఈ దుక్కులు దున్నేటందుకు
అందుకోర అరుకందుకో ఈమెరుకలు దున్నేటందుకు ॥అందుకో॥

చరణం-1 పెడిల్ పెడిల్‌మని - పురైలు వలిగిన
జల-జల-జల రవుతం గారిన - పెలపెల బొక్కలిరిగిన
గంపెడు పేగులు భల్లున గూలిన
బొక్కలు బొందలు బ్లోయినగాని
కట్లెవడ్డ బంజర్ల నిడువకు
చేతులవడ్డ ఈ భూమి విడువకు ॥అందుకో॥

చరణం-2 ముల్లుగట్టెను చేతపట్టుకో
బారెడు జోల్పు భుజానేసుకో
అలుపటి దాపటి ఏడ్ల గట్టుకో
కొండ్రలేసి భూమంత దున్నుకో
రాసుల కొద్ది పంటలు దీసుకో ॥అందుకో॥

చరణం-3 అక్కాల్లారా - సెల్లెల్లార
పిల్లలగన్న తల్లుల్లార
ఏన్నాళింకా ? ఏన్నేళ్ళింకా ?
బానిస బతుకలు బతుకుదామని
గోడ్లండ్లెత్తి పోరుజేయనికి
చేతికందిన ఆయుధమందుకో ॥అందుకో॥

చరణం-4 ఓళ్ళో ఓడిశెల రాళ్ళు వోసుకొని
ఆకురాయి గొడ్డండ్లు నూరుకొని
పుట్టకొక్కరు చెట్టుకొక్కరు
నిషానుపెట్టు వుశారుగుండి
దోపిడి దొంగల దొరకొడుకులను
తరిమికొడితే తంగేళ్ళు వట్టరా ॥అందుకో॥

చరణం-5 భూమి కోసమై - భుక్తికోసమై
వీరులెందరో పోరుజేసిరి
పోరు జేసిన వీరులనెల్ల
పేరుపేరున దలుసుకుందము
వీరులు జూపిన పోరుదారిలో
విప్లవ జ్వాలలు వుండుతున్నవి ॥అందుకో॥

46. స్వాగతం ... సుస్వాగతం(1995)

పల్లవి : స్వాగతం... సుస్వాగతం
స్వాగతం... సుస్వాగతం ॥స్వాగతం॥

చరణం-1 వీరులారా స్వాగత
విప్లవ వీరులారా స్వాగతం
అరుణ అరుణ క్రాంతిలో
పోరుబాట వెలుగులో
కదంతొక్కి కదులుతున్న
వీరులారా స్వాగతం
విప్లవ వీరులార స్వాగతం ॥స్వాగతం॥

చరణం-2 పల్లెతల్లి స్వాగతం
పసిపాపల స్వాగతం
పంటచేల స్వాగతం
కష్టజీవి స్వాగతం
మూకడుపేదల స్వాగతం ॥స్వాగతం॥

చరణం-3 హద్దులు సరిహద్దులసలే వద్దని
విశ్వమే సర్వశ్వమని
విశ్వాంతరాలలో
విప్లవాల నడుపుతున్న
వీరులారా స్వాగతం
రేయనక పగలనక
పడుతున్నవి శ్రమలనక
ప్రాణాలను పణం పెట్టి
ప్రజల కొరకు పోరాడే
విప్లవ వీరులార స్వాగతం ॥స్వాగతం॥

చరణం-4 నిరుపేదల కడుపుకొట్టి
కడుపేదల శ్రమను దోసి
విషనాగులు బుసకొట్టె
విషపూరిత లోకంలో
కష్టజీవి అండగా నిలిచినట్టి
వీరులార స్వాగతం ॥స్వాగతం॥

చరణం-5 కొలబద్దలు లేవు
మీ త్యాగాలు కొలువనికి
తూనిక లేలేవు
మీ ఆశయాలు తూచనికి
వెలకట్టగలేము, నెలవంకలారా మీ త్యాగం ॥స్వాగతం॥
పల్లె పల్లె స్వాగతం
పసిపాపల స్వాగతం
పంటచేల స్వాగతం
శ్రమజీవుల స్వాగతం
స్వాగతం... సుస్వాగతం
స్వాగతం... సుస్వాగతం ॥స్వాగతం॥

(విప్లవ వీరులు చిత్రంకోసం వ్రాసిన పాట)

47. ఏటికేపుసంబెట్టి(1995)

పల్లవి : ఏటికేపుసం బెట్టి
ఏయిపుట్లు పండించి
వీన్నడో మెతుకెరుగన్న
నేను గంజిలో మెతుకెరుగరన్న ॥ఏటి॥

చరణం-1 ఏగిలి వారంగ
వీతమెత్తవోంగా

ఏనుంగ జూసిందో
ఏనుగుల్ల కుక్క
కుక్కరుకనె నురుక
నేనురుక కుక్కురుక
వురికి వురికి పడితిరోరన్న
బొక్కబోర్లవడి పోతిగదరన్న ॥ఏటి॥

చరణం-2 ఏతమేసి ఏసి ఏసారినేబోయి
తైతంబలితాగి కునుకు తిద్దామని
నల్లతుమ్మకింద ఏల్లేలుకలవంటె
కాకిరెట్టే సందిరన్న
కాకి పిల్లరెట్టేసిందరన్న
అయ్యో... నాదేటి బయికాయరన్న
నేను బతికుండి పలమెమిరన్న ॥ఏటి॥

చరణం-3 పొట్టకూటికి లేక
పంట కావలిపోతే
వురికురికి ఉరికొచ్చి
ఊరపందులు మోసే
ఏనుకొచ్చిన ఉడుత అయింత మెసింది
చేతికొచ్చిన పంటరన్న
నా నోటికే రాపోయేరన్న
నా నోసటిరా తిట్లుందిర
అయ్యో... నేవెందుబోదురోరన్న ॥ఏటి॥

చరణం-4 వుక్క పెరట్లోన
కుక్క మెరిగిందాని
కోలకట్టె దీసి

కొట్టవోదామంటే - ఓడ్డు తట్టిపడితిరన్న
నా నడ్డిరిగి పోయేగదరన్న
అయ్యో... నాదేటి బతుకాయరన్న
నేను బతికుండి పలమేమిరన్న ॥ఏటి॥

చరణం-5 ఏలేటి మారాజులేమని కొలువాలే
ఏంతజేసిన ఏట్టి బతుకుమారకపోయె
రాజులు వోయిన - రాజ్యాలు మారిన
పేదోనికట్టాలు ఏనాడు దీరలే
ఎంత జెప్పినా పలమెమిరన్న
దున్న పోతు మీదవానరన్న
చేవిటోని చెవిలోనరన్న
శంఖమూదిన సందమోరన్న ॥ఏటి॥

(తెలంగాణాలోని జానపద పాట విన్న తర్వాత ప్రేరణలో 20-12-1995, మద్రాసులో వ్రాసిన పాట)

48. అరణ్యం

పల్లవి : కణ కణ కణ మండుతుంది అరణ్యం
కదంతొక్కి కదలుతుంది జనారణ్యం
అరణ్యం... అరణ్యం... మహారణ్యం
అరణ్యం... అరణ్యం... దండకారణ్యం ॥కణ కణ॥

చరణం-1 తూరుపు యూరపు దేశాల్లో... తోలిపొద్దై పొడిసింది
కలకత్తా కొండల్లో కొసమెరుపై మెరిసింది
శ్రీకాకుళ మడవుల్లో పోరుకు శ్రీకారమంది
సిరిసిల్లా జగిత్యాల - జైత్రయాత్ర చేసింది
రణధీరుడు అల్లూరిని - ముద్దాడిందరణ్యం ॥కణ కణ॥

చరణం-2 విచ్చుకత్తి కుచ్చుకున్న - రక్తం ఏగజిమ్ముతున్న
భయటపడ్డ పేగులను పైపంచతో అది మికట్టి
కత్తుల కోలాటమాడుతుంది - రైతాంగము
శివతాండవమాడుతుంది గెరిల్లాల దళం
శిరములు తెగనరుకుతుందే - దండకారణ్యం ॥కణ కణ॥

చరణం-3 తల్లిలాంటి పల్లెలో - కల్లోలం సృష్టించి
బాడరు పోలీసు దింపి - బతుకులో బాయినేటుదించి
గూడాలకు గూడాలనే - కాల్చి కూల్చేసిన
చెట్లు కట్టేసి కాల్చి - ఎన్‌కౌంటర్ కథలల్లిన
రేపటి సూరునికోసం పురుటి నొప్పిపడుతుందే అరణ్యం ॥కణ కణ॥

చరణం-4 ఆకలి పేగుల కేకలు-నలుదిక్కులు నినదించగ
రోజురోజు వీరులు - నేలకొరిగి పోతున్న
జంకుగొంకులేక సాగుతుందీ అరణ్యం
వర్ధిల్లని వర్ధిల్లని - మహరణ్యం
కలకాలం వర్ధిల్లని జనారాణ్యం

చరణం-5 కనుగుడ్లను పీకినా - కాళ్ళు చెయ్యినరికినా
గూడాలను కాల్చికూల్చి - అగ్గిబుగిచేసినా
చెరసాలలో బంధించి - చిత్రహింసలెట్టిన
అరనిది ఆరాటం - అగనిది పోరాటం
అంతంకాదిది - నేటితో ఆరంభం

49. పేదలు నిరుపేదలు

పల్లవి : పేదలు నిరుపేదలు
రేయిపగలు శమటోడిచె శ్రమ జీవులు
ఆశ్రమ ఫలితం నోచుకోని మూగజీవులు ॥పేదలు॥

చరణం-1 ఎండల్లో వానల్లో
వరుదల్లో బురదల్లో
మురికినీటి వాడల్లో
పడిపోయిన గోడలో
నిరుపేదలు వాడలు ॥పేదలు॥

చరణం-2 కులమతాల అడ్డుగోడ జైళ్ళల్లో
ఆచారపు వలల్లో
మూడ నమ్మకాల అడవిలో
వరకట్నపు పిశాచాల కోరల్లో
నిరుపేదల బ్రతుకులు
కుల్లి, కుమిలి బ్రతుకుతున్న జీవులు
నిర్జీవులు ॥పేదలు॥

చరణం-3 రాతి యుగపు రాళ్లల్లో
రాచరికపు కోరల్లో
పురణాల గాథల్లో
ఫ్యాక్టరీలో పాలాలల్లో
ఏటుచూసిన శెముటడిపే శ్రమజీవులు ॥పేదలు॥

చరణం-4 పాడువడిన బీడుల్లో
మొక్కలు మొలిసెదెప్పుడు
అణగారివ బ్రతుకుల్లో
ఆశలు చిగురించేదెపుడు ?
నిరుపేదల బతుకులు బాగుపడెదెప్పుడో ॥పేదలు॥

50. జోలాలీ... జోలాలీ... జోలాలీ... (1994)

పల్లవి : జోలాలీ... జోలాలీ... జోలాలీ...
జోలాలీ... జోలాలీ... జోలాలీ... ॥జోలాలీ॥

చరణం-1 వెక్కి వెక్కి ఏడ్చిన ఎంత గీపెట్టిన
అమ్మరాదులే, మీ అయ్యారాడులే
ఏ లోకం చేరిండో అమ్మనాన్న
ఏమని చెప్పను చిట్టినాన్న ॥జోలాలీ॥
జోలాలీ.. జోలాలీ.. జోలాలీ... (2)

చరణం-2 నేలకెవ్వరు ? నింగికేవ్వరు అమ్మా నాన్న
గంగాకెవ్వరు ? గాలికెవరు అమ్మా నాన్న
అగ్నికెవ్వరు ? ఆత్మకెవరు అమ్మా నాన్న
నీకు లేరు నాకు లేరు అమ్మా నాన్న
లోకాన ఏందరికో లేరమ్మ అమ్మా నాన్న
జోలాలీ... జోలాలీ... జోలాలీ... (2) ॥జోలాలీ॥

చరణం-3 ఏరు నిదుర పోతుంద
ఊరు నిదరుపోతుంది
అడవి నిదుర పోతుంది
అమ్మా నిదుర పోయింది
ఆ... దేవరమ్మ... ఎపుడో నిదుర పోయింది
నిదురపో తల్లీ... నిదురపో...
జోలాలీ... జోలాలీ... జోలాలీ... (2) ॥జోలాలీ॥

చరణం-4 రెక్కాడితే డొక్కాడని కడుపేదనే
నిలువ నీడకూడలేని నిరుపేదనే

పాలబువ్వ పెట్టలేను
పయిడి గిన్నె పెట్టలేను
బూచోడిని చూపి నిన్ను
బుచ్చగింపలేను
నీకు నేనే అమ్మానను నాన్నను
నీకు నీవే అమ్మవు నాన్నవు ॥జోలాలీ॥

51. కాలుజారిన (1994)

పల్లవి : కాలుజారిన కన్నెపిల్లను
తల్లినీ కాబోతున్న
దారి తప్పిన దీనురాలును
దయతో నాకు దారి జూపరే ॥కాలు॥

చరణం-1 పుట్టబోయె సంటి బిడ్డను
తండ్రి ఏవరని తల్లడిల్లితే
కుంతిదేవి కథలుజెప్పన
కాలు జారిన కన్నె నందువా... ॥కాలు॥

చరణం-2 అష్టదిక్కుల్లారా ఓ అడవి పక్షుల్లారా
పల్లె పట్నాలెల్లి దిరిగి పతీ జాడ తెలుపరా
కొంగు జాపి అడుగుతున్న
పతి బిక్ష బెట్టుమన్న ॥కాలు॥

చరణం-3 మంచిమాట లెన్నో చెబితే
మనుతలెన్నో సుచుకున్న
తాళికట్టి ఏలుకొమ్మని
తనువు వప్పచెప్పుకున్న ॥కాలు॥

చరణం-4 మనువు అడుతానంటే
మనుసు విప్పి ఆడుకున్న
మనసు మీద మచ్చదెచ్చెనా...
ఆ మగ పశువు
బతుకు బుగ్గి జేసి పాయెనా ॥కొలు॥

52. ఓ అడవి తల్లో...

పల్లవి : ఓ ఆడవితల్లో .... ఓ అడవి తల్లో....
గల గల గోదారి నీ నడుము వొడ్డానం ఓ అడవి తల్లి ॥ఓ అడవి॥

చరణం-1 వాగులు వంకలు
ఎత్తైన కొండలు వింతైన పశులు
కొండ శిలువలమ్మ కోటి జీవరాసి
నీ కడుపు నిండా ఓ అడవి తల్లో ॥ఓ అడవి॥

చరణం-2 ఆది మానవుడు నీ కడుపునే పుట్టె
బట్ట బాత కట్టి నాగరికుడైనాడు
ఆది మా తల్లివే ఓ అడివి తల్లో
అందరికి తల్లివే ఓ అడివి తల్లో ॥ఓ అడవి॥

చరణం-3 గిరిజనులు నినుగొలువ
పురజనులు నినుదలువ
కోటి దండాలమ్మ ఓ అడవి తల్లో
మా పూజలందుకో ఓ అడివి తల్లో ॥ఓ అడవి॥

చరణం-4 శరనన్న వారికి కరుణ జూపించావు
రారాజులకు నీవు రక్షనిచ్చావు

మేఘాల కడ్డుపడి వర్షాలనిస్తావు
జీవకోటి బ్రతుకు బాట జూపించావు
తల్లెనుక తల్లివై ఓ అడివి తల్లో
నీ కడుపులో దాసుకో మా అడవి తల్లో ॥ఓ అడవి॥

చరణం-5 తీరొక్క మూలికలు
వింతైన పసరులు
రోగరోగాని వైద్యము నీ చెంత
కరుణతోటి మమ్ము కాపాడవమ్మ ॥ఓ అడవి॥

చరణం-5 చిత్తశుద్ధి లేని స్వార్థపరుడు మనిషి
విన్న నరికేసిండు నీలువున మునిగిండు
అడవి నరికిన మనిషి అజ్ఞానుడామ్మ
కరుణతోమమ్ము నేడు కాపాడువమ్మ ॥ ఓ అడవి॥

53. సంపూర్ణ నిషేధం

పల్లవి : పండుగంటె పండుగో ఇది సంబరాల పండుగ
సంబరాల పండుగ - ఇది ఆడపడుచుల పండుగ
ఆడ పడుచుల పండుగో ఇది పారా బందు పండుగ
పారా బందు ఇది సంపూరణ నిషేధం పండుగ ॥పండు॥

చరణం-1 దూబగుంట అక్కాల - రాయలసీమ చెల్లెల
తెలంగాణా తల్లులా - తెలుగు నాట అంతట
శంఖారావ మూదిన వీరవనిత మహిళల
ఐక్యవేదిక అక్కాల - కలలు పండె మెండుగ
అందుకే . . . ॥పండు॥

చరణం-2 ఆలి తాళి తెంపుకొని తెగ తాగినట్టి తమ్ముళ్ళున్న
పిల్ల జెల్ల కడుపుకట్టి బ్రాంది నిప్పు తాగొనోళ్ళు
పీకల దాకా తాగి పాట్లాటకు దిగినోళ్ళు
సంపూర్ణ నిషేధంతో తోక ముడిసి కూసున్నరు
అందుకే... ॥పండు॥

చరణం-3 గుడిసెల్లొల్లి బతుకుల్లో - గుడ్డి దీపమెలుగాలే
బట్ట పాట్లలేనోళ్ళకు బతుకు బాట జూపాలె
చీకటి బతుకుల్లో - చిరుదీపం వెలుగాలే
ఈ తాగు పాడుగానుమంట గలిసిపోవాలే
అందుకే.... ॥పండు॥

చరణం-3 అన్న మనకు అండగా - రామన్న మనకు ఉండగ
దిగులెందుకె చెల్లెల భయమెందుకు దండగ
పార బందు వెట్టినే సంసారము సగవెట్టినే
మద్య నిషేధం దెచ్చెను బతుకు బాగుజేసెనే
గాంధీజీ కలలు గన్న దేశాన్ని చెత్తనండ్రు
అందుకే.... ॥పండు॥

54. శివసాగరుండా!

పల్లవి : కలమెత్తు గళమెత్తు శివసాగరుండా
కలమెత్తి గళమెత్తి కదనాక కదులోయ్ ॥కలమెత్తు॥

చరణం-1 ఉద్యమాలడవుల్లో పొద్దువైపొడిశావు
మేరిమీ కొండల్లో - మేఘమై ఉరిమావు
కురుపము కొండల్లో - వర్షమై కురిశావు
గుండె జోరిన దండు - వెన్ను తట్టావు ॥కలమెత్తు॥

చరణం-2 విలుకాడు మనవాడే - చెలికాడు మనవాడే
ఉప్పొంగె సాగరుడు - ఎనాడో మనవాడే
ఉప్పెనోలే ఉరికి - వస్తుంది యువతరం
అడ్డుకట్టలువేసి - ఆప నెవ్వడి తరం ॥కలమెత్తు॥

చరణం-3 నీటిలోని చేపకు ఈత నేర్పేదెవ్వడు
ఆటుపోటులు నీకు - ఆట బొమ్మలే కదా ?
ఏటికెదురీదేటి దీర ధైర్యము నీది
గుండె నిబ్బరముతో చుక్కాని చేపట్టు ॥కలమెత్తు॥

చరణం-4 ఉద్యమానేల బాలునోడి చేర్చుకున్నావు
లాలపోసి జోలపాటలెన్నో పాడి
ఉగ్గుపాలు పెట్టి ముద్దు మాటలు నేర్పి
అల్లిపిట్టలతోటి, లోల్లిపుట్టించావు ॥కలమెత్తు॥

చరణం-5 జనం కొరకు నిండు ప్రాణమియ్యాన్నావు
పాటనే పంచ ప్రాణాలుగ పెంచావు
రామ చిలుకలమో రాగాలు నేర్పావు
వాడిపోయిన తీగ - ప్రాణాలు నిలిపావు ॥కలమెత్తు॥

చరణం-6 వల్లరేగలల్లో నాగటి సాల్లల్లో
నిలువెత్తునా కొడుకు నిండు ప్రాణాలిచ్చే
కడుపు కాలిన తల్లి తల్లడిల్లుతుంది
కంట నీరు తుడిచి కడవరకు పోరాడు ॥కలమెత్తు॥

1. ఊరు మనదిరా

చరణం-1 ఊరుమనదిరా! ఈ వాడమనదిరా!
పల్లె మనదిరా! ప్రతి పనికి మనంరా!
సుత్తి మనది! కత్తి మనది
పలుగుమనది! పార మనది
బండి మనదిరా! బండెడ్లు మనయిరా!
దొర యెందుకురో! దొరతనమెందుకురో- నడుమ
దొర యెందుకురో! దొరతనమెందుకురో.... ॥ఊరు॥

చరణం-2 ఆరుక బట్టె మనం! అసెలుక దున్నె మనం
ఈ కంచె కాడ మనం! ఆ మంచె కాడ మనం
ఈ పాడి కాడ మనం! ఆ పశుల కాడ మనం- హోయ్
దొడ్డి కాడమనమే! గడ్డాము కాడ మనమే
దోపిడేందిరో? దొర పోకడేందిరో? నడుమ
దోపిడేందిరో! దొర పోకడేందిరో? ॥ఊరు॥

చరణం-3 మట్టికాడ మనం! ఆయెట్టికాడ మనం
ఇనాటు కాడ మనం! ఆమోట కాడ మనం- హోయ్
కోత కాడ మనమే! మరిమోత కాడ మనమే
దొర ఎందుకురో? దొర జులుమెందుకురో? నడుమ
దొర ఎందుకురో! దొర జులుమెందుకురో... ॥ఊరు॥

చరణం-4 బందుకు బట్టేది మనం! బరువులు మోసేది మనం
సాకిరేవు కాడ మనం! సారెలు దింపేది మనం-హోయ్
సావుకాడ మనమే! సొన్నాయి కాడ మనమే
దొర ఎందుకురో! పెత్తనమెందుకురో-నడుమ
దొర ఎందుకురో! పెత్తనమెందుకురో.... ॥ఊరు॥

చరణం-5 గట్టుమీద దొరోడు! చెట్టులెక్క నిలుసుండి
ఆలి నుండి తల్లి దాక! వాయి వరుస లేకుండ
తిట్టుడేందిరో! దొర కొట్టుడేందిరో-నడుమ
దోపిడేందిరో- దొరపీకుడేందిరో... ॥ఊరు॥

చరణం-6 కూలి నాలి సేదోళ్ళం! కలిసిమెలిసి వుండాలే
సంఘపోల్ల జెండ కింద! సంఘమొకటి బెట్టాలే
మనల దోచే - ఈ దొరల మక్కెలిరుగదన్నాలే ॥ఊరు॥

2. యిగ ఏగబడు దామురో !

పల్లవి : ఎందాక చూద్దామురో - మల్లాన్నోరి ఏల్లన్న
ఇక ఎగబడుదామురో- మల్లాన్నోరి ఎల్లన్న ॥ఎం॥
ఏందాక మరి - ఏందాక భల్
యిగ ఏగబడుదామురో- ఏములడరాజన్న
యిగ కలబడుదామురో- మల్లాన్నోరి ఎల్లన్న ॥యిగ॥

చరణం-1 శేనువాయె శెలుకవాయె- ఇల్లు వాయె మల్లు వాయె ॥కోరస్॥
తన్నుడాయె గుద్దుడాయె- ముట్టుడాని కొట్టుడాయె ॥కోరస్॥
ఎదురు తిరిగి నిలబడితే -ఎక్కుడాయె తొక్కుడాయె ॥కోరస్॥
కూలినాలి పేదొల్ల-బాంచెబతుకులెన్నాలని ॥కోరస్॥
తాడోపేడో తేల్చుకుందాము-తల్వారందుకుందాము చల్ ॥ యిగ ఏగ॥
చరణం-2 వడ్డీలకు వడ్డీలేసి- ఇల్లు గుల్లజేసినారు ॥కోరస్॥
మనశేలుకలు తగలువెట్టి-మవ గుడిశెకు నిప్పువెట్టి ॥కోరస్॥
నోటికొచ్చిన పంటము-పశుల దించి మేపినారు ॥కోరస్॥
మంచినీల్లబావినిండ-ఏండ్రిను కలిపినారు ॥కోరస్॥
బతుకుకు అర్థం చెప్పే-బతుకుపోరు జోద్దాము చల్ ॥ యిగ ఏగ॥
చరణం-3 దుక్కిదున్నిమోట గొట్టి- సాలు సాలు నీళ్ళు గడితే ॥కోరస్॥
నిగనిగ మనిమక్క పేరడి - విలివడెత్తుపెరిగిపాయె ॥కోరస్॥
ముత్యాల సాల్లవోసి - మూరడేసికంకి వెట్టే ॥కోరస్॥
ఆకలయి మక్కకంకి - యిరుసుకొని కాల్చుకుంటె ॥కోరస్॥
మక్క కంకిపోయెనని - అవ్వ నక్క దిట్టె దొరలు ॥యిగ ఏగ॥
చరణం -4 మిగిల్లకజ్జాలకు, మీ ముతాకకలకు ॥కోరస్॥
పేదల పేదలవడుమ-తాకులాటవెట్టిండ్రు ॥కోరస్॥
కత్తులకోలాటంలో- మాపీకలు తెగిపడితే ॥కోరస్॥
జన్మఖైదుశిక్షబడి-జైళ్ళల్లో మేముంటే ॥కోరస్॥
సావుకాడవేమైతే-సీటుకాడమీరైతిరి ఆహా... ॥యిగ ఏగ॥
చరణం-5 ఓరే... ఓసే... మీరంటే-అయ్యాబాబు అన్నాము ॥కోరస్॥
అరేతురే మీరంటే-చిత్తంబాబు అన్నాము ॥కోరస్॥
బాంచెన్ నాకొడుకంటే-దోరాబాంచేనన్నాము ॥కోరస్॥

బడితలతో బాదుతుంటే-గొడల్లే పడి ఉన్నాను ॥కోరస్॥
అరే-నీ రోజులు నీకుంటే-మారోజులు మాకొచ్చే అహా... ॥కోరస్॥
అరే భలిసిన కొడుకో - మా ఆకాలిబాదేమి తెలుసు
కుక్కలకొడుకో-మారెక్కల సలుపేమిదెలుసు ॥కోరస్॥
అరే ఏందాక ఛల్- ఏందాక చల్
ఏందాక ఛల్- ఏందాక ఛల్
యిగ ఏగబడుతామురో-మదవెక్కిన దొరకొడుక
యిగకలెబడుతామురో-కొవ్వెక్కిన దొరకొడుక ॥కోరస్॥

3. లచ్చులో ..... లచ్చన్న!

లచ్చులో లచ్చన్న.. ఈలుచ్చగాళ్ల రాజ్యంలో
బిచ్చగాళ్ల బతుకులాయె... లచ్చులో లచ్చన్నా ॥కోరస్॥లచ్చులో॥

చరణ వ-1 ఏకనోడు పీకనోడు
జనం మొఖం దేకనోడు ॥కోరస్॥
ఏలక్షన్ల జీపులోచ్చి
లెచ్చరుమీద లెచ్చరిచ్చి ॥కోరస్॥
కాలనికట్టిచ్చినమని
కామూను బలుకుతుండ్రు ॥కోరస్॥
కొళ్ళగూడుకొంపగట్టి
కోట్లు మింగికూసుండ్రు ॥కోరస్॥
దసర పండుగొచ్చిందని
రాకరాక అల్లుడొస్తే ॥కోరస్॥
ఆలుమొగలు ఇద్దరింట్ల
వసులరాదు మెసులరాదు ॥కోరస్॥
ఉచ్చవొయ్యవోదమంటే..(2)
పంచపాంటి జాగుండది ॥లచ్చులో॥

చరణం-2 ప్రజలవద్ద పాలని
ఊరురుకు దిరుగుతుండ్రు ॥కోరస్॥
ఎన్నడురానా ఆఫీసరు
గుడిసెముందు కొచ్చిండ్రు ॥కోరస్॥
కడుపుల సల్లకదలకుండ
కారుమీదవచ్చిండ్రు ॥కోరస్॥
శ్రమదానం పేరుతోటి
పలుగుపార పట్టిండ్రు ॥కోరస్॥
అంగిస్తిరి చెడకుండ
తట్టవెత్తికెత్తుకుండ్రు ॥కోరస్॥
పేపర్లో ఫోటోలకీ (2)
ఫోజులిచ్చి దిగ్తుతుండ్రు ॥కోరస్॥లచ్చులో॥

చరణం 3 సచ్చినోని లగ్గానికి
వచ్చిందే కట్నమని ॥కోరస్॥

సందుజూసి సడేమియ్య
సందులోకి జారుకుండ్రు ॥కోరస్॥
హార్వాదు బోపార్సు
హవాలా దొంగలు ॥కోరస్॥
సూటుబూటు ఏసుకున్న
సూటుకేసు దొంగలు ॥కోరస్॥
సంచికూడ సూపియ్యని
యూరియా దొంగలు ॥కోరస్॥
అందరు శాఖాహారులే . . . (2)
రొయ్యల ముల్లేడవాయె ॥అచ్చు॥

చరణం 4 తప్పాతాగి మొగుడు
తవ్వుడుగుద్దుడు వెడితే ॥కోరస్॥
సంసారం ఈదలేక
రోజు సచ్చిపుడుతుంటే ॥కోరస్॥
అమ్మలక్కలంతగలిసి
వాడవాడ లొల్లిజేసి ॥కోరస్॥
సర్కారును గల్లవట్టి
సారా బందువెట్టిత్తే ॥కోరస్॥
ఖజానాలు ఖాళీయని
జీతమివ్వలేమని ॥కోరస్॥
శ్వేతపత్రం పట్టుకోని-2
గల్లిగల్లి తిరుగుతుండ్రు ॥అచ్చు॥
అచ్చులో...అచ్చన్న
అచ్చులో...అచ్చన్న
అచ్చులో...అచ్చన్న

4. బాంచనుకాల్మొక్కుతా..నే!

పల్లవి: బాంచెను కాల్మొక్కుతానె - కాలమింక చెల్లిపాయె
ఊరువాడ రాజకుందిరో.. పటేలు కొడుక
గోరునీకు కడుతనందిరో.. ॥బాంచెను॥

చరణం-1 కండకావురమ్ముబట్టి - కన్నెపిల్లాను చెరిచి
కీచకున్ని మించినావురో - పటేలుకొడుక
కీలుకీలు వంచుతామురో ॥కోరస్॥ ॥బాంచెను॥

చరణం-3 మంగల్లో వొరకత్తి - నీవంకనే జూత్తుంది
సాకిరేవుబండకేసి - సరుసుతారు సాకల్లు
కువ్మురోల్లి బట్టిజూడు - నినుకాల్చుక తింటనంది
కమ్మరోల్లికొలిమిజూడు - అమ్మతోడు విడువనంది
సాల్లోల్లి మగ్గమునీకు - పగ్గమేత్తనన్నది
మాదిగోల్లి కొలజూడు - సావుడప్పు దరువేసే
రోతపని జేసెటోళ్లరో - పటేలు కొడుక
నీవొసటిరాత రాస్తిరురో ॥కోరస్॥ ॥బాంచెను॥

చరణం-4 గుడ్లమీది కోడిపెట్ట - గుట్టుకున మింగినావు
పోలురమ్మ గొల్టనేమో - కుతికెదాక మెక్కినావు
తిన్నదంత తరుగకనీకి గోడలెక్కిదునికినావు
తిన్నెదంత కక్కిదాకరో - పటేలు కొడుక
పండవెట్టి తొక్కుతామురో ॥కోరస్॥ ॥బాంచెను॥

చరణం-4 నీ తాతకు నీ అయ్యకు - నీతిలేదు జాతిలేదు
పాలేతాపె ఓ తల్లిని - పాలసేపు జూపువనే
పసిపిల్లల తొడలుజూసి - పొందుకు రమ్మన్నావు
నీ పాపమింక పండిస్తిందిరో - పటేలుకొడక
పాతరేసి పాతిపెడతాందిరో ॥కోరస్॥ ॥బాంచెను॥

చరవం-5 మా పోరగాండ్లు చదువుకుంటే - మీజాతకాలు రాత్తరని
గొర్రెలోలె బతుకకుండ - గొడ్డలయ్యిలేస్తరని
కాల్లకింద చెప్పులోలె - బానిసలుగ వుండరని
బాంచోల్లమ లేసినామురో - పటేలుకొడుక
బరిశెలయ్యి మెరుస్తామురో ॥కోరస్॥ ॥బాంచెను॥

చరణం-6 నరకాసురుడు సత్తే - దీపావళి పండుగొచ్చే

మైసాసురుడు సత్తే దసురాపండుగవచ్చే
రావణాసురుడుసత్తే-సీతమ్మకు శెరతప్పే
నిన్ను సావగొట్టి సెవులుమూత్తరో-పటేలుకొడుకా
మా పల్లెకంత పండుగాయెరో... ॥కోరస్॥ ॥బాంచెను॥

5. భద్రం కొడుకో...!

పల్లవి: భద్రం కొడుకో నా కొడుకో కొమురన్న
జెర పైయిలం కొడుకో-నా కొడుకో కొమురన్న ॥కోరస్॥
రిక్షా ఎక్కేకాడ-దిగేకాడ
తొక్కుడుకాడ-వులుపుకాడ-
పయిలం కొడుకో-నా కొడుకో కొమురన్న ॥కోరస్॥
జెర భద్రం కొడుకో-నా కొడుకో కొమురన్న ॥కోరస్॥
చరణం-1 మనవూరుగాని వూరు-మన పల్లెగాని పల్లే
యిది పట్నం కొడుకో-నా కొడుకోకొమురన్న
జెర భద్రంకొడుకో-నా కొడుకో కొమురన్న ॥కోరస్॥
జెర పయిలం కొడుకో-నాకొడుకో కొమురన్న ॥కోరస్॥ ॥భద్రం॥
చరణం-2 పల్లెల్లో పెద్ద దొరలు-బాదలతో ఏగలేక
పొట్టచేతపట్టుకోని-పట్నమొచ్చినామురో కొడుకో కొమురన్న
జెర భద్రంకొడుకో-నా కొడుకో కొమురన్న ॥కోరస్॥
జెర పయిలం కొడుకో-నా కొడుకో కొమురన్న ॥కోరస్॥ ॥భద్రం॥
చరణం-3 పల్లెల్లో పెద్దదొరల -పట్నంలో పెదబాబుల
వాళ్లిపీల్ల సట్టమంత ఒకటే కొడుకో నా కొడుకో కొమురన్న
జెర భద్రం కొడుకో-నా కొడుకో కొమురన్న ॥కోరస్॥
జెర పయిలం కొడుకో-నా కొడుకో కొమురన్న ॥కోరస్॥
చరణం-4 పెద్దపెద్ద బంగ్లాలల్లి పెద్దా పింజేరలుండు
నల్లా బజారునిండ -నల్లానాగులుండు
నలుగురు కూడినకాడ-నరలోకం యమముడుండు
జెర భద్రం కొడుకో-నాకొడుకో కొమురన్న ॥కోరస్॥
జెర పయిలం కొడుకో-నాకొడుకో కొమురన్న ॥కోరస్॥ భద్రం॥
చరణం-5 ఊరు ఒకటే పట్నమొకటే ॥కోరస్॥
బాదలన్నీ మనకొకటే ॥కోరస్॥
పేదలున్న గుడిశెల్లల్లి
బాధలెన్నో వున్నాయి
బాధలన్ని వొయ్యేటి
బాట ఒకటి వున్నది
బాటజూసి బండినడిపి

కదులర కొడుకో నా కొడుకో కొమురన్న
జెర భద్రం కొడుకో నా కొడుకో కొమురన్న ॥కోరస్॥
జెర పయిలం కొడుకో - నా కొడుకో రొమురన్న ॥కోరస్॥

చరణం-6 పల్లెల్లోచూస్తే జనం పట్నంలో చూస్తే జనం ॥కోరస్॥
గుణం తెలిసిజనంలోన - కలువర కొడుకో
నా కొడుకో కొమురన్న - నువ్వు కదులర కొడుకో
నా కొడుకో కొమురన్న - నువ్వు నడువర కొడుకో
నా కొడుకో కొమురన్న - నువ్వు కదులర కొడుకో
నా కొడుకో కొమురన్న - నువ్వు నడువర కొడుకో
నా కొడుకో కొమురన్న
నువ్వ కదులర కొడుకో
నా కొడుకో కొమురన్న
నా కొడుకో కొమురన్న

6. తిరుగబడ్డ తెలంగాణము

పల్లవి: ఓహో... ఓహో... ఓహో... ఓహో... (2)
యిది తిరుగబడ్డ తెలంగాణము- ఇది రగులుతున్న ఆంధ్ర దేశము(2)
కత్తుల కోలాటమాడి-నెత్తుటి జెండాలనెత్తి(2)
కదనరంగమందు దూకి వురుకుతుంది జన సైన్యం
ఓ..హో... ఓ..హో.. అహా... ఓ..హో ॥యిది తిరుగ॥

చరణం-1 డొక్కల్లో మెతుకులేని
బడుగుబతుకు రైతుల్లారా
కాళవ్మకు కాల్మొక్కి
కత్తినూరుకోర
కడుపు కాలీనతల్లీ
చెరచబడ్డ చెల్లి
కనుక దుర్గావ్మవై
నరుకాలీ దొరలను
ఉదర...శంమూదరా
బరిశలెత్తు భల్లెమెత్తు
బాసచేసి బందూకెత్తు
బరిశలెత్తు భల్లెమెత్తు
బాసచేసి బందూకెత్తి
పల్లెపల్లె కదులాలి
రణ నినాదమై
దోపిడోల్ల గుండెల్లో
పోరునాదమై
ఓ..హో.. ఓ..హో..హో..

చరణం-2 ఓ.. హో... ఓ..హో... ఓ... హో.. ఓ..హో
ఈ అడవి మనది - ఈ పోరుమనది
ఈ పాడుమనది - ఈ పాలం మనది
అదిగదిగో గోదావరి, అండగ మనకున్నది
వీరుని కాళ్ళను కడిగి పోరుదారి చూపింది
పత్తిచెట్టు ముద్దాడి
యుద్ధంలో తోడునంది

అడివిమల్లె అడవిలన్నల
మెడల్లో దండలైనంది
లెల్లు పులులు జింకలు
కొండ సిలువ కోడెనాగు
నోరులేని జీవాలు
పోరుకు సైపై అన్నవి
ఆకు ఆకు కదులుతుంది
బాకుల మొదలై
కొమ్మకొమ్మ మెరుస్తుంది
కొడవలి కొసలై
కత్తుల వంతెనమీద
కదిలి కదిలిపోదాం
విప్లవాల జ్యోతికి
మన నెత్తురు కొలిసిద్దాం ॥కత్తుల కోరస్॥ ॥యిది తిరుగ॥

7. ఓ దొరో... ఓ మాదొరో...!

పల్లవి: ఓ దొరో- ఓ మాదొరో
ఓ దొరో- ఓ మాదొరో-బల్(2)
బుజ్జ మీసం కిర్రుచెప్పుల- ఓ దొరో ॥కోరస్॥
మీ తాతల ముత్తాతనుంచి - ఓ దొరో
మీరు జాగిరుదార్లు-జమీన్‌దార్లు- ఓ దొరో ॥కోరస్॥
కిరీటం లేని రాజులోలె
రాజీరుకం ఏలుతుండ్రు ॥ ఓ దొరో॥

చరణం-1 మీ లంకంత కొంపనూడ్చి- ఓ దొరో
మా అవ్వ అలుకు పల్లినాది- ఓ దొర
మీ ఏకురమంత వాకిలూడ్చి - ఓ దొరో
మా చెల్లె ముగ్గులేసినాది- ఓ దొర
మీ ఇంట్ల దాసి పనులు జేసి- ఓ దొరో
మా అక్క అలిసిపోయినాది- ఓ దొర
ఎట్టి పనులన్నీ జేసి కొంగుజాపి నిలుసుంటే ॥కోరస్॥
సిట్టెడన్ని మాకలిచ్చి-చెప్పరాని శ్రమ బెడితిరి ॥ ఓ దొరో మా దొరో॥

చరణం-2 నీ గొడ్డుగోద గాసినోళ్ళు - ఓ దొరో
నా సంకావాయని సిన్నితమ్ములే - ఓ దొర
నీ దుక్కులన్నీ దున్నినోళ్ళు- ఓ దొరో
నా డొక్క లెండిన అన్నగాళ్ళే- ఓ దొర
నీ పాలం నాటు వెట్టినోళ్లు- ఓ దొరో
నా రామసక్కని అక్క సెల్లెలే- ఓ దొర
పంట చేనుగాసేటోడు-మా పండు ముసలోడే ॥కోరస్॥
మీకాడుకాల్చెటోడు-అంటరాని అన్నగాడే ॥ ఓ దొర ఓ మా దొర

చరణం-3 ఆ ఎండలల్లో బండగొట్టి - ఓ దొరో
మీకు రంగురాళ్ళ బంగ్లకడితే - ఓ దొర
మాకు అండవోతెకుండలేదు- ఓదొర
మాక: వుండవోతే గుడిశెలేదు- ఓ దొర
మా చర్మమొలిసి శుద్ధిజేసి- ఓ దొరో
మీకు తివాసీలు పరిసినాము- ఓ దొర
నరాలన్నీ పోగులేసి-పట్టుబట్టలేసినాము ॥కోరస్॥

సలాం దొరో సలామంటే-
గులాంగిరి జేయ్యమంట్రి ॥ ఓ దొరో ఓ మా॥

చరణం-4 నువుతిడితె కొడతె పడ్డజనం- ఓ దొరో
యిగ తెగబడి పోరాడుతుండ్రు- ఓ దొర
మీ చెతులున్న రాజిరుకం- ఓ దొర
జనం తన్నీ గుంజుకుంటుండ్రు- ఓ దొర
అరె పటపట పండ్లుకొరికి - ఓ దొరో
మీ పటతోపంపడగొడుతరు- ఓ దొర
గడీలన్ని పాడుబడి గరుకమొలుక మొలిసినాది ॥కోరస్॥
బీడుపడ్డ భూములల్లో పోరుజెండ ఎగురుతుంది ॥ఓ దొర ఓ మాదొర॥

8. దున్నెటోనిదే భూమిరా ...!

పల్లవి: దున్నెటోనిదే భూమిరా - నడుము దొరోడు ఏందిరా ॥కోరస్॥
అరె తొడగొట్టి-భల్ తొడగొట్టి-భల్ తొడగొట్టి
నువ్వు అరుకలుగట్టి-కొండ్రలేసియి ఈ మెరుకదున్నరా ॥దున్నె॥

చరణం 1 అహా...అహా...అహా...అహా...
బాకులాంటి కొమ్ములున్నా
కాడేడ్లను గట్టుకోని
నాగటెడ్లగట్టుకొని ॥కోరస్॥
గణగణ ఎడ్లమెడలో
జేగంటలు గట్టుకోని
దేవుని గంటలు కట్టుకోని ॥కోరస్॥
శివుని త్రిశూలంలాంటి
ములుకర్రవట్టుకొని
పగ్గాలు జట్టుకొని ॥కోరస్॥
పరుశరాముని గొడ్డలందుకొని ॥కోరస్॥
అడ్డమచ్చిన దొరోన్ని నరుకు
భూమి తల్లికి పసుపునురాసి
కొండ్రలేసిభూమంత దున్నుకో ॥దున్నెటే॥

చరణం-2 అహా...అహా...అహా...అహా...
కారంగటుక కట్టుకోని
నీటి బుర్ర నింపుకోని
పలుగుపార బట్టుకోని ॥కోరస్॥
శేనుగాసే ముసలయ్య
వొడిశేలతాడు పేనుకోని
వొల్లొరాళ్లు నింపుకోని ॥కోరస్॥
అక్కల్లార చెల్లెల్లార
అందుకోండి కొడవలి లిక్కి
కొంగదీసి నడుమునకు జుట్టి ॥కోరస్॥
పటేలు కొడుకు పాలానికొస్తే ॥కోరస్॥
పట్టుకొని పెడరెక్కలు విరిసి ॥కోరస్॥

సావో బతుకో లెక్కబెట్టుక
సాలిరువాలు ఏసి దున్నుకో ॥దున్నెటో॥

చరణం-3 జాగీరు జమీన్‌దార్లు
లక్షలాది ఎకరాల భూములు
కబ్జా చేసుకొని కులుకుతున్నారు ॥కోరస్॥
కుక్క పేరుతో నక్క పేరుతో
పట్టభూమిగా రాసుకొన్నారు
పట్టపగలే దోసుకొన్నారు ॥కోరస్॥
భూస్వాముల చెరలోబడ్డా
భూతల్లీ గొడ్రాలయినది
గంజిగటుక కరువైనాది ॥కోరస్॥॥దున్నెటో॥

చరణం-4 చెరవిడిపించి సాల్లను దున్ని
సాలు సాలుకు విత్తనమేసి
మాకండలు కరుగాదీసి ॥కోరస్॥
పచ్చపచ్చని పైరు చీరతో
బోనమెత్తుకొని బొట్టుపెట్టుదం ॥కోరస్॥
నెలలు నిండిన పంట తల్లికి
దండం బెట్టి దండునుగట్టి ॥కోరస్॥
కత్తులతో కోలాటమాడుతూ
ఎర్రజెండా ఎగురేయటానికి ॥దున్నెటో॥

9. పల్లెకే మా పల్లెకొచ్చిన...!

పల్లవి: పల్లెకే మా పల్లెకొచ్చిన వీరులెవ్వరే.. బాల
పల్లెకే మా పల్లెకొచ్చిన వీరులెవ్వరే బాల ॥కోరస్॥
వూరికీ మా వూరికొచ్చిన శూరులెవ్వరే బాల
వూరికీ మా వూరికొచ్చిన శూరులెవ్వరే...బాల ॥కోరస్॥
పల్లెకు మా చేలకు
చేలకు మా చెలుకకు
గూడెము మా గుడిశెకు
గుడిశెకుమా గుండెకొచ్చిన
బందువులెవ్వరే బాల ॥పల్లెకే॥
పల్లెకే మన పల్లెకొచ్చిన అన్నలమోయమ్మో బాల
పల్లెకే మన పల్లెకొచ్చిన అన్నలమోయమ్మోబాల
ఊరికిమన వూరికొచ్చినఅక్కలమోయమ్మోబాల
ఊరికి మన వూరికొచ్చిన అక్కలమోయమ్మోబాల
మీ బిడ్డలం పోరుబాటలం
నింగివెరుపులం
జెండ. గుర్తులం
గుడిశెకు మీ గుండెకొచ్చిన
బందువులోయమ్మోబాల ॥పల్లెకే॥
గుజిమల్లె పువ్వో..గుజిమల్లె పువ్వో
నడిసొచ్చె అన్నల నడుక సూసిందో గుజిమల్లెపువ్వో
గుజిమల్లెపువ్వో...గుజిమల్లెపువ్వో
గొంతు తడిపి ఏరు పొంగిపోయిందో- గుజిమల్లెపువ్వా
గుజిమల్లెపువ్వో-గుజిమల్లెపువ్వో
ఊరిపొలిమేరమ్మ-తొవ్వజూసిందో గుజిమల్లెపువ్వా
గుజిమల్లె పువ్వో-గుజిమల్లె పువ్వో
అన్నాలత్తాండ్రని -కాకి కబురంపే గుజిమల్లెపువ్వా
గుజిమల్లెపువ్వో-గుజిమల్లెపువ్వో
పూరిమి ఆ పల్లె పున్నమై పూసే-గుజిమల్లెపువ్వా ॥పల్లెకే॥
బిడ్డరో నాముద్దుల బిడ్డో, దీవెనలోయమ్మోబాల
అమ్మారోయమ్మ మీకు నందనాలమ్మోతల్లీ
పాలు లాపి పెంచినావు-తప్పటడుగులు నేర్పినవు
నాకు మంచి చెడ్డలు చెప్పినవు-పదిమంది మేలు
కోరినావు- ఆ మంచిని పెంచే ఎర్రని బాటలో

పయాణం చేస్తానే తల్లీ
ఆ యుద్ధంలున్న బిడ్డకు నువ్వు
దీవెనలియ్యమ్మో తల్లీ ॥పల్లెకే మా ల్లె॥
గుజిమల్లె పువ్వో-గుజిమల్లెపువ్వో
కన్నాతల్లీపేగు-పులకరించిందో గుజిమల్లెపువ్వా
గుజిమల్లెపువ్వో-గుజిమల్లెపువ్వో
దీవించి దీవెనలు-గుమ్మరించిందో గుజిమల్లెపువ్వా
గుజిమల్లెపువ్వో-గుజిమల్లెపువ్వో
నా అంయిసు కూడ కలుపుకొమ్మందో గుజిమల్లెపువ్వా
గుజిమల్లెపువ్వో-గుజిమల్లెపువ్వో
నిండు నూరేళ్ళూ బతకుమన్నదో గుజిమల్లెపువ్వా
గుజిమల్లెపువ్వో-గుజిమల్లెపువ్వో
పోరుబాటనువ్వు వదులద్దాన్నదో గుజిమల్లెపువ్వో ॥కోరస్॥
పల్లెకే మన పల్లెకొచ్చిన
మీపిల్లలమోయమ్మో తల్లీ
నలుగురిలోన తల దించేటి
పనులు చేయమమ్మోతల్లీ
రైతుకూలి రాజ్యం కొరకు
రణము జేస్తమమ్మో తల్లీ
యుద్ధం నేను చేస్తను
వెన్ను నేను చూపను
వూరికి కన్నవారికి
మనవారికి లేనివారికి
అండగా నేనుంటానమ్మో
దండుగను గడతానే తల్లీ
పల్లంగా ననున్ను దీవించి
మీరు సాగనంపడో తల్లీ
పల్లెకే మన పల్లెకొచ్చిన అన్నలమోయమ్మో బాల
పల్లెకే మన పల్లెకొచ్చిన అక్కలమోయమ్మో బాల
ఉరికి మన వూరికొచ్చిన శూరులెవ్వరోబాల
ఊరికే మన వూరికొచ్చిన అన్నలమోయమ్మోబాల
అన్నలమోయమ్మోబాల
అక్కలమోయమ్మోబాల
అక్కలమోయమ్మోబాల

10. దొంగలు-దొంగలు

పల్లవి: దొంగలు..దొంగలు...పగటి దొంగలు
దొంగలు...దొంగలు...పదవులదొంగలు
దొంగలు...దొంగలు... దొంగలురో
గుళ్ళను దోసిన దొంగలురో
దొంగలు...దొంగలు...దొంగలురో
జనాన్ని ముంచిన లంగులురా
శవాలమీద కాసులేరుకునే
శాడేసైతాను సువ్వరు కొడుకులు ॥కోరస్॥॥దొంగలు

చరణం-1 తుపాను మీద తుపాను వచ్చి
వాగులు వంకలు పొంగిపొర్లితే ॥కోరస్॥
హోరుగాలికి గుడిశెల్లు కూలితే
నోటికొచ్చిన పాలాలు మునిగితే ॥కోరస్॥
తల్లులముందే పిల్లలు వోతే..అహ.
పిల్లలముందే తల్లులు వోతే..అహా..
తల్లులముందే పిల్లలు వోతే
పిల్లలముందే తల్లులువోతే
సచ్చినోనికొచ్చిందే కట్నమని
దోసుక తిన్నా దొంగల తరుము ॥దొంగలు॥

చరణం-2 చిత్తూరులో చెరువులు తెగితే
నెల్లూరొంగోలు వరదలు పొంగితే ॥కోరస్॥
కోనసీమకన్నీరు నింపితే
విషనాగులు బుసకొడుతూవుంటే ॥కోరస్॥
మొసల్లమండి ఉసారు గుండీ... అహా
బతుకుజీవుడని బయటబడతెరా.. అహా
మొసల్లనుండి ఉసారుగుండి
బతుకు జీవుడని బయటబడితెర
సందుల మందని దోసుకతిన్న
దోపిడీ దొంగలు తెగబలిసిండ్రు ॥కోరస్॥

చరణం-3 ఆకురాయి కొడవళ్లు నూరకొని
గండ్రగొడ్డలి బుజానేసుకొని ॥కోరస్॥

కారంపొడిని మూటగట్టుకొని
కాశెవోసినగికట్టు కట్టుకొని . . . అహ . . . ॥కోరస్॥
బాకులు బల్లేలెత్తిపట్టుకొని . . . అహ . . .
ఎత్తినకత్తులు దించకుండగా
గుతుపలందుకొని ఉరుకుదామురా
దోపిడి దొంగల తరుముదామురా

11. బీరకాయ బెండకాయ

పల్లవి: అరె..బీరకాయ-బెండకాయ
దోసకాయ పొట్లకాయ
రకరకాల కూరలున్న-మారుకెట్టుర
యిది చిన్నచితుకబతుకులున్న వాడకట్టుర
అన్నో.. ఓరన్నో.. మా హమాలి కూలన్నా ॥కోరస్॥
అరరరే...పాలకూర తోటకూర
కొత్తిమీర గోంగూర
ఆకుపచ్చకూరలున్న అమ్మతల్లీర
పచ్చిబేరగాళ్ళకీడ బతుకు తెరువురా
చల్‌చల్‌చల్‌రే-హమ్‌కిసీసే నహీ డరునా ॥కోరస్॥

ఆమె: బస్తాలు మోసేటి పిల్లడో-నీరస్తాకు నేనస్తా పిల్లడో
సినిమాకు వెల్దామ పిల్లడో-చివరిసీటులో కూర్చుందామ పిల్లడో

అతడు: బిడ్డప్పులియ్యవమెోకే ఓ అమ్మడు
బిడ్డప్పులియ్యవెోకే ఓ అమ్మడు
నీ జిమ్మిక్కు చెల్లదింకలే గుమ్మడు
అన్నో ఓ రన్నో -మా హమాలికూలన్న
అరరరే చల్‌రే...చల్‌చల్‌చల్‌రే-హమ్‌ కిసీసే నహీ డరున ॥కోరస్॥

ఆమె: క్యాబేజి దర రూపాయ
తగ్గించిస్తా కొనరయ్య

అతడు: యిది అప్పులతో అల్లాడే
సీతక్క గొడువయ్య

రైతు: కూరలెన్నో పండించి
మార్కెటు పాటకు తెచ్చానె
నాకష్టమంతా దోచేసి
కమీషనోడె పెరిగాడు

అతడు: అన్నదాత రైతన్న
నీకు దండం బెడుతున్న
నీ కూరనారలతో -నేకూడుదింటున్న

ఆమె: మా తాత నీతోటే
నాజీవితమన్నాడు

అతడు: ఆకూతను కూస్తే
ఆ తాతకు నీకుపూచే
అన్నో ఓ రన్నో.. మూహమూలి కూలన్నా ॥కోరస్॥
అరరరే..చల్‌రే..చల్‌చల్‌రే...హమ్ కిసీసేనహిడరునా

అతడు: చిన్ననాడే బడికెల్లితే
మోతల యాతన తప్పేది
డిగ్రీల రవిగాడే
తక్కెడబట్టైను అటుజూడు
సింగిల్ నంబర్ లాటరీతో
రంగుల సినిమా తీయొచ్చు
అది చేసి వెంకన్న
ఏండ్రిన్ తగి సచ్చిండు
ఈ ఎన్నాళ్ళు బతుకు ట్రాలీని లాగేది
అదరకు బెదరకురా- అలసట లేనోడ

ఆమె: అది సరేలే- మన అవ్వో
మన అబ్బుల మాటేంది

ఆతడు: అవ్వంటే... వెంటస్తే
నీ తిమ్మిరి వొదిలిస్తాను
అన్నో ఓ రన్నో మూ హమూలి కూలన్న ॥కోరస్॥
చల్‌రే చల్‌చల్‌రే హమ్‌కిసీసే నహి డరునా..
రాత్రంతా పేకాటలో
డబ్బులు దొబ్బారు బామార్ది
అరే సిగ్గూ లేదా ని సిన్నబిడ్డ
ఈడొచ్చి ఇంట్లో కూకుంది
ఆంధ్రాలో మందెట్టి
చంద్రుడు సల్లగ జూసిండు
అది తాగే సుబ్బిగాడు
కార్జంకాలి సత్తుండు
రోజువారి వడ్డీలు
పాడుతున్న చీటిలు
మూఖాలు చాటేసే
బతుకులు ఎన్నాళ్లన్న

ఆమె: ఈ గోల మనకేలా.
మన షాదీ ఎపుడయ్యా
ఓ పిల్లో.. ఆ మాటే మళ్ళంటే నినుదంతా..
అన్నో ఓ రన్నో మా హమాలి కూలన్నా..॥కోరస్॥
చల్‌రే..చల్‌చల్‌రే.. హమ్‌కిసీసేనహీ డరునా ॥అరే బీరకాయ॥
అరే..బస్తాలు ఎత్తేది మనమే
భూగోళాన్ని మోసేది మనమే
చమటలు చిందించేది మనమే
శ్రమపలితం పంచేది మనమే
మాట మనసు కలిసివోళ్ల
ముఠా దండురా...(2)
మారుకెట్టుయార్డు మనకు
అండదండరా
అన్నో.. ఓ రన్నో.. మా హమాలికూలన్న
ఒరె ఒరే ఒరే చల్‌రే.. హమ్ కిసీసే నహీ డరునా

12. రాజన్న...రాజిగో...రాజన్నల రాజిగా!

పల్లవి: రాజన్న రాజిగో రాజన్నల రాజిగా
రాజ్యమేమంటుందిరా - రాజన్నలరాజిగా ॥రాజన్న॥
చెప్పుకుంటే సిగ్గునోడ్డి
చెప్పుకుంటె సాణం బోద్ది ॥కోరస్॥
నిండమునిండవోసింది
ఎండలగూసుందిరో - రాజన్న రాజిగా ॥రాజన్న॥

చరణం-1 గంజిలుప్పు వెట్టనోడు
గరీబీ హఠావో అండు ॥కోరస్॥
గుడిశెలన్నీ కూలగొట్టి
మేడలెన్నో కట్టుకుండు ॥కోరస్॥
జమానంత మారిపాయె
ఇమాన్‌దారి దునియవాయె ॥కోరస్॥
కొంగలు తొక్కిన మడోలె
దేశం నిండ దొంగలురో-రాజన్నరాజిగా ॥రాజన్న॥

చరణం-2 ఏలేరు భూములన్నీ
ఏగాదిగా మింగిండ్రు ॥కోరస్॥
పెండింగు ప్రాజెక్టుల
ఏతుంగల తొక్కిండ్రు ॥కోరస్॥
ఆలుమట్టి గొడువంటే
గుంపుల గోవిందన్నరు ॥కోరస్॥
గారడి సర్కారోడు - గమ్మతుజేతుండరో
ఏమస్వీడుగ బోతుండురో-రాజన్న రాజిగా ॥రాజన్న॥

చరణం-3 గడ్డామలు మేసినోడు
గద్దెనిడువనంటుండు ॥కోరస్॥
ఓటుగుద్దరానోడు
దేశమేలుతున్నాడు ॥కోరస్॥
స్కామ్‌ముల్లో దోసుకుని
స్వామిలల్లో గలిసిండ్రు ॥కోరస్॥
యాభై యేండ్ల స్వాతంత్ర్యం
అమ్ముక తింటుండ్రురో -రాజన్న రాజిగ ॥రాజన్న॥

చరణం-4 ఏనుక ముందు జూసుండేది
యిగ ఏగబడుతావుర
పుడితోక్కటి సత్తెరెండు ॥కోరస్॥
గుతుపకట్టెలందుకోర
ఈ దోపిడీ దొంగలను ॥కోరస్॥
దబడ దిబడజోపుర
ఎత్తిన పిడికిలి దించకు ॥రాజన్న॥
పోరుదారి మరువకురో-రాజన్నరాజిగ ॥రాజన్న॥

13. ఏం...దునియ !

పల్లవి: ఏం దునియ ఏం దునియ... ఏం దునియరో
ఈ దునియ మీద ధరలు జూడు మండబట్టెరా
ఎనుక దగా ముందు దగా
కుడి ఎడమల దగా దగా ॥ఏం దునియ॥

చరణం-1 మిరుపకాయ దరింటేనే-మంటోమంటంటుంది
ఉల్లిగడ్డ ఎల్లిగడ్డ- ఉస్కో ఉస్కో....టుంది
చింతపండు కొత్తిమీర -ఛీఛీ పామ్మంటుంది
మటన్‌ధర ఇంటేనే-నీ బటనూడిపోతుంది
అవ్వతోడు అంజన్న నేనున్నది ఉన్నట్టు జెప్పుత
బువ్వతోడు బూదన్న నేనున్నది ఉన్నట్టు జెప్పుత ॥ఏం దునియ॥

చరణం-2 టూత్‌(బ్రష్ పండ్లిగిలిచ్చే-రెక్కొనమ్మరమ్మనిపిలిసే
జెలిటెన్ బ్లేడు గడ్డంబట్టె -కోకకోల ఏస్కొమంటుంది
గ్యాసుపొయ్యి గొనమోతె-నీ గ్యాసే లీకాయె
కలర్ టివి కన్నుకొడితే - ఉన్న గోసి ఊడిపోయె
అవ్వతోడు అంజన్న - ఏం గొనేటట్టులేదు
బువ్వతోడు బూదన్న - ఏందినే టట్టులేదు ॥ఏం దునియ॥

చరణం-3 ఇంగిలీసు సదువుకుంటే-పిల్లలు కలెక్టర్లవుతరని తుంటె
ఎల్‌కెజిలో చేరాలంటే- ఏమేమో కావలంటే
బెల్టుకింత, టైకింత, -బ్యాగుకింత బ్యాడ్జికింత
బిల్డింగింత, డొనేషనింత-లేటొస్తే పెనాల్టింత
అంతకల్సి సూసుకుంటే-మొత్తం జీతమటాషయ్యే
అవ్వతోడు అంజన్న -సదువు సారెడాయెనే
బువ్వతోడు బూదన్న-బలుపాలుదోసెడాయెనే ॥ఏం దునియ॥

చరణం-4 గనిలో మా గంగన్నకు- ఆక్సిడెంటు అయ్యిందని
బుజంమీద మోసుకుని - ఆసుపత్రి కాడికెలితే
గేటుకాడ లంచమాయె-చీటికాడలంచమాయె
లంచానికి మంచమాయె- ఉచ్చకాడ లంచమాయె
లంచం కూడ పిరమైపాయె-పాణం గడ్డిపోసైపాయె
అవ్వతోడు అంజన్న-యిది లంచగొండు దునియనే
బువ్వతోడు బూదన్న-యిది బేకారు దునియనే ॥ఏం దునియ॥

చరణం-5 అంగుంటే లాగులేదు-లాగుంటే అంగిలేదు
అంగిలాగు రెండుంటే- ఉండవోతె గుడిశెలేదు
ఉప్పుంటే పప్పులేదు-పప్పుంటే ఉప్పులేదు
ఉప్పుపప్పు రెండుంటే-అండవోతె గటుక లేదు
యాబయేండ్ల స్వాతంత్ర్యంలో - అవ్వతోడు బువ్వలేదు
అవ్వతోడు అంజన్న-నేనున్నది ఉన్నట్లు జెపుత
బువ్వతోడు బూదన్న-జీతం పెరిగే జానెడంత
ధరలు పెరిగే-బారెడంతా ॥ఏం దునియ॥
ఏందునియ ఏందునియ ఏందునియరో
ఈ దునియ మీద ధరలు దించ సమ్మె చేయరో
ఈ దునియ మీద ధరలు దించ సమ్మెచేయరో
ఈ దునియ మీద ధరలు దించ సమ్మెచేరో

14. నవమాసాలు మోసి

తల్లి:సాకి: నవమాసాలు మోసి పురిటి నొప్పులతోటి-పురుడోసుకున్నా
నీ బొడ్డుకోసి ముద్దు పేరెట్టుకున్నా
తల కొరివివెట్టి తల్లి రుణం తీర్చతనయుడనుకున్నా
ఏలేటోని కాడుగాల నీ నిండు ప్రాణం మింగినాడా...
అహా...అహా..

చరణం-1 నోట అచ్చరమెుక్కటైన నోచుకోని జనంలోన
ఇంగిలీసుసదువుతుంటెరో...
నాకొడుకో బంగారుతండ్రీ..
నువ్వు కలకటేరువనుకుంటిరో
వీరుడో మా దేవుడా ॥కోరస్॥

చరణం-2 పల్లె తల్లి సద్దిగట్టె
తంగెళ్లతొవ్వజూపె
సిలుకమ్మ సైగజేసె
లోద్దుల్లో పొద్దుజూసి
తిరిగినువ్వు వస్తావుంటేరో..
నాకొడుకో బంగారు తండ్రీ
నిన్ను చెట్టుకు కట్టేసి కాల్చారా..
ఈ తల్లి పేగును పట్టి తెంచారా.. ॥నోట॥

చరణం-3 నువ్వంగా తలదువ్వి
సన్నవేత సొక్క దొడిగి
పాలేసుకొని
బుసుకోటుతొడుక్కొని
సందువెంట వోతావేంటేరో...
నాకొడుకో బంగారు తండ్రీ ....
నువ్వుగవర్నరువనుకుంటిరో
వీరుడో మా బిడ్డడా ॥కోరస్॥

చరణం-5 చిచ్చర పిడుగోలే
శత్రువుల్ని చేదించి
పులిలా నువ్వువస్తావుంటేరో
నాకొడుకో బంగారుతండ్రీ..

నిన్ను కొమురము భీంవనుకొంటిరో
వీరుడా మా బిడ్డడా ॥కోరస్॥ ॥నోట॥
తూరుపు కొండల్లో
తొలిపొద్దై పొడిసినావు
మధ్యాహ్నం సూర్యుడిలా
మండిపోరాడినావు
పడమూటి కొండల్లో
ప్రాణాలనిచ్చినావు
విప్లవాల వేగుసుక్కవురో..
నాకొడుకో బంగారు తండ్రీ..
ఈ జాతి నిన్ను మరువబోదురో
మా ఎర్రదండాలందుకొనరారో
వీరుడో మా బిడ్డడా ॥కోరస్॥
మా ఎర్ర దండాలందుకొనరారో...

15. ఓర్నీయవ్వ! ఓర్నీయక్క!

పల్లవి: ఓర్నీయవ్వ! ఓర్నీయక్క
యిదేమి రాజ్యంరో...
ఓర్నీయవ్వ! ఓర్నీయక్క
ఎండేటోందే ఏండుతుంది
నిండెటోందే నిండుతూంది ॥ ఓర్ని॥

చరణం-1 సారా కాంట్రాక్టర్లకు- ఎక్సైజ్ ఆఫీసర్లు
లంచానికి మంచమేసే-లంచగొండునాయాళ్ళూ
అర్ధరాత్రి కన్నమేసి -వేలంపాట వెలుగబెట్టి
దొంగలు దొంగలు కలిసి ఊళ్ళూ పంచుకుంటుండ్రు ॥ ఓర్ని॥

చరణం-2 ఏకవోని పీకవోని- తోక తెలువనోన్ని
మాటనమ్మి ఓటుగుద్ది -గద్దెమీదకెక్కిస్తే
సారా దుకాండ్లుబెట్టి-బంగ్లామీద బంగ్లకట్టి
గరీబోళ్ళ పాట్టగొట్టి-నడ్డివిరుగ కొడుతుండ్రు ॥ ఓర్ని॥

చరణం-3 సారా కాంట్రాక్టర్లకు-సలామంటు గులామయ్యి
కోళ్ళు గొర్రులు బాగమెక్కి -దున్నపోతులాగబలిసి
చట్టాన్ని న్యాయాన్ని తుంగలోన తొక్కినారు
ఎదురు దిరిగి నోళ్లనంత- ఎన్‌కౌంటర్ జేసిండ్రు
రెడ్‌లైట్ ఏరియాకు గ్రీన్ సిగినల్ లిచ్చిండ్రు
ఢిల్లీ నుంచి గల్లిదాకా - లాటరీలు నడుపుతుండ్రు
గాంధి రాజ్యందెస్తమని-బ్రాంది రాజ్యం దెచ్చిండ్రు ॥ ఓర్ని॥

16. రెక్కబొక్క నొయ్యకుండ...

పల్లవి: రెక్కబొక్క నొయ్యకుండ-సుక్కశెమట అడుపకుండ
బొర్రబాగ బెంచినవుర దొరోడో
నీ బొక్కలిరుగ దంతంరో దొరొడా
ఏందొర ఓయ్‌దొర ఓరేయ్‌దొర

చరణం-1 నీ కుక్కకు కారుంది-పిల్లలకు కారుంది ॥రెక్క॥
సిమ్మింగుకు కారుంది-సినిమా బోను కారుంది
ఎనుక ముందు ముందు ఎనుక
కారేనుక కారుంది
ఆక్సిడెంట్ మాకైతే -దొరోడా
అరే అంబులెన్సులేదంటివి-దొరొడా ॥రెక్క॥

చరణం-2 కంచెంత బంగ్లాల్లో -కాళ్లజాపికూకుంటవు
కార్మీకుల నెత్తురంత కలరువేసుకుంటవు
ఏండకేరానికొడుకా- ఏసి నీ కెందుకురమురికి గుంటల్లో-తెప్పలోలే
మాగుడిశెలమునిసిపాల్టి మూతినాకి -మాగుడిశెలు బీకంటివి
దమ్ముంటే గుడిశె పీకు దొరోడో
నీదుమ్ములేగ గొడుతంరో దొరొడా

చరణం-3 యంత్రాలకొనుగోళ్లు ఏంతాకొట్టేసినావు ॥రెక్క॥
కాంట్రాక్టరుటెండర్లో- కమీషన్ శాతమెంత
లావాదేవీల్లో ఏంతదేవుకున్నావు
దొంగలోడు ఏట్లవాయె దొరోడో
నివ్వంగవెట్టి తంతంరో దొరొడా

చరణం-4 లాసులాసు అని చేతులెత్తి కుసుంటవు ॥రెక్క॥
లాకౌటు జేస్తనని - లావు ఏగురుతున్నావు
సప్పెండు జేస్తనని -సంకలెగురుతున్నావు
ఏంజేత్తరో జేసుకోర-పనికి మేమురావంటే
బొగ్గుబావులసుట్టు-తుపాకులను దించినావు
తుపాకులు ఏంజెత్తయి-దొరోడో
అరే..తప్పుతాయ బొగ్గుబాయి దొరొడా
॥రెక్క॥

17. ఓ...కొండల్లారా!

పల్లవి: ఓ...కొండల్లారా
ఓ...కోనల్లారా
ఓ...కొమ్మల్లారా
ఓ...రెమ్మల్లారా
మీ సాక్షిగా జెపుండ్రీ
నానెలవంక ఏమైనాడే
నా పసికూన ఏడున్నాడే ॥ ఓ పక్షు॥

చరణం-1 సాలపిట్టల్లారా
పైడికంట్టెలారా
రామచిలుకల్లారా
గోరువంకల్లారా
గుడ్లగూబల్లారా
అల్లివట్లలారా
తిరొక్క పక్షుల్లారా
మీకు తెలిసుంటే జెప్పరాద
నాగోరింకలేమైనరే
నాపసికూనలేడున్నారే ॥ ఓ పక్షు॥

చరణం: గడ్డి పరుకల్లార
గరికె పువ్వుల్లార
తంగేడు పువ్వుల్లార
ఓ..జిల్లేడు మొగ్గల్లార
ఓ..గన్నేరు పువ్వుల్లారా
అయ్యో...మీరన్న జెప్పరాద
నానెలవంక ఏమైనాడే
నా పసికూన లేడున్నరే ॥ ఓ పక్షు॥

చరణం-3 నాగులార
ఓ...వంకల్లార
గలగలపారేటి సెలయేరులార
మీరన్న జూడలేదా?
నా సంటిబిడ్డని జాడన్న చెప్పరాద

నానెలవంక ఏమైనాడే
నాపసికూన ఏడున్నడే ॥ ఓ పక్షు॥

చరణం-4 సద్దిగడుక కూడు
సేరిగింతదినిపియ్య
నే సజ్జరొట్టెలు దెత్తినే - నేను సల్లకడువ దెత్తునే
అష్టదిక్కుల్లార
మీరన్న జెప్పుండ్రి
నానెలవంక ఏమైనాడే
నాపసిబిడ్డ లెటువోయిరే ॥ ఓ పక్షు॥

చరణం-5 మా గూడెంల తిరిగి నోళ్లు
నాగుండెల్లో మెదులుతుండ్రు
మా పల్లెల్లో దిరిగినోళ్లు
నా కండ్ల కదులుతుండ్రు
నా గుడిశెలోదీపమైనరే
నా వాకిట్లో ముగ్గులైనరే
నా నెలవంకలేమైనరే
నా పసికూనలేడున్నరే ॥ ఓ పక్షు॥

చరణం-6 తల్లెనుక తల్లితీరు
అయ్యో... అడవి తల్లి నువ్వెగా
ఏ లొద్దుల్లో దాసినావో
ఓ దోనలల్లో దాసినావో
ఏ పొదలల్లో దాసినావో
ఏపొరుకల్లో దాసినావో
నువ్వన్న జెప్పరాద!
పోరాడే యోధుని జాడన్న జూపరాద
నా నెలవంక ఏమైనాడే
నా పసికూన ఏడున్నాడే ॥ ఓ పక్షు॥

చరణం-7 ఏమి జెప్పుదునమ్మా
ఏంతానిజెప్పెను
నీ సంటి బిడ్డల జాడ ఏడానిసూపెను
అడవినై వున్నందుకు
నీ సంటి బిడ్డల ఆదుకోలేనందుకు

తప్పు మన్నించుమన్న
ఓ.. తల్లి తలవంచి నిలుసున్ననే ॥ ఓ పక్షు॥

చరణం-8 శత్రు చేరవట్టెనమ్మా
నీ సంటి బిడ్డని
చేతులిరిసి కట్టిరి
అయ్యో...చెట్లకే కట్టేసిరి
చెట్లకే కట్టేసిరి
అయ్యో...చిత్ర హింసలు వెట్టిరి
కొట్టొద్దు, కొట్టొద్దు
నెలవంక లేవాళ్లు
అంటువాయని మొక్కలు
అయ్యో... ఆకుసాటుపిందెలు
సంకవాయని పాపలు
అయ్యో ... కొంగుసాటు పిల్లలు
శరణువేడినగాని
శత్రువినక పాయె
గుండెల్లోగురిజూసిరి
శత్రులు తూటాలనే పేల్చిరి
తూటతూట కొక్క
నెలవంకకూలిండు
నీ సంటి బిడ్డడు
ప్రాణాలు విడిసిండు
విప్లవమానువ్వు
వర్ధిల్లమన్నడు
సంకేతమై వెలిగెనే
నీ నెలవంక
పోరటమై మిగిలెనే... ॥ ఓ పక్షు॥

18. కొయ్యలమ్మ...కొయ్యాలమ్మ...

పల్లవి: కొయ్యలమ్మ... కొయ్యాలమ్మ...కొయ్యలో...
మామిడాకులు కొయ్యాలమ్మ
తోరణాలు కట్టాలమ్మ
అలుకుసల్లి ముగ్గులేసి
పెళ్లి పందిగారెయ్యాలమ్మ ॥కోరస్॥

చరణం-1 ఏయ్యలమ్మ... ఏయ్యాలమ్మ... ఏయ్యాలో
సుక్కల పందిరెయ్యలమ్మ ఓలామావయ్యో
ఓలా చందమామయ్య ॥కొయ్యాల॥

చరణం-2 కానుగు కొమ్మనాటాలమ్మ
మంగళారతులు వట్టాలమ్మీ
పాలుదింపి మైలపాలు దియ్యాలమ్మ
సక్కంగ ఏదురు కొల్లు ఎదురుకొవాలమ్మ ॥కోరస్॥

చరణం-3 సెయ్యాలమ్మ...సెయ్యాలమ్మ...సెయ్యాలో
రామచిలుక గోరువంక పెళ్ళి సక్కంగ జేయ్యాల
ఓలా మావయ్యో
ఓలాచందమావయ్యో ॥కొయ్యాల॥

చరణం-4 బుట్టాల పట్టు చీరేగట్టాలమ్మా
బుగ్గమీద జిట్టి బొట్టు వెట్టాలమ్మ
సేతినిండ గాజు లెట్టాలమ్మ
కళ్ళకు కాటుక రిద్దాలమ్మ
కాళ్లకుపారాణి రాయాలమ్మ
ముద్దుగుమ్మకు శ్రీమంతనుంట
మొగ్గపూసి పిందె కాసిందంట ॥కోరస్॥

చరణం-5 సుద్దాముర్రారమ్మో... శ్రీమంతము చెద్దాము రారమ్మ
పండలమ్మ...పంగాలమ్మ... పండాలో
ముద్దుగుమ్మీ కడుపు పండాలమ్మా పండంటి బిడ్డని కనాలమ్మ
ఓలామావయ్యో
ఓలాచందమావయ్యో ॥కోరస్॥

చరణం-6 మేనమామ రాకపాయె
ఉయలేసి ఊపకపాయెనె

నా కన్నా నీవు సిన్నవోకురా
నాచిన్న నీవె కలత చెందకురా
ఊరు ఊరంత మేనమామవులే వచ్చారయ్య
పేరువెట్టి దీవించరయ్య ॥కోరస్॥

చరణం-7 పెట్టారయ్యా...పెట్టారయ్యా...పెట్టారో..
సంటిబిడ్డకు సూర్యం పేరు పెట్టారు.
ఓలా మావయ్యో
ఓలా చందమావయ్యో.

19. సింగన్న

పల్లవి: ఏయిర సింగన్నెయిరో
దెబ్బెయిరసింగన్నెయిరో
ఏనుక ముందు జూసుండేది
ఓవరోన్ని తన్నురా ॥ ఏయిరా॥

చరణం-1 గతికి లేని మన బతుకులు
అరిగిన టైరాయెరా
ఏక్సలటరిరిగినట్టు
ఏన్నుపూసయిరిగెర
ఉన్నొనికి సేవజేత్తే
ఉడుకు రక్తముడిగెర
ఓవరోని బొర్ర పిర్ర
పెరిగిపాయె రాజూడ ॥ ఏయిరా॥

చరణం-2 నీ ఎముకల గూడు మీద గట్టి నాడురా
ఆ మెడకు నీ రక్తం రంగుపూసి నాడురా
అలిసీనుకుక్కకు ఏసి రూమాయెరా
ఎండలల్లో మన బతుకు వీర్రగప్పాయెరా
నీ కండలు కరుగదీత్తే
నోట్లకట్టలాయెరా
నోట్ల...కట్ట దాసుకుని
నీ నోట్లెమన్నవోసెరా ॥ ఏయిరా॥

చరణం-3 నీ ఆకలిమేగులన్నీ
అయిలు గొటాలురా
అయిలు మరుకలే నీకు
అత్తరు నూనె అయెరా
రోడ్డు మీద దుమ్మంత
పెయికి పోడరాయెరా
ఆవిరైననీ రక్తం లారికిడిజిలాయెరా ॥ ఏయిరా॥

చరణం-4 గేరు మీద గేరు నూర్కి గాటురొడ్డైక్కూతుంటే
స్టీరింగు పట్టుదప్పి
లారి పల్టిగొడితేర

ఇనుపరేకుల లారికి
ఇన్సురెన్సు జేసెరా
సచ్చిన నీ శవానికి
సావుకర్చులిచ్చెరా

చరణం-5 మినిష్టరు కారుకు
సైడియ్యకపోతివి
బీడాకుల లోడుసారు
రోడ్డుసరిగ లేదంటే
క్యాబినులకెల్లివాడు
కాలరు వట్టిగుంజి
తిట్టిని తిట్టు తిట్టు
కాననికాడ దన్ని
లాలీలిరుగుదాకా గొట్టి
లాకప్‌లో పెట్టెండ్రుగదరా ॥ ఏయిరా॥

చరణం-6 ఆర్.టి.వో. ఆఫీసర్
కనబడె యముడాడు నీకు
ఏడబడితే అడబట్టి
ఏపుకొని తింటాడు
ఏలుజాపి లారి ఆపి
రోడ్డు కడ్డమత్తాడు
మామూలుమట్టుకుంటే
లైసనిగ్గకుంటాడు
పెయ్యిమీదనే కాదు వాడు
పాట్టమీద గొడుగుతాడు ॥ ఏయిర॥

చరణం-6 స్టీరింగు తింపినోడ
స్టెప్‌గన్ను అందుకోర
ఏక్సలేటర్‌తొక్కినోడ
నక్సలైటు వైరార
ఇనుపరాడందుకొని
యిగపగబడుతామురా
ఈ దోపిడీ యజమానుల
భరతం బడుదామురా ॥ ఏయిరా॥

20. వాలేకుమ్‌సలావామాలేకుమ్

పల్లవి: వాలెకుమ్ సలవాలెకుమ్ ఓ పోలీసన్న
మాట జెప్పుత మన్నించింటవా ఓ పోలీసన్న ॥వాలె కుమ్॥

చరణం-1 కంటిమీద కునుకుమోక
సెంట్రీడ్యూటీ నువ్వుజేస్తే
నాగలేక కొలువుజెత్తరో.. ఓ పోలీసన్న
ప్రమోషన్‌ల పేరు లేదురో ఓపోలీసన్న ॥వాలె కుమ్॥

చరణం-2 మష్టిడ్యూటీలుండి నువ్వు
మాఫియాల వట్టుకుంటే
ముంజేతికి బేడిలేసి
ముంజీమ్‌ను వట్టుకొస్తే
వుల్టా పల్టాకేసు పెట్టిండ్రా ఓపోలీసన్న
నీ బతుకుల గైరాజరేసిరే ఓ పోలీసన్న ॥వాలె కుమ్॥

చరణం-3 ఎస్.పి.సాబు ఇంటికాడ
అంటుముట్టు బట్టలుతికి
బోల్లు బాసాండ్లు దోమి
పాయకాన సాపుచేసి
సంకపాప నెత్తుకుంటెరో ఓపోలీసన్న
పిలిసి పాసి బువ్వవెట్టిండ్రా ఓపోలీసన్న ॥వాలె కుమ్॥

చరణం-4 మినిస్టరు మీటింగుల
బందోబస్తు డ్యూటంటే
ఏగిలి వారంగలేసి
తట్టాబుట్టా సదురుకొని
తాతలనాటి పాత
సైకిల్ మీదత్తుంటే
ఎనుక టైరు పంచరాయెనా ఓపోలీసన్న
ముందు టైరు గ్యాటరెల్లెనా ఓపోలీసన్న ॥వాలె కుమ్॥

చరణం-5 ఎన్‌కౌంటర్ జరుగుతుంటే
ఉసుకులగో ఉసుకంటడు
ఎదురుకాల్పులవుతుంటే
ఏగదోత్తడు ఏనుకుంటడు

మొట్టసాటుకు దాగుంటాడే మీ ఎస్సై సాబు
మెడల్ లస్తే ముందుకుంటడేమీ ఎస్సై సాబు ॥వాలె కుమ్॥

చరణం-6 రామన్మోర హీమన్నో
ఎదురుకాల్పులల్లో వోతే
పిల్లాజెల్లా దిక్కులేని
పచ్చులయి పస్తులుంటే
ఎక్స్‌గ్రేషియా ఏగవేట్టిండ్రా ఓ పోలీసన్న
ఏగనామం నీకు పెట్టిండ్రా ఓ పోలీసన్న వాలే కుమ్॥

చరనం-7 తాకులాట మనుకువెట్టి
తమాషాలు జూత్తుండ్రు
మనల మనమె సంపుకుంటే
కుషి కుషిగ నవ్వుతుండ్రు
సాట్లతాడు వోసిండన్నో ఓ పోలీసన్న
కుక్కల కొట్లాల వెట్టిరే ఓ పోలీసన్న ।వాలె కుమ్॥

చరణం-8 కడుపునీదె పెగునీదె
కాలునీదె ఏలునీదె
కన్ననీదె రెప్పనీదె
కంటిలోని పాపనీదె
తోడబుట్టిన తమ్ముడివయ్యో ఓ పోలీసన్న
తొడగొట్టి లడాయెలనోయ్ ఓ పోలీసన్న ।వాలె కుమ్॥

(చిత్రం: 'అరణ్యం', సంగీతం: వందేమాతరం శ్రీనివాస్, గానం: శ్రీనివాస్ తదితరులు)

21. మూడొద్దుల ముసురు

పల్లవి : మూడొద్దుల ముసురు వాన వడుతున్నది
వాన కేమో వాగు వొళ్ళె వారు తుంది
వొళ్ళె దాటి బర్రె దుడ్డె వొతున్నది.. జెర
బళ్ళెను ముర్రెయ్యవోయ్ ... ఏర్రవుల్లయ్య
దుడ్డెను ముర్రెయ్యవోయ్
ఇర్రె... ఇర్రె... ఇర్రె... ఇర్రె.... ॥మూడొద్ద॥

చరణం-1 నీ పర్రె కొమ్ముల బళ్ళె మారేసిసుత్తంది
ఒంకు ... ఓంకు రాని... దుడ్డె వురుకుతుంది
తల్లి తాళ్ళపాలు - బిడ్డె ఈ దులపాలు॥కోరస్॥
మెడకులంకె గట్టవోయ్ - వల్లవోశాలు
ఇర్రె.. ఇర్రె... ఇర్రె... ఇర్రె...
ముంద జెడిపోనీయ్యకోయ్ ॥మూడొద్ద॥

చరణం-2 పచ్చ గడ్డి నేత్తే పసపసదింటుంది
బుట్టిగుల్లెడంత దావబుక్కుతుంది
పాలు పిండబోతే జాడిచ్చి తంతది
బళ్ళెగొని పలమేమిటోయ్ - ఏర్రవుల్లయ్య
ఇర్రె.. ఇర్రె... ఇర్రె... ఇర్రె...బళ్ళెకే బానిసైతోయ్ ॥మూడొద్ద॥

చరణం-3 పెయ్య దుడ్డెగాడ - పెయ్యంతరాయాలి
తోలుసూరి బళ్ళెగద - సిట్టెడిచ్చినసాలు
మలిసూరుకు సూడు - మానేడిత్తదిపాలు
నామాటమన్నీయ్యవెయోయ్ వల్లవోశాలు
ఇర్రె.. ఇర్రె.. ఇర్రె.. ఇర్రె... పాడితోటి పలితమోయ్ ॥మూడొద్ద॥

చరణం-4 హనుమంత్లు పెరట్ల అనుమంత వేసింది
ఇన్నాటికి కొంటే నన్నారు దండుగవెట్టింది
దండుగలు దోశాలు - నేనుగట్టలేనోయ్
బత్తెను అమ్మెత్తనోయ్ - నల్ల వోశాలు
ఇర్రె.. ఇర్రె.. ఇర్రె.. ఇర్రె.. కొంటవేమో సెప్పవోయ్ ॥మూడొద్దు॥

చరణం-5 గఱుక పొసలు దిని పట్టుపాలిత్తది
తల్లి లేనోల్లకు తల్లినేనంటది
కొడితెవడు తదయ్య పెడితే దింటదయ్య
పశువునని పలమెమిటోయ్.. నల్లవోశాలు
ఇర్రె.. ఇర్రె.. ఇర్రె.. ఇర్రె.. మనిషికంటే మెలేవోయ్ ॥మూడొద్దు॥
(తెలంగాణాభిని జనపదానికి ప్రేరణా)

21. మూనేడు బియ్యం

పల్లవి : మూనేడు బియ్యం మనీద రొట్టెలు
ఆశన్నా ఉషాన్నా లాల్...
హిందూ, ముస్లిం, ఆయి బాయి
ఆశన్నా ఉషాన్నా లాల్.. ॥మూనేడు॥

చరణం-1 పత్తర్‌గట్టి మధీన హోటల్
ఆశాన్న ఉషాన్నా లాల్
హైదరబాదు బిర్యాని మశూర్
ఆశన్నా ఉషాన్నా లాల్... ॥మూనేడు॥

చరణం -2 బొట్టు బోనం బోనాల పండుగ
ఆశన్నా, ఉషాన్నా లాల్..
పోతలింగని పులివేశాలు
ఆశన్నా, ఉషాన్నా లాల్ ॥మూనేడు॥

చరణం-3 మక్కా మసీదు, బిర్లామందిర్
ఆశన్నా ఉషాన్నా లాల్
మసీదు, మందిర్ అందరిదొకటే
ఆశన్నా ఉషాన్నా లాల్ ॥మూనేడు॥

చరణం-4 రామ్, రహీమ్ ఇద్దరు బకటే
ఆశన్నా ఉషాన్నా లాల్
దర్గా, దుర్గా రెండు కళ్ళురా
ఆశన్న ఉషాన్నా లాల్ ॥మూనేడు॥

చరణం-5 భగవత్‌గీతా, బైబిల్, కురాను
ఆశన్నా ఉషాన్నా లాల్

ద్వేషమెందుకు బావమొక్కటే
ఆశన్నా ఉషాన్నా లాల్ ॥మావేడు॥

చరణం-6 హాసేన్, ఉషేన్, వారన్నదమ్ములు
ఆశన్నా, ఉషాన్నా లాల్
పబ్‌కామాలిక్ ఏకైదేకో
ఆశన్నా ఉషాన్నా లాల్ ॥మావేడు॥
(తెలంగాణ ప్రాంతంలో పీర్ల పండగప్పుడు పాడుకొనే పాట బాణిలో)

22. కొడుకా ... కోటి లింగేశ

పల్లవి : వా కొడుకా.. కోటి లింగేశ
వా తండ్రీ.. వా వెండి కొండో
ఏడవుట్టి వువ్వేడ పెరిగి
యిడి కచ్చి వొరిగినావ తండ్రీ ॥వాకొడుకా॥

చరణం-1 పువ్వు పువ్వులే వినిమ పెంచుకున్నా
తులసి మొక్కలే వినిమ పాదుకున్నా
పేగుతెంపి పేరువెట్టుకున్నా
కోటీ దేవుళ్లనే మొక్కుకున్నా
కొంగు పాపి దావ మడుకున్నా ॥వాకొడుకా॥

చరణం-2 వాగుడెశెలో దీపమమకున్నా
కూటి కుండలో కూడువమకున్నా
వా గంజిలో మెతుకువమకున్నా
ఉద్దమాలడవులో కొడుకా
తొలిపాద్దువై పొడిసినవు తండ్రీ
మేరేమి కొండల్లో - కొడుకో
మువ్వు మెరుపువైనవంట ... తండ్రీ ॥వాకొడుకా॥

చరణం-3 ఊరు ఊరంతా ఒడ్డొరిగినాదా
పల్లె పల్లంత తల్లియినా దా
అడిబిడ్డలంత అక్కచెల్లియినారా
వాడవాడంత తమ్ముళ్లైనారా ॥వాకొడుకా॥

చరణం-4 ఏడేడులోకాల్లో కొడుకా
నేను నీజాడకొస్తాన తండ్రీ
నిన్ను కన్న పేగుమీద కొడుకో
నీ చిరువామ రాసో తండ్రీ
వాకు మళ్ళీ జన్మంటుంటే కొడుకో
నేను నీ కడుపున పుడుత తండ్రీ ॥వాకొడుకా॥